వారాంతం గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 22 పేజీలు: 12 వెల: 6.50

పీచుమిఠాయిపై రాష్ట్రంలో నిషేధం! 2లో

నేడు భూమిపై కూలనున్న ఐరోపా ఉపగ్రహం 5లో


బుధవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంధువులను కలుసుకున్న దుబాయ్ నుంచి వచ్చిన ఖైదీలు

# దుబాయ్‌లో జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు విముక్తి

## 18 యేళ్ల తర్వాత సొంత గడ్డకు
## శంషాబాద్ విమానాశ్రయంలో
## భావోద్వేగపూరిత వాతావరణం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** హత్యకేసులో చిక్కుకుని దేశం కాని దేశంలో జైలుశిక్ష అనుభవిస్తున్న తెలంగాణ ఖైదీలకు ఎట్టకేలకు విముక్తి లభించింది. నేపాల్‌కు చెందిన వాచ్‌మెన్ బహదూర్ సింగ్ 18 ఏళ్ల క్రితం హత్యకు గురయ్యారు. హత్యకేసులో తెలంగాణకు చెందిన సిరిసిల్ల, రుద్రంగి, కొనరావుపేట గ్రామాలకు చెందిన 5 మందికి జైలు శిక్ష పడింది. తొలుత 10 సంవత్సరాలు శిక్షను ఖరారు చేయగా, ఆ తర్వాత దుబాయ్ కోర్టు 25 ఏళ్ల శిక్షను విధించింది. తమ వాళ్లను విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని ఖైదీల కుటుంబసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌కు విన్నవించారు. ఆయన ఈ కేసును ప్రతిష్టగా తీసుకుని గత సంవత్సరం నేపాల్ వెళ్లారు. బహదూర్ సింగ్ కుటుంబసభ్యులతో రాజీ చర్చలు జరిపారు. హతుని కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు రూ. 15 లక్షలు పరిహారం చెల్లించారు. వారిచే క్షమాభిక్ష పత్రం రాయించారు. క్షమాభిక్ష పత్రాన్ని దుబాయ్ కోర్టులో సమర్పించారు. అయితే, కోర్టు నిబంధనలు అంగీకరించనందున ఆరోగ్య కారణాలు చూపుతూ మరో పిటిషన్‌ను న్యాయవాదులు దాఖలు చేశారు.

## ఎస్సీ, ఎస్టీ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు

# భారీగా ప్రోత్సాహకాలు

- 'జగనన్న వైఎస్సార్ బడుగు వికాసం'ద్వారా పలు రాయితీలు, ఇన్సెంటివ్‌లు
- ఇండస్ట్రియల్ పార్కుల్లో 25% చెల్లింపుపై భూములు
- ఉపాధిరంగంలో పూర్తి సాయం: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని సిఎం వైఎస్‌జగన్మోహన రెడ్డి స్పష్టంచేసారు. ఈ క్రమంలోనే ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన పారిశ్రామిక ఆసక్తి కలిగిన యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. స్వయం ఉపాధి రంగాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం పరిపూర్ణంగా అండగా ఉంటుందన్నారు. ఏ అంశంలోనైనా ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే ఆ దిశలో పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తోందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఎపిఐఐసి భూకేటాయింపుల్లో అధిక ప్రాధాన్యతను ఇచ్చే దిశలో కార్యచరణ చేపట్టింది. ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 16.2శాతం,ఎస్టీ పారి శ్రామిక వేత్తలకు 6శాతం కచ్చితంగా భూకేటా యింపు చేయాలని నిర్ణయించింది. స్టాంప్ డ్యూటీ రద్దు, విద్యుత్తు చార్జీల్లో రాయితీ, రుణాలపై వడ్డీ సబ్సీడీ రద్దుచేస్తామన్నారు.
"జగనన్న వైఎస్సార్ బడుగు వికాసం" పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ పారిశ్రామి వేత్తలకు భారీగా ప్రోత్సాహకాలు లభించే విధంగా చర్యలు తీసుకుంది. 25శాతం చెల్లింపుపై ఇండిస్ట్రియల్ పార్కులో 25శాతం చెల్లింపుపై భూములను అప్పగిస్తారు. 75శాతాన్ని 8శాతం నామమాత్రం వడ్డీతో 8 ఏళ్ల కాలంలో చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం అందజేస్తోంది. ఆ విధంగా నికరపెట్టుబడిలో 45శాతం వరకు,గరిష్టంగా రూ.10లక్షల వరకు రాయితీ ఇస్తారు. మరి కొన్ని ప్రయోజనాలకు కల్పించే బడుగు వికాసం పథకాన్ని తీర్చిదిద్దాలని సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఎస్సీ,ఎస్టీలో ఎవరైనా పరిశ్రమ పెట్టాలనుకుంటే,ఎలా చేయాలి, ఎవరిని కలవాలి అనే అంశాలపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ పథకం ద్వారా సాధించిన ప్రగతిపై ఎప్పటికప్పుడు తనకు నివేదికను ఇవ్వాలన్నారు. ఎస్సీ,ఎస్టీలు శ్రామికులుగా మిగిలిపోయే కాలం పోవాలనా న్నరు.ఎవ్వరికి తీసిపోని విధంగా పారిశ్రామిక వేత్తలుగా, పెద్దపెద్ద ఇండ్రస్టీలను స్థాపించి విజయవంతంగా నిర్వహించాలని మనసారా కోరుతున్నారన్నారు. ఇన్సెంటివ్‌తోపాటు ఇతర ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ,ఎక్కడా జరగని విధంగా రూ.కోటీ వరకు ప్రోత్సహక మొత్తం ఇస్తున్నామన్నారు. ఇంకా ఎస్సీ,ఎస్టీలలో పారిశ్రామికవేత్తలను తయారు చేసేలా కొత్త,కొత్త కార్యక్రమాలు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెల్స్ కూడా ఏర్పాటు,వారిలో నైపుణ్యం పెంచేలా స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమం అమలు చేస్తామన్నారు, నవరత్నాలు ద్వారా పేదరికంలో వున్న ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేద లందరికి మంచి జరగాలన్నారు. వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నారు. వారి జీవితాలు సంపూర్ణంగా మార్చాలి అన్న ఉద్దేశంతో

>>2


సభలో ప్రసంగిస్తున్న మంత్రి జోగి రమేష్

## పోర్టు ఆధారిత పరిశ్రమల్లో
# యువతకు ఉపాధి
### నైపుణ్యాభివృద్ధి సంస్థల ఆత్మీయ సభలో మంత్రి జోగి రమేష్

**విజయవాడ,ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోర్టు ఆధారిత పరిశ్రమల్లో నైపుణ్య యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని గృహనిర్మాణ మంత్రి జోగి రమేష్ గ్రామీణ పేద విద్యార్థులకు వరంగా ఉచిత నైపుణ్య శిక్షణా తరగతులను సిఎం వైఎస్ జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. నైపుణ్యం ఉంటే ఏరంగంలోనైనా రాణించగలమన్నారు. ప్రపంచంతో పోటీ పడే నూతన నైపుణ్య విద్యను ప్రభుత్వం అందిస్తోందన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చటానికి ఎస్ఇఇడిఎపి ఎప్పుడు ముందుంటుందన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్య యువతకు భారీ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఎస్ఇఇడిఎపి. డిడియు. జికెవై, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఉచిత శిక్షణ పొంది, ఉపాధి పొందిన యువత ఆత్మీయ కలయిక(అల్యుమ్ని మీట్-2024) ఎస్ఇఇడిఎపి సిఇఒ ఎంకెవీ శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం స్థానిక తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ పేద విద్యార్థులో చదవాలన్న ఆసక్తి ఉండి చదువుకోలేక పోయిన లక్షలాది మందికి జగనన్న ప్రభుత్వం చుక్కానిలా నిలిచిందన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఉచితంగా అందించి పేరున్న సంస్థల్లో ఉపాధి పొందేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్థిక స్తోమత సహకరించక చదువును మధ్యలోనే ఆపివేసిన వారికి సైతం శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడం సంతోషకరమన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2019 నుంచి ఇప్పటి వరకు 76 వేలకుపైగా యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వగా వారిలో 56వేల మందికిపైగా యువత ఉపాధి పొందారన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఇవ్వటానికి రాష్ట్రంలో స్కిల్ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యాప్తంగా 27 స్కిల్ ట్రైనింగ్ కాలేజీలు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేసి యువతకు అండగా నిలుస్తున్నామన్నారు. ఎంపి కేశినేని నాని, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్,సుధీర్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రైతులపై బాష్పవాయు ప్రయోగం
## ఢిల్లీ సరిహద్దులో ఆందోళన ఉద్రిక్తం, ఫలించని చర్చలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్న రైతుల ఆందోళన మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కేంద్ర మంత్రులు, రైతు సంఘాల నేతల మధ్య జరిగిన చర్చలు పూర్తిగా విఫలం కావడంతో రైతులు బుధవారం ఆదోళనను తీవ్రతరం చేశారు. ఈ ఆందోళనలో భాగంగా ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పార్లమెంట్ ముందు ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఢిల్లీ వీధుల్లోకి ప్రవేశించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. రైతులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. దీంతో రైతులపై పోలీసులు మరోసారి భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. దీంతో పలువరు రైతులు అస్వస్థతకు గురయ్యారు.
రైతులు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. రైతుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదేళ్ల కాంట్రాక్టును రైతులు తిరస్కరించారు. దీంతో ఉద్యమం తీవ్రమైంది. ఢిల్లీ సరిహద్దుల్లో తిష్టవేసిన రైతులతోపాటు స్థానిక రైతులు వేలాదిగా తరలిరావడంతో పరిస్థితి చేయిదాటుతోంది. ఈ నేపత్యంలో రైతులను ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు అడ్డుకున్నారు. ఇప్పటికే ముళ్ల కంచెలు, బారికేడ్ల సాయంతో ముందుకు రాకుండా అడ్డుకుంటున్నారు.

>>2

## వైఎస్సార్సీకి ఎంపి వేమిరెడ్డి
# గుడ్‌బై

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వ్యక్తిగత కారణాల వల్ల శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన లేఖను తాడేపల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. అదేవిధంగా పత్రికా ప్రకటన ద్వారా రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్సార్సీలో తనకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాజీనామాను తక్షణమే ఆమోదించాలని ఆయన కోరారు. ఆధ్యాత్మిక, సేవ కార్యక్రమాలతో నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న వేమిరెడ్డి వైఎస్సార్సీని వీడటంపట్ల పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశ పరిచింది. గత సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో 10కి 10 స్థానాలను క్లీన్ స్వీప్ చేసి వైఎస్సార్సీ అడ్డా నెల్లూరు జిల్లాగా పేరు పొందడంలో వేమిరెడ్డి

>>2

# మా ప్రభుత్వంలో అభివృద్ధి పక్కా



బుధవారం భీమవరంలో జరిగిన సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే నా నిర్ణయాలు
### మూడు పార్టీలు ఒకే తాటిపైకి రావడంతో అంతా మంచే జరుగుతుంది
### ఇక వైఎస్సార్సీ కనిపించదు: భీమవరంలో పవన్ కల్యాణ్

**భీమవరం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఏ పార్టీ ప్రభుత్వం వచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలవుతాయని, అయితే జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని జనసేన పార్టీ అధినేత, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం పర్యటనకు వచ్చిన ఆయన జనసేన, తెలుగుదేశం పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తాను అమలులోకి తెచ్చిన పథకాలు ఏవీ రద్దు చేయడానికి అవకాశం లేకుండా పకడ్బందీగా ఆచరణలోకి తెచ్చానని ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ప్రకటించిన విషయాన్ని పవన్ కల్యాణ్ గుర్తు చేస్తూ తమ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకివస్తే రాష్ట్ర అభివృద్ధి కూడా పక్కాగా ఉంటుందని చెప్పారు. తాను ఒక్కడినే అయిపోయాయని, అన్ని విషయాలు చక్కదిద్దడానికి సమన్వయం కోసం ముఖ్యమైన పెద్ద నాయకులతో మాట్లాడాల్సి ఉండటం వల్ల భీమవరం రావడానికి ఆలస్యమైందని అన్నారు.
కళల ముందు కనిపించేది వ్యక్తులు పార్టీలు ముఖ్యం కాదని రాష్ట్ర భవిష్యత్తే ప్రధానం అని అన్నారు. మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లడం వల్ల రాష్ట్ర భవిష్యత్తుకు డోకా ఉండదని, గెలుపు సునాయాసం అన్నారు. ఓట్లు విచ్ఛిన్నం కాకూడదని, మూడు పార్టీల ఒకటి కావడం కోసం తాను పడ్డ మనోవేదన, ఆరాటం అంతా ఇంతా కాదని అన్నారు. దీనికోసం కొందరు పెద్దలలో మాటలు పడ్డానని అన్నారు. భవిష్యత్‌లో వైఎస్సార్సీ తుడుచి పెట్టుకుపోతుందన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని అన్నారు. కులాల ప్రాతిపదికన మనుష్యుల్ని ఆయన విడగొట్టే సంస్కృతిని అమలులోకి తీసుకువచ్చాడని అన్నారు. అన్ని అనర్థాలకు కారణం మానవ ప్రవృత్తే అని విశ్వనాథ అనిన మాటలను గుర్తుచేశారు. వివిధ కులాలు కొట్టుకోవాలనేదే జగన్‌రెడ్డి ఆలోచన విధానం అన్నారు. సమాజాన్ని కలిపే వారిని జనం గుర్తు పెట్టుకుంటారని, ప్రాణ త్యాగం చేయడం వల్లే పొట్టి శ్రీరాములు అమరజీవి అయ్యారని, ఆయన త్యాగాన్ని గుర్తుచేశారు. వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అనంతబాబు అతడి డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేస్తే అనంతబాబు జైలునుంచివస్తే బాస్ ఇజ్ బ్యాక్ అన్నారన్నారు. ఇలాంటి సంస్కృతిని జీర్ణించుకునే సమాజాన్ని కోరుకోగలమా అని అన్నారు. దళితకులాల నుంచి దామోదరం సంజీ

>>2

# మెరిసిన మేడారం


బుధవారం మేడారంలో అశేష భక్తజనం


## కాంతులు విరజిమ్మిన సమ్మక్క, సారలమ్మ గద్దెలు
## కొలువుదీరిన జంపన్న, పగిడిద్దరాజు, గోవిందరాజు
## మూటాముల్లె, పిల్ల పాపలతో మేడారం చేరిన లక్షలాదిమంది
## ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు

**మేడారం, ప్రభాతవార్త :** ముక్కోటి భక్తులు ఎదురుచూసే దేవతల ఆగమనంతో మెరిసింది. మేడారం అంతా పున్నమి వెన్నెల కాసింది. కన్నెపెల్లి ఆలయం నుండి ప్రధానపూజారి కాక సారయ్య, కాక వంశస్తులు, పూజారుల కాక కిరణ్, కాక శ్యామ్, కాక వెంకటేశ్వర్లు, దేవతల వెంబడి చేరుకున్నారు. సమ్మక్క, సారలమ్మ రాకతో జిలుగు వెలుగుల కాంతులు విరజిమ్మాయి. డోలు వాయిద్యాలతో తరలి వచ్చింది. కన్నెపెల్లి జాబిల్లి రాకతో మేడారం అంతా వెన్నెలమయంగా మారి పులకరించింది. ప్రభుత్వం తరుపున అధికారులంతా సంసిద్ధమై సారలమ్మ ఆగమనాన్ని కన్నులారా వీక్షించారు. ముక్కోటి మొక్కులు సమర్పించే కోట్లాదిమంది భక్తులు కన్నులారా తనివితీరా చూశారు. సమ్మక్క బిడ్డ సారలమ్మ కుమారుడు జంపన్న, అల్లుడు గోవిందరాజు, భర్త పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరారు.

**కోట్లాదిమంది భక్తుల వీక్షణం**

సమ్మక్క బిడ్డ అయిన సారలమ్మ కన్నెపెల్లి నుండి డోలువాయిద్యాలు, మేళ తాళాలతో హైమస్ లైట్ల వెలుతూరులో కన్నెపెల్లి నుండి పయనమై మేడారానికి వస్తుందని తెలవగానే కన్నెపెల్లి నుండి జంపన్నవాగు వాగు వరకు, జంపన్న వాగు నుండి ఐటిడిఏ క్యాంపు ఆఫీసు వరకు రోడ్డుకు చేరుకుని లక్షలాది మంది వేచి చూశారు. రాత్రి అయినప్పటికి ట్రాన్స్‌కో అధికారులు దేవత ఆగమనాన్ని భక్తులందరూ కన్నులవిందుగా చూసేందుకు విద్యుత్ హైమస్ లైట్లను ఏర్పాటు చేశారు. శిశు సంక్షేమ, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క వెమ్మటే ఉండి అధికారులు ఆదేశించారు. రోడ్డంతా హైమస్‌లైట్లతో వెలుగుతుం

>>2



# లోక్‌సభ ఎన్నికల్లో 83% పోలింగ్ లక్ష్యం
## సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ, ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83శాతంపై పోలింగ్ నమోదు లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్(సిఇఒ) ముకుష్‌కుమార్ మీనా తెలిపారు. ఆ దిశలో ఓటర్లు చైతన్య పరిచే,ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న క్రమబద్ధమైన ఓటర్లు విద్య,ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలపై సమీక్షను భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారులబృందం సిఇఒ ముఖేష్ కుమార్‌ను కలుసుకుంది. పలు అంశాలపై చర్చిం

>>2

# కాంగ్రెస్ గెలుపు తథ్యం
## వామపక్షాలతో కలిసి పోటీ చేస్తాం : సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు



మహిళా నాయకులతో సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భావసారుప్యత కలిగిన పార్టీలతో కలిసి 2024 ఎన్నికలకు వెళ్తామని సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో భారతీయ జనతాపార్టీ, రాష్ట్రంలో వైకాంగ్రెస్‌పార్టీలతో కలిసి ముందుకు సాగుతామన్నారు. వామపక్షాలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ నెల23న వామపక్ష పార్టీల రాష్ట్ర కార్యదర్శులతో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమావేశమవుతారన్నారు. చర్చల తరువాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. విభజన హామీలు రాజధాని వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభలునిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల 26న అనంతపురంలో నిర్వహించే బహిరంగసభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు.
ప్రజలు కేంద్రంలో రాహుల్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఎపిలో ఇక జగన్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు లేవన్నారు. అనంతరం మహిళా సంఘ ఐక్యవేదిక సభ్యులు గిడుగును కలుసుకున్నారు.

>>2



మేడారంలోని జంపన్నవాగులో భక్తుల పుణ్యస్నానాల దృశ్యం

# మెరిసిన మేడారం

>> డగా పున్నమి వెన్నెలవలెనే అనిపించింది. జంపన్నవాగు వరకు వచ్చిన దేవత వాగులోకి దిగి అవుతలి ఒడ్డుకు చేరుకుని గద్దెలకు చేరుకుంది. భక్తులంతా చీరసారెలు, ఒడిబాల బియ్యం, పసుపుకుంకుమలు, దేవత ముందట వేసి మొక్కుకున్నారు.

**నక్షత్రవలయంగా మారిన మేడారం**

మేడారం అంతా మువ్వన్నెల జెండా వలనే హైమస్ లైట్లతో వెలుగు వెలిగి పోతుంది. గద్దెల చుట్టే కాకుండా భక్తులు విడిది చేసిన ప్రాంతం అంతా హైమస్‌లైట్లను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమంగా అనిపిస్తుంది. గతంలో కూడా మునుపెన్నడూ ప్రభుత్వ లాంఛనాలను వినియోగించలేదు. ప్రస్తుతం మేడారంలో తిష్టవేసి మంత్రి సీతక్క అన్ని ఏర్పాట్లను పర్యవేక్షణ చేసి 12 శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. దీంతో దేవతల ఆగమనాన్ని భక్తులంతా తనివితీరా చూడగలిగారు. చిలకలగుట్టనుంచి దేవతను తీసుకువచ్చేముందు సమ్మక్క పూజారులు గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులలో పెద్ద అయిన సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సిద్దబోయిన వంశస్తులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను అలంకరించారు.

గురువారం సాయంత్రం 5 గంటలకు పూజారులంతా గుట్ట దగ్గరికి కాలినడకన వెళ్తారు. ముఖ్యంగా కొండ వెలిగే పున్నమి వెన్నెల వోలే మేడారం అంతా మెరిసిపోతుంది. గుట్టపైకి ముఖ్యులు ఐదుగురు వెళ్తారు. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ దేవత ఆగమనం అవుతుంది. ఈ క్రమంలో దేవతకు యాటను బలించి గుట్ట కిందకు తీసుకువస్తారు. కిందకు వస్తున్న తరుణంలో పూజారులలో ఒక వ్యక్తి విజిల్ వేస్తారు. దేవత వచ్చినట్లుగా గుర్తు అని తెలుపుతారు. అక్కడ ఉన్న మంత్రులు పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అవుతారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఏకే తుపాకీతో కాల్పులు చేస్తారు. డోలు శబ్ధాలు తుడుందెబ్బ యువకులు నినాదాలతో అడవి ప్రాంతం అంతా హోరెత్తిపోతుంది. గుట్ట సమీపంలో ఉన్న వాగు వద్దకు రాగానే ఒక నిమిషం ఆగుతారు. మళ్ళీ తుపాకీతో రెండవ దఫాగా కాల్పులు చేస్తారు. సమ్మక్క దేవత వస్తుందని గుర్తుగా ఉంటుంది. జాతర పరిసరాల్లో ఉన్నటువంటి కోట్లాదిమంది భక్తులు దేవతను కల్లారా చూసి మురిసిపోతారు. రోడ్డు దగ్గరకు వస్తారు. పోలీసు బలగాలు మొహరించి భక్తులు రాకుండా తొక్కిసలాట జరుగుతుందని అదుపు చేస్తారు. వాగు దాటగానే మూడవ దఫాగా తుపాకీ కాల్పులు చేస్తారు. అనంతరం హైమస్‌లైట్ల వెలుతూరులో దేవత కదులుతుంది. ఊరి దగ్గరకు రాగానే ఎదుర్కోళ్ళ గుడిలో గంట పాటు పూజలు చేస్తారు. ఏ దుష్ట శక్తులు సమ్మక్క ఆగమనాన్ని అడ్డుకోకుండా యాటను బలిస్తారు.

# భారీగా ప్రోత్సాహకాలు

>> తీసుకుని వచ్చామన్నారు. రైతు భరోసా పథకం, ఆరోగ్య, పెన్షన్లు పెంపు తీసుకున్నా ఇవన్ని అన్ని వర్గాల పేదల సంక్షేమానికి కీలకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రగతి కోసమన్నారు. 30లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 12లక్షల ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకున్నా వాటిలో కూడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు మైనార్టీలకు దక్కాయన్నారు. పూర్తి ఫీజు రీఇంబర్సుమెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కుడా అప్పులు పాలు కాకపోవడం జరుగుతోందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపథకం కుడా ఎవ్వరికి మిస్‌కాకుండా, అవినీతికి తావులేకుండా పక్షపాతం లేకుండా అమలు జరుగుతోందన్నారు. చివరకు నాకు ఓటు వేయకపోయినా పర్వాలేదు వారికి మంచి జరగాలనే ఉద్దేశంతో, ప్రతి ఒక్కరికి పథకాలు అందడానికి గ్రామ, వార్డు, వాలంటీరుల వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు. అక్కడనుంచి చేయూత పథకం, ఏ పథకమైనా పేదలు కుడా పారిశ్రామికంగా వారి కాళ్లమీద వారు నిలబడడం, ఆ దిశలోనే అడుగులు ముందుకు వేస్తూ ఊతమిచ్చే విధంగా పథకాలన్ని చేపట్టామన్నారు. అవన్ని కూడా గ్రామ స్థాయి నుంచే మొదలు కావాలనే లక్ష్యంగానే చర్యలు చేపట్టామన్నారు. ఇందు కోసం మార్కెటింగ్‌లో ఇబ్బందులు పడకూడదని అమూల్‌ను, పీఅండ్‌జీ, రిలయన్స్, హిందుస్థాన్ లీవరు, ఐటిసి వంటి పెద్దపెద్ద సంస్థలను తీసుకుని వచ్చామన్నారు. చిన్న వ్యాపారాలు చేసుకునే వారు నష్టపోకుండా చూసామన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్, హెచ్‌యుఎల్, ఐటీసీ, రిలయెన్స్, అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామన్నారు. ఏటా రూ.18,750లు చొప్పున మహిళలకు మొత్తం రూ.75వేల సహాయం చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్లవారికి ఆర్థిక చేయూతను ఇచ్చే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసామన్నారు.

సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి పరిశ్రమలకు అండగా నిలిచిందన్నారు. ఈ ఎంఎస్ఎంఇ రంగానికి పెండింగ్‌లో వున్నపారిశ్రామిక రాయితీ రూ.1100కోట్లు ఇచ్చామన్నారు. ఈ రంగంలోను ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక ప్రాధాన్యతను అందజేస్తోంది. పరిశ్రమల పట్ల ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఔత్సాహిక వేత్తలు బడుగు వికాసాన్ని వినియోగించుకోవాలన్నారు.

# 27న ఉద్యోగుల విశ్వరూపం చూపిస్తాం

## - ఎపి జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు



**విజయవాడ, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగులంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీస గౌరవం లేదని ఏపీ జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ వద్ద సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ ధర్నా చేసారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. తన ఉద్యోగ జీవితంలో ఎన్నడూ ఇలాంటి ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. 12వ పిఆర్సీ కమీషన్‌ను ఏర్పాటు చేస్తున్నాం అని చెప్పి, దానికి కనీసం ఒక గదికుడా ఏర్పాటు చేయలేదన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఉద్యమ బాట పట్టామన్నారు. ఇప్పటి వరకు 11 జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశాలు జరిగినా, ఛాయ్, బిస్కట్లకే వాటిని పరిమితం చేసారు. ఈ నెల 27వ తేదిన విజయవాడ బీఆర్‌టీఎప్ రోడ్డులో నిర్వహించే 'చలో విజయవాడ' కార్యక్రమానికి ఉద్యోగులంతా తరలి రావాలన్నారు. మా సమస్యలను పరిష్కరించకపోతే ఆ రోజు ఈ ప్రభుత్వం ఉద్యోగుల విశ్వరూపం చూస్తోందన్నారు. ఉద్యోగుల డిమాండ్లలో ఏదీ అసంబద్ధం కాదన్నారు. మా హక్కులను మేము అడుగుతున్నామన్నారు. వీటి పట్ల జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశాల్లో కొందరు నాయకులు చేసే వ్యాఖ్యానాలు అవమానకరంగాను, చులకనగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు మారితే వీరిని పట్టించుకునే వారుండరన్నారు. ఉద్యోగులతో ఎలామాట్లాడాల్లో తెలియన సంస్కారంతో వారు వ్యవహరిస్తున్నారు. ఈనెల 27లోపునే ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.



బుధవారం కాన్పూర్‌లో భారత్ జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# రాష్ట్రానికి తీరనిద్రోహం చేసిన రెండు ప్రాంతీయపార్టీలు: పల్లంరాజు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రెండు ప్రాంతీయపార్టీలు రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేవటంలోనే కాకండా అన్ని రకాలుగాను రాష్ట్రానికి తీరని ద్రోహం చేసాయని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్ పల్లంరాజు ధ్వజమెత్తారు. విజయవాడలోని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రకార్యాలయంలో బుధవారం 2024 అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టో కమిటీ రెండవ సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో పల్లంరాజు మాట్లాడుతూ విభజన కారణంగా నష్టపోయిన రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలను సాధించటంలో రెండుపార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేలకపోయారని, మెడలు వంచుతానన్న ముఖ్యమంత్రి తానే మెడలు వంచాడని విమర్శల వర్షం కురిపించారు. రాష్ట్రరాజధాని ఏదో తెలియని దుస్థితి నెలకొని ఉండగా, రాష్ట్రంలోని రెండు పోర్టులను ప్రయివేటు పరం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆపేసారని మండిపడ్డారు. ఆంధ్రుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖస్టీల్ ప్లాంటును అమ్మేసేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థికసంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు.

రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి వస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టో కమిటీ సభ్యులు, విద్యార్థులు, మహిళలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, తదితరులు తమ సలహాలు సూచనలు ఇచ్చారని, సిపిఐ, సిపియంలు తమతో ఎన్నికల పొత్తులో ఉన్నా యని వారి సలహాలు సూచనలతో మానిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలపై చర్చించి ఉమ్మడిమెనిఫెస్టో రూపొందించి దాని ఆమోదం కోసం అధిష్టానానికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.తులసిరెడ్డి, జంగా గౌతం, ఉషానాయుడు, రమాదేవి, సాకే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై బాష్పవాయు ప్రయోగం

>> ట్రాక్టర్ల సాయంతో రైతులు బారికేడ్లను తొలగించే ప్రయత్నం చేస్తుండగా టియర్‌గ్యాస్ ప్రయోగించారు. తాము శాంతియుతంగా నిరసన చేపడుతుంటే పోలీసులు రెచ్చగొడుతున్నారని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఆదివారం జరిగిన చర్చల్లో ఐదేళ్ల కాంట్రాక్టుతో పప్పు ధాన్యాలు, పత్తి సహా పలు పంటలను కొనుగోలు చేస్తామని, ఈ బాధ్యతను సహకార సంఘాలకు అప్పగిస్తామని కేంద్ర ప్రతిపాధనను రైతు సంఘాల నేతలు తిరస్కరించారు. సోమవారం రాత్రి వరకు కేంద్ర ప్రతిపాదనపై చర్చించిన నేతలు కేంద్ర ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, దీనికి అంగీకరించబోమని తెలిపారు. అన్ని పంటలనూ కనీస మద్దతు ధరకు కొనాలని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్లు సాధించుకునే వరకు ఢిల్లీ సరిహద్దులనుంచి తిరిగి వెళ్లేదిలేదని భీష్మించారు. సరిహద్దుల్లోనే ఉంటూ ఢిల్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎదుట నిరసనలకు ఉద్యుక్తులయ్యారు. ఈ క్రమంలో బుధవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండాతో ఐదో దఫా చర్చలకు రావాలంటూ రైతు సంఘాల నేతలకు పిలుపునిచ్చారు.

## పీచు మిఠాయిని నిషేధించే దిశగా ఎపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పీచుమిఠాయిని నిషేధించేందుకు సర్కారు నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే తమిళనాడు, పుదుచ్చేరిలో దీనిని నిషేధించడం తెలిసిందే. పీచుమిఠాయిలో క్యాన్సర్ కారక పదార్థాలు వున్నాయని ఆరోగ్య శాస్త్రవేత్తలతో పాటు వైద్య నిపుణులు హెచ్చరించిన దరిమిలా నమూనాలను సేకరించేందుకు ఎపి ఆరోగ్య శాఖ నిర్ణయించింది. పీచుమిఠాయిలో సింథటిక్‌తో పాటు అనుమతిలేని రంగులను ఉపయోగిస్తున్నారని నిపుణులు చాలాకాలంగా చెబుతున్నారు. ఇదే సమయంలో కృత్రిమ రంగుతో కూడిన పీచుమిఠాయిని తినడం కూడా సరికాదని వారంటున్నారు. దీంతో పాటు అపరిశుభ్ర వాతావరణంలో వీటిని తయారు చేస్తారని నిపుణులు అంటున్నారు. రాబోయే రోజుల్లో పండగలు వుండడంతో వీటి అమ్మకాలపై మొదట నియంత్రణ విధించేందుకు ఎపి సర్కారు నిర్ణయించింది. దీని తరువాత పూర్తిస్థాయిలో నిషేధం విధించనుందని సమాచారం.

## కాంగ్రెస్ గెలుపు తథ్యం

>> కాంగ్రెస్ తమ హక్కులపై కీలకంగా పోరాటం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా గిడుగు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలు కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మానిఫేస్టోలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేమిరెడ్డి గుడ్‌బై

>> కీలకంగా వ్యవహరించారు. స్వతహాగా సౌమ్యుడిగా పేరున్న వేమిరెడ్డి ఎన్నికల వేళ తన మార్కు రాజకీయానికి పదునుపెట్టి నమ్ముకున్న పార్టీని గట్టెక్కించడంలో చక్కగా పనిచేస్తారు. వైఎస్సార్ మరణానంతరం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా వైఎస్సార్సీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేశారు. వేమిరెడ్డి తాజా నిర్ణయంతో వైఎస్సార్సీ కేడర్ ఆందోళనలో పడగా.. జిల్లా టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపింది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, టిడిపి కార్యకర్తలు నివాసానికి చేరుకుని వేమిరెడ్డికి మద్దతుగా నిలిచారు.

## 83% పోలింగ్ లక్ష్యం

>> చింది. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 79.77 శాతం పోలింగ్ నమోదైం దన్నారు. జాతీయ స్థాయిలో 69 శాతం పోలింగ్ నమోదైందన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83శాతం పైగా పోలింగ్ నమోదు అయ్యే విధంగా స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికి, ఓటరుకు ఎన్నికల ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగించి, రానున్న ఎన్నికల్లో వారిని పెద్ద ఎత్తున భాగస్వాములను చేసేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్వీప్ కార్యక్రమాలను ప్రణాళి కాబద్దంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.

## మా ప్రభుత్వంలో అభివృద్ధి పక్కా

>>వయ్య లాంటి వారు రావాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. మంచి ప్రవర్తన వల్లే బాలయోగిని నేటికి అందరూ గౌరవిస్తారని అన్నారు. కుటుంబాలు విచ్చిన్నం చేసే వ్యక్తి జగన్ అని, ఈ విష సంస్కృతి ఆయన ఇంట్లో నుంచే వచ్చిందని అన్నారు. సొంత చెల్లెలికే ఆస్తి ఇవ్వని వ్యక్తి మనకు ఏమీ చేస్తారని ప్రశ్నించారు. తాను ఎవర్నైరా నమ్మితే చిత్తశుద్ధితో నమ్మకంగా ఉంటానని అన్నారు. అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం గురించి తాను ఏపుడు చెప్పలేదని, అలాంటివ్యవస్థ జరుగుతుంటే చూస్తూ ఉండిపోతున్నానని అన్నారు. ఓట్లు కొనని రాజకీయాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. జనసేనకు ధైర్యం ఉంది, పోరాటం చేస్తాం, అంకిత భావంతో పనిచేస్తాం, ఎన్నికల్లో మాత్రం ఓట్లు వేయించుకోవడం మనకు తెలియలేదని అన్నారు. అందుకే ఈ సారి ఓట్లు చీలకూడదని పిలుపును ఇచ్చానని అన్నారు. రెండు చోట్ల ఓడిపోయినా నేను పార్టీని నడుపుతున్నానని అన్నారు. ఒకడు ధైర్యంతో వెన్ను నిలబడితే వెయ్యి మంది మరింత ధైర్యంతో వెన్నులను నిలబడతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తాను ఎవరికైనా మాట ఇస్తే దానికి కట్టుబడే ఉంటానని అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయాక మరింత బలపడ్డానని చెప్పారు. జగన్ సిద్ధం, సిద్ధం అని పదేపదే చెబుతున్నారని, మీరు సిద్ధంఅంటే మేము యుద్ధమే అంటామని పవన్ కల్యాణ్ అని అన్నారు. మోడీ అంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు. మహిళలు రాజకీయాల్లో చురుగ్గా ఉండాలని, 2029 నాటికి 33 శాతం రిజర్వేషన్లు అమలులోకి వస్తుంది కనుక మహిళలు కీలకపాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు (చినబాబు), పార్టీ ముఖ్య నాయకుడు కనకరాజు సూరి తదితరులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.1.22, పుష్యమి సా.4.42
వ.తె.6.57-ఉ.8.44, దు.ఉ.10.33-11.20
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.45-8.20
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ నేర్పుతో ప్రతిభాపాటవాలతో అందరినీ ఆకట్టుకుంటారు. దైవదర్శనం.

**వృషభం :** ముఖ్యమైన వ్యక్తి తన సహకారాన్ని మీకు అందిస్తారు. మనశ్శాంతిని కలిగి ఉంటారు.

**మిథునం :** వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. పొదుపు పథకాలను పాటిస్తారు.

**కర్కాటకం :** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు. ధనలాభం.

**సింహం :** ఆహార విషయంలో తగు జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. ప్రయాణాలు లాభించవు.

**కన్య :** సహోదర వర్గంతో ఏర్పడిన విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**తుల :** ముఖ్యమైన కార్యక్రమాలలోఆటంకాలు తొలగిపోతాయి. ధనలాభం.

**వృశ్చికం :** సంతాన విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**ధనుస్సు :** కొత్తవారిని నమ్మి కీలకమైన బాధ్యతను వారికి అప్పగిస్తారు. వాహన యోగం.

**మకరం :** ముఖ్యమైన వస్తువులు సరియైన సమయంలో కనబడక కలవరపడతారు.

**కుంభం :** కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**మీనం :** వ్యాపార విస్తరణపైన ప్రధానంగా దృష్టిని సారిస్తారు. కాంట్రాక్టులు, లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 738599
2nd Prize Rs.7000/- 80317
3rd Prize Rs.3500/-
00658 00720 17204 21876 74822
77912 80132 85941 96551 99060
4th Prize Rs.200/-
3185 3590 3917 3989 5505 6002 6893
7506 9534 9938
5th Prize Rs.100/-
0298 0467 0849 2085 2829 4210 5016
5921 6303 8336
6th Prize Rs.50/-
0015 1235 3092 4580 5774 7390 9177
0020 1399 3177 4644 6138 7518 9207
0021 1452 3440 4662 6223 7527 9278
0112 1607 3459 4760 6342 7689 9284
0403 1663 3475 4785 6514 7849 9340
0459 1673 3714 4918 6673 7866 9812
0623 1938 3878 4934 6715 7875 9848
0759 1988 4068 5207 6736 7995 9898
0771 2007 4318 5232 6861 8079 9939
0847 2095 4400 5364 6964 8158 9980
0909 2412 4403 5374 7067 8189
0913 2461 4427 5467 7105 8194
1046 2495 4443 5473 7203 8278
1204 2855 4490 5491 7309 8603
1234 2881 4565 5701 7342 9078

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 168120
2nd Prize Rs.7000/- 00268
3rd Prize Rs.3500/-
07840 14444 32823 37886 50651
53086 58263 61948 83963 88659
4th Prize Rs.200/-
0854 3208 4219 4231 6998 7424 7518
7556 7901 8444
5th Prize Rs.100/-
0067 1209 1395 5618 5970 6635 7638
8134 8517 8584
6th Prize Rs.50/-
0145 1939 3141 4532 6012 7614 9145
0154 1961 3147 4570 6085 7684 9156
0224 2134 3302 4737 6117 7730 9180
0449 2161 3356 4963 6254 8089 9271
0567 2201 3486 4978 6470 8195 9400
0927 2280 3515 5101 6788 8278 9450
0946 2388 3617 5421 6889 8455 9697
0961 2427 3627 5571 6911 8550 9760
1409 2443 3671 5596 7029 8578 9868
1593 2535 4052 5667 7230 8595 9915
1723 2547 4060 5692 7362 8630
1750 2555 4152 5720 7386 8800
1751 2989 4287 5752 7478 8835
1786 3042 4372 5768 7494 8900
1837 3078 4515 5846 7545 9032

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 466203
2nd Prize Rs.7000/- 80220
3rd Prize Rs.3500/-
18895 23565 23656 39577 40175
46004 46627 49677 50741 79872
4th Prize Rs.200/-
0266 2490 2507 2886 3073 4400 5913
5919 8358 8734
5th Prize Rs.100/-
0473 3190 4844 6016 7165 7390 7542
7878 9172 9903
6th Prize Rs.50/-
0065 2428 3102 4192 5690 7429 9189
0393 2430 3165 4395 5711 7468 9232
0428 2606 3248 4430 5734 7619 9278
0744 2644 3276 4483 5793 7669 9334
0746 2680 3277 4612 5850 7670 9465
0752 2692 3320 4684 6041 7745 9549
0838 2729 3423 4726 6115 7860 9816
0971 2793 3426 4752 6189 8017 9940
0979 2802 3499 4790 6440 8145 9966
1051 2859 3630 4839 6504 8365 9999
1111 2879 3696 4993 6653 8559
1303 2914 3732 5373 6961 8585
2051 3011 3756 5428 7007 8800
2213 3016 3809 5467 7317 8962
2387 3061 4051 5486 7359 9038

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 883743
2nd Prize Rs.7000/- 52612
3rd Prize Rs.3500/-
02912 21810 34740 40257 43685
44064 48162 77839 78045 90224
4th Prize Rs.200/-
0217 0349 0381 0798 1758 3301 4670
7422 9373 9606
5th Prize Rs.100/-
1667 2090 2925 3208 4101 5332 6389
6447 7329 8106
6th Prize Rs.50/-
0260 1844 3587 4839 6633 7899 9466
0279 1973 3877 5051 6797 8048 9487
0282 1975 3967 5071 6862 8267 9574
0316 2103 4009 5133 6868 8280 9605
0463 2109 4222 5278 6906 8306 9745
0501 2443 4254 5477 7253 8325 9751
0539 2453 4278 5587 7270 8500 9784
0661 2511 4280 5798 7368 8630 9839
0754 2687 4287 5887 7423 8875 9914
0765 2997 4472 5990 7499 8893 9969
0900 3150 4500 6225 7534 8939
1017 3345 4565 6263 7616 8950
1262 3431 4694 6271 7624 9008
1271 3506 4812 6487 7770 9313
1381 3579 4831 6570 7864 9457

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 972356
2nd Prize Rs.7000/- 76524
3rd Prize Rs.3500/-
02816 03006 10448 37892 58192
58894 65090 80310 87576 91895
4th Prize Rs.200/-
0989 1393 1415 2217 2649 3280 4690
6713 9593 9675
5th Prize Rs.100/-
0190 0663 1302 1324 4273 5062 7644
8181 8608 9633
6th Prize Rs.50/-
0013 1428 2790 5059 6379 8062 9334
0179 1454 3148 5137 6512 8132 9427
0218 1553 3209 5204 6567 8184 9445
0240 1641 3362 5485 6666 8190 9493
0294 1683 3437 5518 6998 8356 9601
0309 1761 3448 5550 7260 8470 9608
0372 1818 3509 5559 7289 8510 9663
0404 1863 3608 5562 7433 8602 9795
0613 2274 4081 5570 7510 8848 9802
0617 2292 4191 5680 7528 9025 9943
0718 2340 4282 5706 7534 9072
0951 2421 4448 5854 7544 9113
1025 2488 4574 5931 7597 9192
1132 2524 4663 6074 7690 9211
1292 2675 4809 6257 8004 9222

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 638376
2nd Prize Rs.7000/- 51704
3rd Prize Rs.3500/-
10892 11550 34752 55971 59459
79789 83103 89313 94015 94517
4th Prize Rs.200/-
0050 0146 4098 5964 7162 7724 8513
8866 9382 9791
5th Prize Rs.100/-
0162 1648 1660 3716 4662 7822 7835
7947 9058 9525
6th Prize Rs.50/-
0011 1692 2954 4699 6009 7797 9386
0039 1750 2969 4738 6067 7935 9494
0155 1811 3029 4883 6165 8007 9581
0161 1817 3348 5008 6457 8020 9662
0248 1950 3388 5080 6563 8129 9692
0349 2009 3466 5329 6576 8152 9711
0446 2222 3533 5373 6584 8221 9925
0551 2316 3563 5398 6717 8229 9957
0607 2323 3855 5460 6817 8243 9985
0618 2497 3892 5562 6883 8423 9986
0637 2516 3940 5600 6932 8460
0745 2674 4107 5630 7227 8782
1115 2745 4161 5669 7249 8849
1377 2915 4337 5931 7428 8973
1621 2934 4368 5959 7678 9332

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 225285
2nd Prize Rs.7000/- 40266
3rd Prize Rs.3500/-
01138 01738 03760 13686 13975
17807 20341 31919 85365 89789
4th Prize Rs.200/-
1139 1174 2427 2597 4197 5162 5252
7750 7947 8931
5th Prize Rs.100/-
0824 2332 3277 4565 4638 5632 7747
8403 8768 9517
6th Prize Rs.50/-
0136 2389 3427 5309 6624 7885 9195
0441 2480 3470 5522 6684 7888 9248
0468 2484 3610 5662 6722 8042 9315
0778 2505 3732 5681 6725 8139 9398
0919 2616 3742 5713 6799 8183 9419
1058 2646 3896 5835 6841 8226 9562
1166 2729 4047 6024 7060 8254 9591
1200 2831 4205 6073 7156 8579 9595
1328 2909 4252 6202 7219 8580 9920
1339 2940 4430 6255 7558 8604 9983
1512 2948 4803 6272 7616 8614
1757 3032 4830 6283 7735 8648
1903 3091 5026 6300 7760 8891
2163 3164 5041 6390 7794 8969
2347 3196 5168 6460 7800 9174

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 351200
2nd Prize Rs.7000/- 35060
3rd Prize Rs.3500/-
09977 12244 20202 47353 58514
67648 68046 70331 97136 98286
4th Prize Rs.200/-
2189 2665 3515 3791 5000 6705 7277
7559 7772 8416
5th Prize Rs.100/-
0851 2198 2666 3808 5104 5229 5511
6089 6527 7564
6th Prize Rs.50/-
0080 1576 2998 3835 5251 6404 8614
0208 1582 3015 3966 5574 6455 8649
0231 1767 3026 3995 5577 6562 8992
0562 1784 3077 4118 5643 6662 9108
0569 1884 3087 4402 5666 6752 9355
0814 1906 3166 4589 5778 6912 9489
0832 1946 3185 4598 5819 7031 9563
0923 2001 3209 4723 5876 7065 9600
0945 2083 3210 4729 6103 7269 9612
1127 2457 3222 4903 6141 7489 9692
1171 2487 3226 4914 6194 7503
1242 2495 3574 4934 6209 7645
1245 2526 3693 4994 6294 7788
1499 2588 3712 5049 6352 8072
1508 2884 3714 5162 6362 8451

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 558245
2nd Prize Rs.7000/- 42706
3rd Prize Rs.3500/-
10020 13119 17440 24172 34104
55483 57233 70635 71207 94810
4th Prize Rs.200/-
0659 2072 2195 2368 2559 6410 6750
6986 7025 8800
5th Prize Rs.100/-
0754 1091 1893 2561 2647 3422 4829
7197 7536 8432
6th Prize Rs.50/-
0071 1443 2761 4436 6147 7228 8919
0196 1521 3039 4860 6413 7246 8983
0274 1546 3164 4957 6454 7343 9266
0611 1577 3171 5174 6518 7368 9293
0656 1683 3296 5214 6594 7520 9296
0662 1818 3348 5438 6630 7531 9440
0829 1884 3469 5490 6667 7569 9470
0844 1923 3538 5525 6719 7656 9495
0868 1973 3588 5798 6741 7719 9676
0895 1991 3852 5844 6752 7775 9699
1006 2280 3872 5896 6837 7979
1113 2421 3914 5947 6899 8172
1199 2465 3943 6085 6927 8207
1425 2588 3996 6093 6973 8542
1427 2624 4022 6101 7117 8654

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 356116
2nd Prize Rs.7000/- 42380
3rd Prize Rs.3500/-
30132 43585 44072 51801 61251
65279 71411 71646 74009 95109
4th Prize Rs.200/-
0766 1919 2280 2837 2887 5253 7066
7158 7619 9776
5th Prize Rs.100/-
0271 3296 4094 4131 5515 5534 5551
9240 9477 9871
6th Prize Rs.50/-
0001 1480 3393 4199 5650 7436 8881
0224 1675 3474 4233 5958 7510 8956
0284 1832 3523 4361 5980 7514 9162
0310 1889 3524 4430 6197 7592 9343
0452 2030 3528 4527 6244 7642 9453
0627 2040 3625 4539 6475 7796 9582
0650 2245 3646 4717 6533 7957 9624
0712 2503 3661 4911 6588 8032 9661
0776 2575 3688 4949 6725 8053 9850
1139 2718 3871 4972 6877 8321 9994
1183 2721 3896 5019 6983 8369
1199 2848 3917 5213 7020 8471
1250 2866 4014 5242 7026 8653
1266 3156 4138 5307 7106 8768
1376 3218 4144 5542 7193 8837

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 952921
2nd Prize Rs.7000/- 85441
3rd Prize Rs.3500/-
17442 28409 28641 39465 41969
52129 63772 74728 85916 96166
4th Prize Rs.200/-
0605 2089 2650 3389 3489 4321 4526
6001 7348 9500
5th Prize Rs.100/-
2783 3157 3349 4046 6039 7292 7625
7834 8193 8972
6th Prize Rs.50/-
0069 1412 3327 4955 6658 7733 8944
0326 1531 3419 4986 6693 8047 9042
0628 1560 3566 5065 6737 8059 9295
0694 1708 3567 5253 6769 8095 9455
0697 1718 3761 5297 6814 8135 9565
0998 1868 3832 5358 6896 8166 9636
1142 1945 3968 5694 7102 8191 9707
1198 1968 3998 5792 7103 8218 9752
1233 2290 4122 5864 7429 8439 9980
1267 2297 4451 6069 7462 8668 9999
1301 2309 4460 6119 7508 8684
1305 2620 4742 6201 7642 8718
1323 2859 4806 6326 7667 8722
1387 3238 4887 6466 7684 8777
1407 3260 4952 6592 7712 8878

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 262315
2nd Prize Rs.7000/- 95861
3rd Prize Rs.3500/-
16611 27424 38589 49115 49783
51150 62628 62985 73144 84686
4th Prize Rs.200/-
0072 0077 0724 1573 2028 2294 5644
5906 6136 7516
5th Prize Rs.100/-
0609 1127 1180 1784 2058 3166 4503
5028 6382 8281
6th Prize Rs.50/-
0149 1548 2698 4663 6458 7830 9130
0237 1674 2725 4819 6462 7882 9146
0474 1686 2789 5203 6582 8005 9196
0517 1761 2848 5371 6596 8034 9402
0518 1778 3272 5418 6740 8102 9455
0566 1910 3587 5529 6752 8321 9484
0595 1954 3806 5819 6797 8350 9651
0729 2247 3925 5956 6901 8499 9693
0769 2255 4010 6012 7087 8878 9746
0882 2286 4159 6019 7121 8981 9959
0975 2320 4195 6034 7158 9064
1039 2385 4210 6305 7266 9069
1248 2424 4227 6317 7349 9073
1443 2574 4290 6334 7373 9104
1515 2602 4338 6373 7692 9110

## ఎస్‌జిటి పోస్టులకు బిఇడి అభ్యర్థుల అనుమతిపై స్టే

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్దుల అనుమతపై ఏపీ హైకోర్టు స్టే బుధవారం విదించింది.బీఈడీ అభ్యర్దులను ఎస్‌జీటీ పోస్టులకు అనుమతించడంపై సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్దమని ఈ కేసులో పిటీషనర్ బొల్లా సురేష్,మరి కొందరు పిటిషనర్లు దాఖలు చేసారు. పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదిస్తూ హైకోర్టు దృష్టికి ఎస్‌జిటి పోస్టులకు బిఈడీల నియామకం సరికాదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తీసుకుని వెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డీఎడ్ అభ్యర్దులు తీవ్రంగా నష్టపోతున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్‌సీఈటీ నిబంధనలకు ఇది పూర్తి వ్యతిరేకమన్నారు.ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌సీఈటీ నిబంధనల పట్టించుకోకుండా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టిందన్నారు.ఎస్జీటీ అభ్యర్దులు తక్కువగా ఉన్న కారణంగానే బీఈడీ అభ్యర్దులను అనుమతించాల్సి వస్తోందని ప్రభుత్వ తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు విన్పించారు.అర్హత సాధించిన బీయిడీ అభ్యర్దులు రెండేళ్ళ బ్రిడ్జి కోర్సు చేసిన తరువాతే ,బోధనకు అనుమతిస్తామన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు,బ్రిడ్జి కోర్సుకు చట్టబద్ద ఏముందని ఏజీని న్యాయస్దానం ప్రశ్నించింది.ఈ కేసులో నోటిఫికేషన్ నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోమంటారా ? అని ధర్మాసనం ప్రశ్నించింది,ఈ అంశంపై ,ప్రభుత్వ వివరణ తీసుకునేందుకు ఒక్క రోజు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్దించారు.దానిపై విచారణను ఇవాళ నిర్వహించిన విచారణ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ఉన్నత న్యాయస్దానానికి తెలిపారు.ఎస్‌జీటీ పోస్టుల భర్తీకి సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించడం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది.బీఈడీ అభ్యర్దులను అను మతించే రూల్‌పై బుధవారం స్టే విధించింది.



## రాష్ట్రంలోని 28 బిసి కులాలను ఒబిసి జాబితాలో చేర్చాలి

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్ ఎంపి.ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని 28 బిసికులాలను ఒబిసి జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాంను కోరారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని చైర్మన్ కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంరద్భంగా కృష్ణయ్య మాట్లాడతూ 28బిసి కులాలను ఒబిసిలో చేర్చాలని 2023లోనే ప్రభుత్వం తరపున జాబితా పంపించినా నేట వరకు కార్యరూపం దాల్చకపోవడం బాదాకం మన్నారు. చైర్మన్ జాబితాను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.కేంద్రబడ్జెట్‌లో బిసిల అభివృద్ధికి రెండులక్షల కోట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఫీజు రియంబర్స్‌మెంట్ ,స్కాలర్‌షిప్ పథకం దేశమంతటా అమలు చేసేలా కేంద్రానికి సిఫార్స్ చేయాలని కోరారు. చైర్మన్‌ను కలిసినవారిలో ఆంధ్రప్రదేశ్ బిసి కమిషన్ మెంబర్ ఎన్.మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ తెచ్చిన రిజర్వేషన్లతోనే రాజకీయాల్లో మహిళలు ముందుకు

- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి
- రాష్ట్రంలో దిశ చట్టం కాగితాలకే పరిమితం.. మహిళలు స్వేచ్ఛగా బయట తిరిగే స్థితి లేదు !!



మహిళా సదస్సులో ప్రసంగిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** దివంగత సిఎం ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకొచ్చిన రిజర్వేషన్లతోనే నేడు మహిళలు రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుధవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శాంతిపురంలో జరిగిన కుప్పం మహిళలతో ఆడబిడ్డలకు ఆర్థికస్వేచ్ఛ అంశంపై ముఖాముఖి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో దిశ చట్టం కాగితాలకే పరిమితమైందన్నారు. మహిళలపై అత్యాచారాల్లో దేశంలోనే ఎపి నెంబర్‌వన్‌గా మారిందన్నారు. చంద్రబాబు పాలనలో మహిళలు ధైర్యంగా బయటకు తిరిగేవారని నేడు జగన్ పాలనలో అది లేదన్నారు. వైఎస్సార్సీ పాలనలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి చెప్పాల ంటే సంవత్సరాలు సరిపోవని వ్యాఖ్యలు చేశారు. గతంలో స్త్రీని ఓ అబలగా చూస్తూ వంటింటికే పరిమితం చేసేవారన్నారు. అలాంటి స్త్రీ _లకు గౌరవం, ధైర్యం, హక్కులు ఇచ్చి మహిళలను సమాజంలో తీసుకొచ్చిన వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అన్నారు. 1986లోనే మహిళలకు ఆస్తి హక్కు కల్పించారన్నారు. తిరుపతిలో మహిళలకు పద్మావతి వర్సిటీ స్థాపించారన్నారు.చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నపుడు ప్రతి కి.మీ.లకు ఓ ప్రైమరీ, మూడు కి.మీ.లకు అప్పర్ ప్రైమరీ, ఐదు కి.మీ.లకు ఓ హైసూ ్కల్, వీటితో పాటు డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు తెచ్చారన్నారు. చం ద్రబాబు తెచ్చిన ఐటితో యువత మంచి ఉద్యోగాల్లో స్థిరపడగా వారి కుటుంబాలు బాగున్నాయన్నారు. 1997లో చంద్రబాబు బాలికా శిశుసంరక్షణ పథకం కల్పించి ఆడపిల్ల పుడితే ఐదువేలు బ్యాంకు ఖాతాల్లో వేశారన్నారు. 8-10తరగతుల బాలికలకు ఉచిత సైకిళ్ల ఇచ్చారన్నారు. దళిత మహిళ ప్రతిభాభారతినిని స్పీకర్‌గా చేశారన్నారు. గతంలో దీపం, డ్వాక్రారుణమాఫీ, పసుపుకుంకుమ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, పెళ్లికానుక వంటి పథకాలు అమలు చేశారన్నారు. మరలా అధికారంలో వస్తే తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏటా 15వేలు, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18-59 ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు అందించడం జరుగుతుందన్నారు. మహిళలను మాయ చేసేందుకు ఏదో ఒకటి చేస్తున్నామని చెప్పుకోవడానికే దిశ చట్టాన్ని జగన్ అమలు చేస్తున్నారన్నారు. అదే చంద్రబాబు సిఎంగా ఉంటే ఇలా జరిగేది కాదన్నారు. భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో అశువులు బాసిన కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ ఆదుకుని ఆర్థికసాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలను ఆర్థికంగా నిలబెట్టిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. కుప్పంలో పాడి పరిశ్రమ విరాజిల్లుతోందంటే అందుకు చంద్రబాబే కారణమన్నారు. పూలు, పళ్లు, డ్రిప్ ద్వారా పంటలు, ఇజ్రాయిల్ టెక్నాలజీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించారన్నారు. మహిళలు చంద్రబాబును ఆశీర ్వదించాలని కోరారు. అనంతరం శాంతిపురం, రామకుప్పంలలో నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్లను ప్రారంభించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పార్టీ పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు అరుణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.



అంబాజీపేటలో వలంటీర్లకు అభినందన కార్యక్రమంలో తనకు జరిగిన అవమానాన్ని పార్టీ నాయకులకు చెప్తున్న మహిళా వలంటీర్

## అధిష్ఠానం అభినందనమంటే.. పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు..

### మహిళా వలంటీర్‌పై వైఎస్సార్సీ నాయకుడు చిందులు

### బోరున విలపించిన మహిళా వలంటీర్..

### సేవా అవార్డు అందుకునేందుకు నిరాకరణ

**అంబాజీపేట,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** వైసీపీ మానస పుత్రికగా విరాజిల్లుతున్న వాలంటరీ వ్యవస్థపై ఆ పార్టీకి చెందిన నాయకులే చిందులు తొక్కుతున్నారు.పార్టీ అధిష్ఠానం అభినందనమంటే పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో బుధవారం జరిగిన వాలంటరీకి అభినందనం కార్యక్రమంలో మాచవరం-3 గ్రామ సచివాలయ మహిళా వాలంటరీపై ఆ పార్టీ నాయకుడే చిందులు తొక్కడంతో ఆమె బోరున విలపించింది.సేవామిత్ర పత్రంను అందుకునేందుకు వేదిక వద్దకు వెళితే పార్టీ నాయకుడు కోపంగా దూషించాడని,మీరు పిలిస్తేనే వేదిక వద్దకు వచ్చామని,మీరిచ్చే సేవా పత్రం అక్కర్లేదని నిరాకరించి,తనపై కేకలు వేసిన వ్యక్తి క్షమాపణ చెప్పాలని వెళ్ళిపోతుండగా సచివాలయం-3 ఉద్యోగి సర్దిచెప్పి సేవాపత్రంను ఆమెకు అందజేసారు.మహిళా వాలంటీరీయైన తన కుమార్తెపై సొంతపార్టీ నాయకుడే చిందులు వేయడంతో అదే పార్టీకి చెందిన మహిళా వాలంటరీ తండ్రి ర్యాలి శ్రీనివాస వడయార్ పార్టీ నాయకులపై కోపోద్రిక్తుడయ్యారు.వేళాపాలా లేకుండా నిరంతరం ప్రజాసేవ చేస్తున్న వాలంటరీ వ్యవస్థపై వైసీపీ అధిష్ఠానం ప్రశంసలు కురిపిస్తుండగా పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని,ఇదే విషయం ప్రతిపక్ష పార్టీలకు విమర్శల అయుధంగా మారుతుందన్నారు.మహిళా వాలంటరీకి అభినందనసభలో జరిగిన అవమానాన్ని పార్టీ నియోజకవర్గ పెద్దల ద్వారా పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానని శ్రీనివాస వడయార్ కేకలువేసారు.పార్టీ మండల నాయకులు సర్దిచెప్పడంతో తండ్రి,కూతుళ్ళు శాంతించారు. అంతకుముందు వాలంటీరీలకు సేవావజ్ర, సేవారత్నఅవార్డులు అందజేసిన పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావులు వాలంటరీలు అందిస్తున్న సేవలను కొనియాడుతూ అవార్డులను అందజేసి,వెళ్ళిపోయారు.అనంతరం ఈ ఘటన వెలుగు చూడడంతో ఎమ్మెల్యే చిట్టిబాబు,ఇన్‌చార్జి వేణుగోపాలరావులకు దృష్టికి వెళ్ళలేదని ఆ పార్టీ నాయకులు చెప్పారు.

## చంద్రబాబుకు రెస్ట్ ఇచ్చి కుప్పంలో నించోవాలనుంది

### - నారా భువనేశ్వరి సరదా వ్యాఖ్యలు

- ఆపై హ్యాపీగా ఉన్నా .. రాజకీయాలకు దూరంగానే ఉంటానని ప్రకటన !!

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటనలో భాగంగా బుధవారం శాంతిపురంలో జరిగిన మహిళాగోష్టి సదస్సులో ఆమె సరదాగా వ్యాఖ్యలు చేశారు. కుప్పంకు రాగానే తన మనసులోనుంచి ఓ కోరిక వచ్చిందని పేర్కొన్నారు. 35 ఏళ్లుగా చంద్రబాబుపై నమ్మకంతో గెలిపిస్తున్నారు. చంద్రబాబుకు రెస్ట్ ఇచ్చి తాను నించోవాలనుంది అని నవ్వుతూ వ్యాఖ్యలు చేశారు. అనంతరం చంద్రబాబు కావాలంటే చేతులు పైకెత్తండి.. నేను కావాలంటే చేతులు పైకి ఎత్తండి అంటూ పేర్కొనా ్నరు. దీనికి ఇద్దరూ కావాలని సదస్సుకు హాజరైన యువతులు, మహిళలు పేర్కొన్నారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ ఎప్పుడూ సీరియస్ చర్చలే కాదు సరదాగా అప్పుడప్పుడు ఉండాలని పేర్కొన్నారు. తాను చాలా హ్యాపీగా ఉన్నానని, రాజకీయాలకు తాను దూరంగా ఉంటానని, కుప్పానికి చంద్రబాబే ఉండాలని పేర్కొన్నారు. అంతకుముందు ఎల్లారుక్కు వణక్కం, నల్ల ఇరికింగలా అంటూ తమిళంలో మాట్లాడి ఆకట్టుకున్నారు. తాను చిన్నప్పటినుంచి కాలేజ్ చదివే వరకు చెన్నైలోనే ఉండేదాన్నన్నారు.

## ఎపి డీఎస్సీ-2024 పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డీఎస్సీ(ఏపీ డీఎస్సీ-2024) పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించారు..నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం బుధవారం అర్ధరాత్రితో దరఖాస్తు ఫీజు చెల్లింపు సమయం ముగుస్తుంది,ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుల స్వీకరణ గడువును ఫిబ్రవరి25 రాత్రి12 గంటల వరకు పరీక్ష ఫీజు చెల్లింపుతో పాటు దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు టెట్‌కు 3,17,950, డీఎస్సీకి 3,19,176 మంది దరఖాస్తులు చేసుకున్నారని పాఠశాల విద్యాశాఖ తెలిపింది.హెల్ప్ డెస్క్ సమయాలను ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పొడిగించింది.ఇక దరఖాస్తుల్లో అభ్యర్దుల విజ్ఞప్తి మేరకు ఎడిట్ ఆప్షన్‌కు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అభ్యర్దుల విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు చేసే సమయంలో తప్పుల్ని సవరించుకోనేందుకు అవకాశం కల్పించినట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది.

# తిరుమల సమాచారం

## 24న తిరుపతి ఆవిర్భావ వేడుకలు

### - ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు



**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచదేశాలకు ప్రముఖ యాత్రాస్థలంగా, పుణ్యక్షేత్రంగా కీర్తింపబడుతున్న ఆధ్యాత్మిక నగరం తిరుపతి ఆవిర్భావ వేడుకలను ఈనెల 24వతేదీ శనివారం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధికారులను కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదపీఠ నగరంగా వెలసిన మన తిరుపతిజన్మదినాన్ని అందరం కలసి వైభవంగా జరుపుకోవాలన్నారు. సౌమ్యనామ సంవత్సరం పాల్గుణపౌర్ణమి ఉత్తరానక్షత్రం సోమవారం 24-02-1130న తిరుపతి నగరం ఆవిర్భవించిందని తెలిపారు. భగవద్‌రామానుజాచార్యులు తిరుపతిలో ఆరోజున గోవిందరాజ స్వామిని ప్రతిష్టించి ,కైంకర్య నిర్వహణ కార్యక్రమాలు రూపొందించారు. నాలుగుమాఢ వీధుల నిర్మాణం ప్రారంభించారని చరిత్ర తెలుస్తోందన్నారు. తొలుత గోవిందరాజ పట్టణంగా, తరువాత రామానుజపురంగా పిలిచవారని, 13వ శతాబ్ధం ప్రారంభం నుండి తిరుపతిగా పిలుస్తున్నారని తెలిపారు. తిరుపతి ఆవిర్భావ వేడుకల్లో 24న ఉదయం 8గంటలకు గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి ఊరేగింపు ప్రారంభమవుతుంది. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్తు, దాససాహిత్య ప్రాజెక్టు, ఎస్వీసంగీత నృత్యకళాశాల సహకారంతో విభిన్న కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,దేవతామూర్తులతోబాటు రామానుజచార్యులు వేషధారణ ఏర్పాటుచేయాలని కోరారు. మొదట గోమాత, గజరాజులు,వివిధ కళారూపాలు మంగళధ్వని, వేదఘోష ఉంటాయన్నారు. గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి కర్నాలవీధి, బేరివీధి,గాంధీరోడ్డు, ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు సాగుతుంది. టిటిడి ఛైర్మన్ భూమన నిర్వహించిన సమీక్షలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఎఒ శేషశైలేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమ యాజులు, డిప్యూటీ ఇఒ శివప్రసాద్‌పాల్గొన్నారు.

## అద్దెకు టిటిడి కల్యాణమండపాలు!

### - ఐదేళ్లపాటు 18 మండపాలు కేటాయింపు

**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ యాజమాన్యం గతంలో పలువురు ఒత్తిళ్ళు, అవసరాల మేరకు అనేక చోట్ల నిర్మించిన 300కుపైగా కల్యాణమండపాలను పూర్తిస్థాయిలో నడపలేని పరిస్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని కల్యాణమండపాలను బారీస్థాయిలో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగా, మరికొన్నిచోట్ల కల్యాణమండపాలను ఏకంగా అద్దెకు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతోబాటు కర్నాటకరాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి దాదాపు 18కల్యాణమండపాలను ఐదేళ్ళకు అద్దెకు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ఇందుకోసం ఆసక్తి ఉన్న నిర్వాహకులు, అవసరమైన వాళ్ళు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. ఒక్కో కల్యాణమండపాన్ని ఐదేళ్ళపాటు లైసెన్స్ ప్రాతిపదికన నిర్వహించేందుకు టిటిడి ప్రతిపాదనలు సిద్ధంచేసి ఆహ్వానిస్తోంది. ఆసక్తి ఉన్న హిందూ ఆలయాలు, మఠాలు, ట్రస్టులు, సంస్థలు, వ్యక్తులు దరఖాస్తుచేసుకోవచ్చని టిటిడి తెలిపింది. మరిన్ని వివరాలకు 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుపతిబాలాజీ.ఎపి.జిఒవి.ఇన్,లేక డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టెండర్.ఎపిఇప్రొక్యూర్‌మెంట్.జిఒవి.ఇన్ వెబ్‌సైట్లను సంప్రదించాలని టిటిడి తెలిపింది. ఇదిలా ఉండగా ఇప్పటికే చాలావరకు కొన్నిప్రాంతాల్లో కల్యాణమండపాలను టిటిడి అద్దెకు కేటాయించింది

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - మంత్రి నాగేశ్వరరావు, డ్రమ్స్‌శివమణి






**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సినీడ్రమ్స్ శివమణి తెలిపారు. బుధవారం విఐపి బ్రేక్ దర్శన సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామినివేర్వేరుగా దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహాశివరాత్రి ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

### - నాయకుల్లేకుండా అధికారులతో కార్యక్రమాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపధ్యంలో అధికారులు పరుగులు తీస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ఆచరిస్తున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం ఆలయంలో ఆహ్వాన పత్రికలను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి వి.యస్ నాగేశ్వరరావు, కొందరు ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాగా ఆవిష్కరించారు. సాధారణంగా ఈ కార్యక్రమాలను హంగామాగా గురు దక్షిణామూర్తి ఆలయం ఎదురుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ ఇఓ సభ్యులు సిబ్బంది, అర్చకులు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డికి ఇంటి వద్ద మొదటి పత్రికను అం దించారు. మొదట ఆహ్వాన పత్రికలను శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ఆవిష్కరింపబడుతుందని ప్రకటించినప్పటికి అనివార్యకారణాలతో ఆయన హాజరు కాక పోవటంతో ధర్మకర్తల మండలి, అధి కారులు కలసి ఆవిష్కరించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రి ఆహ్వాన పత్రికలను ఎంఎల్ఏకు అందజేస్తున్న ఇఓ ధర్మకర్తల మండలి సభ్యులు

ఆదివారం ఉదయం శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ మహోత్సవాన్ని ఏర్పాటు చేసారు.ఆలయ ఇఓ వి,యస్ నాగేశ్వరరావు, చైర్మెన్ శ్రీనివాసులు సారధ్యంలో ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ హాజరు కాగా ఆవిష్కరింపజేసారు. మొదటి పత్రికను ఇఓ చైర్మెన్‌కు తరువాత సభ్యులకు అందజేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దిశ దెశా నిర్దేశంతో సాగుతున్నాయి. బుధవారం కార్యక్రమాల తరువాత మొదటి పత్రికను ఎంఎల్‌ఏ ఇంటి వద్ద అందజేసారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరరావు,డెప్యూటీ ఇఓ ఏకాంబరరావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్ ఆలయ పౌరోహితులు అర్ధగిరిస్వామి,బోర్డు సభ్యులు మున్నారాయల్, బుల్లెట్ శ్యామ్ రాయల్, కొండూరు సునీత, రమాప్రభ, వేదపండితులు అర్ధగిరి స్వామి, శ్రీనివాసమూర్తిశర్మ,పట్టణ ప్రముఖులు కొండూరు నంద,భాస్కర్‌ముదిరాజ్, కృష్ణ తదితరులు ఉన్నారు.



## ఒయస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

### రివార్డు నగదుతో పాటు ప్రశాంత జీవితం గడపటానికి సహకారం

**చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త** చింతూరు ఒయస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయినట్టు ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.బుధవారం చింతూరు ఎయస్‌పి కార్యాయలంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లోని గొల్లపల్లి యల్‌ఒయస్,కిష్టారం ఏరియా కమిటిలో సభ్యులుగా పనిచేస్తున్న పద్దం అడమయ్య,మిటలరి ప్లాటూన్ మెంబర్‌గా పనిచేస్తున్న కణితి లచ్చయ్య ఇద్దరు లొంగిపోయారని,వారి తలపై ఉన్న రివార్డు రూ॥లక్ష రూపాయాలతో పాటు వారు జనజీవన స్రవంతిలో ప్రశాంతంగా జీవించటానికి సహకారం అందజేస్తామని ఆయన ప్రకటించారు.మావోయిస్టులతో పనిచేస్తు వీరిద్దరు ఛత్తీస్‌ఘడ్‌లోని పొటకపల్లిలో 2016లో ముగ్గురు సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని,2017లో గొల్లపల్లి యల్‌ఒయస్,కిష్టారం ఏరియా కమిటితో కల్సి కొత్తచెరువు వద్ద అంబూష్ ఎటాక్ చేశారని,ఈ ఘటనలో 12 మంది సిఆర్‌పియఫ్ జవాన్లు మృతిచెందారని,అదే 2017లో జేగురుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని రాయిగుడ ప్రాంతంలో సిఆర్‌పియఫ్ బలగాలపై దాడి చేసి ఏడుగురు సిఆర్‌పియఫ్ జవాన్లు హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని దండకారణ్యంలో పోలీసు క్యాంపుల ఏర్పాటుతో మావోయిస్టుల కదలికలు కష్టంగా మారటం,మావోయిస్టులలో ఆదిపత్యం,క్రిందిస్ధాయి వారిని సొంత అవసరాలకు వాడుకోవటం వంటి వాటితో విరక్తి చెంది పరివర్తన కార్యక్రమము ద్వారా ఆకర్షితులై తొంగిపోయినట్టు ఒయస్‌డి తెలిపారు.ఈ విధంగా మావోయిస్టులలో పనిచేస్తున్న వారు ఏవరి ద్వారా అయినా లొంగిపోవటానికి రావచ్చని,పరివర్తన కార్యక్రము ద్వారా జనజీవన స్రవంతిలో కలవ టానికి అవకాశం కల్పిస్తామని, ఎవరైనా మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎసిబి వలలో కొండాపురం ఎస్ఐ ఖాజావలి

**కొండాపురం,(నెల్లూరు) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** ఏసిబి వలలో కొండాపురం ఎస్ఐ ఖాజావలి బుధవారం చిక్కుకున్నారు. మండలంలోని ఎర్రబొట్లపల్లి గ్రామానికి చెందిన కుక్కపల్లి చిన్నహజరత్, ఆయన స్నేహితుడు విజయ్‌కుమార్‌లు ఒక కేసు విషయంలో ఎస్ఐ 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో వారు ఏసిబిని ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏసిబి డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఎస్ఐ ఖాజావలిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడారు. మండలంలోని ఎర్రబొట్లపల్లి గ్రామానికి చెందిన కుక్కపల్లి చిన్నహజరత్, అతని స్నేహితుడు విజయ్‌కుమార్‌లపై 2023 జులైలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైందన్నారు. అంతేకాకుండా చిన్నహజరత్ భార్య తన భర్త వేధిస్తున్నాడని 2023 ఆగస్టులో కొండాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. అయితే ఎస్సీ అట్రాసిటీ కేసును డిఎస్పీ విచారించాలని తెలిపారు. ఎస్ఐ ఈ నెల 16వ తేది చిన్నహజరత్, అతని స్నేహితుడు విజయ్‌కుమార్‌లను కలిసి అట్రాసిటీ కేసులో డిఎస్పీకి చెప్పి మీ పేర్లు తీసివేయిస్తానని, అలాగే మీ భార్యతో మాట్లాడి నీపైన పెట్టిన కేసును రాజీ చేస్తానని 30 వేల రూపాయలు డిమాండ్ చేశాడన్నారు.అయితే వారు బ్రతిమలాడటంతో 25 వేల రూపాయలకు అంగీకరించాడన్నారు. దీంతో వారు తమను ఆశ్రయించారన్నారు. ఈ నేపధ్యంలో ఈ రోజు బాధితులు లంచం డబ్బులు ఇచ్చేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐకు చెప్పారన్నారు. ఎస్ఐ కొండాపురంలోని పెట్రోలు బంకులో పనిచేస్తున్న యువతికి ఇవ్వాలని సూచించాడన్నారు. బాధితులు పెట్రోలు బంకు వద్దకు వెళ్లి ఎస్ఐ సూచించిన యువతికి డబ్బులు అందజేశారు. ఈలోగా ఎస్ఐ ఆ యువతికి ఫోన్ చేసి కొందరు వ్యక్తులు వచ్చి డబ్బులు ఇస్తారని తీసుకోవాలని చెప్పాడన్నారు. ఈ క్రమంలో తాము ఎస్ఐతో పాటు ఆ యువతిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. గత కొన్ని నెలలుగా కొండాపురం ఎస్ఐకి సంబంధించిన లక్ష రూపాయల నగదు పెట్రోలు బంకు మేనేజర్ అకౌంట్‌లో జమ అయిందని దానిపై కూడా విచారణ నిర్వహిస్తున్నామని డిఎస్పీ తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా ప్రజలను డబ్బులు అడిగితే 14400కు ఫోన్ చేయాలని కోరారు.


YOGI VEMANA UNIVERSITY : KADAPA
CONVOCATION NOTIFICATION
Help Line Mobile : 9705812613
No.YVU/CE/11th, 12th & 13th Convocation/2024 Dated : 21-02-2024
University is Conducting 11th, 12th & 13th Convocations in the month of April, 2024. Eligible candidates are informed to submit their application online on or before 21st March, 2024. For more details visit : http://convocation.yvuexams.in
Sd/- Registrar

ఉన్నత పదవిని అలంకరించినప్పుడు గర్వపడకండి. అప్పుడు పేదవారికి మీ కంటే తక్కువ స్థాయిలో ఉన్నవారికి అందుబాటులో ఉండండి.

-జరాతృష్ణ

## చరిత్రాత్మక తీర్పు

'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో రిగ్గింగ్ చేసో, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార లాంటి విద్యలు ఎన్నిఅయినా ప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలామంది నేతలు, పార్టీలు వ్యవహరిస్తుండడంతో రాజకీయంలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. రానురాను ఇది పెరిగిపోతుండడంతో రాజకీయ వ్యవస్థ పతనావస్థకు చేరుకుంటున్నది. ఇప్పుడు తాజాగా ఎన్నికల ప్రక్రియలో దుర్మార్గంగా వ్యవహరించి ఫలితాలు తారుమారు చేసిన సంఘటన చండీగఢ్ మున్సిపాలిటీ మేయర్ ఎన్నికల్లో చోటు చేసుకున్నది. ఏ పార్టీకి ఎంతమంది మద్దతు తెలుపుతున్నారో అంతా బహిరంగ రహస్యమే. కానీ మెజార్టీ ఉన్న పార్టీకి వచ్చిన ఓట్లలో కొన్నింటిని చెల్లవని పక్కన పెట్టి తక్కువఓట్లు వచ్చిన పార్టీ నేతను మేయర్‌గా ప్రకటించడం సుప్రీం ధర్మాసనం కల్పించుకొని తప్పును సరిదిద్దడం బహుశా దేశ చరిత్రలోనే మొదటిసారి కావొచ్చు. ఎన్నికల అధికారి హస్తలాఘవంతో చేసిన ఈ దగాను పరాజయం పాలైన పార్టీ దేశ అత్యున్నత న్యాయస్థానం తలుపుతట్టడంతో జోక్యం చేసుకొని ఈ అక్రమానికి అడ్డుకట్ట వేసింది. గత నెల30వ తేదీ చండీగఢ్ మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో పదహారు ఓట్లతో బిజెపి అభ్యర్థి మనోజ్‌శంకర్ విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆప్ అభ్యర్థికి పన్నెండు ఓట్లు మాత్రమే వచ్చినట్లు వివరించారు. ఎనిమిది ఓట్లు చుక్కలు ఉన్న కారణంగా పక్కన పెట్టామని లెక్కల్లోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. దీంతో ఆమ్ ఆద్మీపార్టీ ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో బ్యాలెట్ పత్రాలను, కౌంటింగ్ రోజు నమోదు అయిన సిసిటివీని పరిశీలించిన సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆమ్ ఆద్మీ అభ్యర్థి కుల్దీప్‌ను విజేతగా ప్రకటించింది. ఎన్నికల అధికారి ఎనిమిది ఓట్లపై 'ఎక్స్' అని రాసి వాటిని చెల్లనివిగా పరిగణిస్తూ తీసుకున్న నిర్ణయం సిసిటివీ ఫుటేజ్‌లో స్పష్టంగా నమోదైంది. బ్యాలెట్ పత్రాలను కౌన్సిలర్లే నిర్వీర్యం చేసుకున్నారని, అందుకే తాను వాటిపై 'ఎక్స్' మార్క్ రాసి చెల్లనివిగా లెక్కించానని ఎన్నికల అధికారి సుప్రీంకోర్టుకు సోమవారం తెలిపారు. మంగళవారం ఆ పత్రాలను తెప్పించి పరిశీలించిన ధర్మాసనం ఆ ఓట్లు ఎలా చెల్లలేదో వివరించాలని అధికారిని ధర్మాసనం నిలదీసింది. వాటిపై చిన్న చిన్న చుక్కలు ఉన్నాయని అధికారి తరపున సీనియర్‌న్యాయవాది వాదించారు. అందుకే అవి చెల్లనివిగా అంచనాకు వచ్చారని తెలిపారు. ఈ వాదనతో ధర్మాసనం ఏకీభవించలేదు. ఈ విషయంలో ఎన్నికల అధికారి ఉద్దేశ్యపూర్వకంగా ఎనిమిది ఓట్లను చెల్లనివిగా ప్రకటించారని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇందులో ఆయన రెండు తప్పులు చేశారని, చట్టవిరుద్ధంగా మేయర్ ఎన్నికను తారుమారు చేశారు. రెండోది సుప్రీంకోర్టు ఎదుట తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారని ఇందుకు ఆయన బాధ్యతవహించాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల అధికారి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ఉన్నాయని అభివర్ణించింది. ఎన్నికల ఓట్ల లెక్కింపును సుప్రీం ధర్మాసనం స్వయంగా వీక్షించడం దేశ అత్యున్నత న్యాయస్థానం చరిత్రలో ఇది మొదటిసారి కావొచ్చు. న్యాయస్థానంజోక్యం కలిగించుకోకపోతే అక్రమాలకు పాల్పడిన ఎన్నికల అధికారి చేతివాటంతో తక్కువఓట్లు వచ్చిన అభ్యర్థి మేయర్‌గా ఎన్నికయ్యేవారు. సిసి కెమెరాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా రికార్డు అవుతుందని తెలిసికూడా ఇంతటి అక్రమాలకు బరితెగించిపోయారంటే చట్టం, ఎన్నికలు కమిషన్ అంటే ఎంతటి భయభక్తులున్నాయో చెప్పకనే చెప్తుంది. ఇక్కడేకాదు అనేక చోట్ల జరుగుతున్న ఎన్నికల్లో అక్రమాలకు, అవకతవకలకు అంతేలేకుండాపోతున్నది. రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలోఉంచుకొని గెలుపే లక్ష్యంగా దొంగ ఓట్లను నమోదు చేసే కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ఉన్నతాధికారులతోసహా కిందిస్థాయిలో ఉన్న అనేకమంది ఉద్యోగులపై చర్యలుతీసుకున్నారు. వేలాదిఓట్లు తొలగించారు. అయినా ఈ కార్యక్రమం ఆగడంలేదు. ఎన్నికల కమిషన్ అంటే భయభక్తులు సన్నగిల్లాయి. అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తే అధికారులు ఈ ఘోరాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనేఊపిరి. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేస్తారు. రాష్ట్రాలకు సంబంధించి ప్రత్యేకంగా ఎన్నికల కోసమే కమిషన్ ఉంది. నియమ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. కానీ కొన్ని ప్రాంతాల్లో బడితగలవారిదే బర్రె అన్నట్లు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు కలుషితమైపోతున్నాయి. ఏదోరకంగా అధికారం సంపాదించుకోవాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఈ ఆరాట పోరాటంలో నైతిక విలువలు, నియమ నిబంధనలుపాటించడంలేదు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయమిది. ఇప్పుడు సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయం ప్రజాస్వామ్య వాదుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. ఎన్నికల కమిషన్‌కూడా రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి.



ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు.

గోల్డ్‌స్మిత్



నిరంతరం నేర్చుకుంటూ ఉంటే తప్ప ఉపాధ్యాయుడనే వాడు నిజంగా మరొకరికి విద్య నేర్పలేడు.

ఠాగూర్

## ప్రజావాక్కు



### కొలనూర్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

ఇటీవలకాలంలో దక్షిణమధ్యరైల్వేవారుఖాజీపేట బల్లార్షా, ఖాజీపేట విజయవాడ సెక్షన్‌లో కొన్ని స్టేషన్లలో కొన్ని ప్యాసింజర్ రైళ్లను ఆపుటకు నిర్ణయం తీసుకుని అమలు కూడా చేస్తున్నారు. క్రాసింగ్ స్టేషన్లో మొత్తం ఐదు లైన్లు ఉన్నాయి. ఈ రైళ్లు ఆపడం వలన మూడు మండల కేంద్రాలలోగల దాదాపు 30గ్రామాలకు కేంద్ర బిందువుగాఉండి ప్రజలకు విస్తృతంగా ఉపయోగంగా ఉంటుంది. తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెంపొంది దేశ ఆర్థిక వ్యవస్థ కూడా వృద్ధిచెందుతుంది. కొలనూరు రైల్వే స్టేషన్, స్టేట్‌హైవే నెంబర్1, రాజీవ్ రహదారికి అనుసంధానంగాఉన్న కాల్వశ్రీరాంపూర్ నుండి సుల్తానాబాద్ వరకు గత 30 కిలోమీటర్ల డబుల్ లైన్ల రోడ్డుపై ఉన్నది. ఈరోడ్డుపై ప్రయాణించే ప్రజలు కొలనూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోవడానికి బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలు ఉంటాయి. కానీతక్కువ రవాణావ్యయం కోసంరైళ్లను ఆపాలి.

-దండంరాజు రాంచందర్ రావు, కొలనూర్

### న్యాయస్థానంలో జాప్యాన్ని అరికట్టాలి

ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా ఉమ్మడి కుటుంబాల ఆస్తుల విషయంలో అన్నదమ్ములమధ్య వచ్చే పొరపచ్చలు, ఘర్షణ వాతావరణం, బహిరంగ కొట్లాటలు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ, పరస్పరదాడులుచేసుకుంటూ తమది న్యాయం అంటే తమది న్యాయం అంటూ చివరకు పోలీసు స్టేషన్‌కు, కోర్టుకు వెళ్లడం వంటివి సంభవించడం ఒక సర్వసాధారణవిషయంగా మారిపోవడం ఈసమాజానికి సంబంధించి ఏమాత్రం ఆరోగ్యకరమైన పరిణామంకాదు. ముఖ్యంగా ఈ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎవరికి చెల్లించాల్సిన ఆస్తులు వారికే చెందకుండా అంతా ఆస్తిని తాము ఒక్కరమే అనుభవించాలనే దురాశతో అన్నదమ్ముల ఆస్తులను కూడా దొడ్డిదారిలో కాజేయాలని చూస్తుండటం, నీతిమాలిన చర్య.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### బస్సుల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి రాయచూర్‌కు ఎక్కువబస్సులు నడుపుటకు చర్యలుతీసుకోవాలి. ప్రస్తుతం చాలా తక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయాచూర్ ప్రాంతంలో ఉన్న ప్రజల సత్సంబంధాలు దృష్టిలోఉంచుకొని బస్సులసంఖ్యను అధికంగా పెంచాలి. రాత్రిపూట విజయవాడ నుంచి అధిక బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సైన్యంలో లింగ వివక్ష నిర్ణయాలు

మహిళా ఉద్యోగులకు సంబంధించి సైన్యానికి అనుబంధంగా పనిచేసే మిలటరీ నర్సింగ్ సర్వీసెస్‌లో తీసుకొచ్చిన నిబంధనలులింగవివక్షతను ఎత్తిచూపుతున్నాయి. వివాహం చేసుకున్న మహిళలను ఉద్యోగాలనుంచి తొలగించాలన్నది ఆ నిబంధనల సారాంశం. ఇవి రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు సైన్యం తీర్పుపైఅసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉత్తర్వుల్లో వ్యాఖ్యానించింది. లింగ ప్రధానమైన పక్షపాతాల ప్రాతిపదికన చట్టాలు, నిబంధనలు రూపొందించడం రాజ్యాంగపరంగా యోగ్యం కాదని స్పష్టం చేసింది. మిలటరీ నర్సింగ్ సర్వీసులో ఒక మహిళా ఆఫీసర్ హక్కులను పరిరక్షిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె వివాహం చేసుకుంటోందన్న కారణంగా ఆమెను విధుల నుండి తొలగించారు. ఆమెకు రూ. 60 లక్షల నష్టపరిహారంగా చెల్లించాలని కోర్టు బెంచి ఆదేశించింది. ఆమెను తొలగించడం తప్పు, అక్రమం అని కోర్టు స్పష్టం చేసింది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిపుణుల్ని నియమించాలి

నిత్యం వేలాదిమంది ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నా, ఉచిత వైద్యం అరకొరగానే అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలు చోట్ల అత్యాధునిక వైద్య పరికరాలున్నా, పూర్తి స్థాయిలో వినియోగించడంలేదు. లక్షలు వ్యయం చేసి కొనుగోలు చేసినా, పరికరాలను ఉపయోగించే నిపుణులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్నింటికి నెలలైనా మరమ్మతులు జరగడం లేదు. ఉచితవైద్యం లక్ష్యంనెరవేరటానికి మరమ్మతులు జరిపించాలి. నిపుణుల్ని నియమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### సోషల్ మీడియా కొత్త పుంతలు

ఎంతోమంది సోషల్ మీడియా వేదికగా కొత్తపుంతలు తొక్కుతున్నా టెక్నాలజీని వ్యాపారాభివృద్ధికి, తన టాలెంట్‌ను గుర్తింపు తెచ్చుకోవడానికి సక్రమంగా వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుతున్నారు. కానీఇప్పుడది అసహనపు అంచులు దాటి, క్రూరత్వపు కోరలు చాచి నచ్చని వ్యక్తులను వేధించేందుకు, రాజకీయాల్లోను, సినిమారంగంలోను ఉన్న మహిళలను, పురుషులను అసభ్యపు మాటలతోను, అభ్యంతరకర క్రియేషన్లతోను వ్యక్తిగతంగా ట్రోల్ చేస్తూ పైశాచికానందం పొందేందుకు సాధనంగా మార్చుకున్నారు. శుష్క వాగ్దానాలతో శూన్య హస్తాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# బంధవిముక్తులను చేసిన సుప్రీం తీర్పు

**పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేలకోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్నిలెక్కలు తేలి బయటకు వచ్చిననాడు, ప్రభుత్వాలూ, రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బుదండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోక్వో' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పువల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది.**



రావులపాటి సీతారాంరావు

ఎలక్టొరల్ బాండ్స్‌స్కీం-సుప్రీం కోర్టు ధర్మాసనం కొట్టివేయడంతో కొన్ని విషయాలు కొట్టొచ్చినట్లు బయటపడ్డాయి. ఎలక్టొరల్ బాండ్స్ ప్రవేశపెట్టక మునుపు కార్పొరేట్ సంస్థల విరాళాల మీద నియంత్రణ ఉండేది. ప్రభుత్వాన్ని ప్రభావితం చేయకుండా ఉండేందుకు చట్టంలో ఉంచిన నియంత్రణ ఇది. ఈ బాండ్స్ స్కీమ్ వల్ల కార్పొరేట్ సంస్థల లాభాల్లో ఎంతైనా విరాళంగా ఇవ్వొచ్చు. అంతేగాదు నష్టాలలో ఉన్న సంస్థలు కూడా 'డొనేట్' చేయొచ్చు. ఇది కేవలం షెల్ కంపెనీల ప్రోత్సాహం కోసమే అన్న లొసుగును ఎలక్షన్ కమిషన్ వేలెత్తి చూపింది కూడా! ప్రజాస్వామ్యాన్ని పరిహసించే ఈ స్కీమ్'బ్లాక్ మనీ'ని వెలికి తీయడం కోసం అని చెప్పడం కేవలం పైపై మాటగా మారటమే కాకుండా బ్లాక్‌మనీని మరింత ప్రోత్సాహకరంగా రాజకీయ పార్టీలకు అందించే వెసులుబాటు కల్పించిన వైనాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. విచిత్రకరమైన అంశం ఏమిటంటే ఫైనాన్స్ బిల్లుకు సవరణ ఈ స్కీమ్ కోసం లోక్‌సభ తేవటం! మరే దేశంలోనైనా కరెన్సీగానీ, బాండ్స్‌గానీ ఇష్యూ చేసే అధికారం సెంట్రల్ బ్యాంక్‌లకు మాత్రమే ఉంటుంది. మనదేశంలో ది రిజర్వ్ బ్యాంక్ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం 'ఆర్.బి.ఐ లేక ఆథరైజ్డ్ చేసిన సెంట్రల్ గవర్నమెంటు మాత్రమే డబ్బును బాండ్స్ కలిగిన వారికి ఇవ్వాలి. అయితే గవర్నమెంట్ ఆర్.బి.ఐ యాక్ట్‌ను ఫైనాన్స్ యాక్ట్‌ను ఉపయోగించుకొని సవరించి కొత్తగా ప్రవేశపెట్టిన క్లాజ్ 31(3) ప్రకారం గవర్నమెంట్ ఆథరైజ్ చేసిన ఏ షెడ్యూల్ బ్యాంక్ అయినా ఎలక్టొరల్ బాండ్స్ ఇష్యూ చేయొచ్చు అన్న వెసులుబాటును కలిగించింది. సుప్రీంకోర్టు ఈ సవరణను కూడా కొట్టివేయడం జరిగింది. ఫైనాన్స్ బిల్లులో ఆర్.బి.ఐ యాక్ట్‌ను సవరించడానికి గల కారణం రాజ్యసభలో బిల్లుపాస్ చేయాల్సిన అవసరం లేదు కనుక ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టినప్పుడు అధికారంలో ఉన్నపార్టీకి రాజ్యసభలో మెజార్టీ లేకపోవడంతో ఈ డొంక తిరుగుడు వ్యవహారం అవలంబించడం జరిగింది. అసలు ఫైనాన్స్ బిల్లులో ఇలాంటిది చొప్పించవచ్చా అన్న విషయం విజ్ఞులు కూలంకషంగా చర్చించాల్సిన అగత్యం ఏర్పడింది. అంతేగాదు చాలాచట్టాలు, ఈ బాండ్‌ను ప్రవేశపెట్టడానికి సవరించారు. ఆర్.బి.ఐ యాక్ట్ 1934, రిప్రజెంటేషన్ ఆఫ్ ప్యూపిల్స్ యాక్ట్, 1951, ఇన్‌కంటాక్స్ 1951) కంపెనీ యాక్ట్ 2013 సవరించక తప్పలేదు. సెంట్రల్ ఇన్‌ఫర్‌మేషన్ కమిషన్, రాజకీయ పార్టీలు విరాళాల వ్యవహారంలో పారదర్శకంగా ఉండాలి అన్న రూలింగ్





ఇవ్వడం వల్ల ఈ సవరణలు తప్పనిసరి అయ్యాయి. సి.ఐ.సి రూలింగ్‌ను తప్పించుకోటానికి రాజకీయంగా పారదర్శకతను పక్కకు నెట్టేయక తప్పలేదు. సామాన్య ఓటర్‌కు చట్టాల సవరణలు ఎందుకు చేస్తారో తెలియదు. సవరణలు ఎన్ని నష్టాలు రాజకీయంగా ఓటర్‌కు కలిగిస్తాయో అర్థం కాని పరిస్థితి. నాలుగు సవరణలు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టడానికి చేయాల్సివచ్చింది. లాభం సామాన్యుడికి కలగలేదు. ధనికులను అత్యంత ధనికులుగా మార్చడానికి ఈ సవరణలు వచ్చాయన్నది సుప్రీంకోర్టు తీర్పువల్ల కొంతలో కొంత జనానికి తెలిసింది. క్విడ్‌ప్రోక్వో'కు అసలు అర్థం అవగతమయింది. ఇవ్వేమీ సాంకేతికతను ప్రతిబింబించే అంశాలు కాకపోగా ప్రజాస్వామ్య మూలాలు కదిలించే అంశాలుగా సుప్రీంకోర్టు తీర్పువల్ల తెలిసినట్లయింది. ప్రభుత్వానికి మెజార్టీ ఉంటే ఏ చట్టమైనా చేయొచ్చు. ఏ చట్టన్నయినా సవరించవచ్చు. అమెరికాలో శాసనాలు చేసే సభ్యులు స్వతంత్రంగా పార్టీ పాలసీ ప్రకారం కాకుండా తమ ఇష్టాన్ని ప్రతిబింబించేవిధంగా చట్టసభలో ఓటు చేయొచ్చని చెప్తారు. మనదేశంలో మాత్రం పార్టీలపరంగానే ఓటు చేయక తప్పదు. దీనివల్ల అధికారంలోని పార్టీ, మెజార్టీ నిలుపుకోగలిగితే ఏ బిల్లునయినా ఇష్టానుసారంగా ప్రవేశపెట్టవచ్చు. చట్టంగా మల్చునూవచ్చు. ఎలక్టొరల్ బాండ్స్‌స్కీమ్ విషయంలో పార్లమెంటులో చర్చలు జరిగిన దాఖలాలులేవు. సుప్రీంకోర్టు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను కొట్టివేయడం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటమే. అన్ని సవరణలు (చట్టాలకు చేసినవి)కొట్టేయబడటం ముదావహం! రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 19,14 సమాచార హక్కునూ, అందరూ సమానులే అన్న ఫండమెంటల్ రైట్స్‌ను గుర్తించేవి. ఈ హక్కులను ఎవరూ ఉల్లంఘించకూడదు. సుప్రీంకోర్టు బాండ్స్‌ను ఎక్స్‌ఛేంజ్ చేసే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఎలక్టొరల్ బాండ్స్‌ను ఇష్యూ చేయవద్దని ఆదేశించింది. అంతేకాదు అన్ని వివరాలు ఎస్.బి.ఐ ఎలక్షన్ కమిషన్‌కు మార్చి (2024) 6వ తేదీకల్లా సమర్పించాలి. రెండు వారాల్లో ఎలక్షన్ కమిషన్ తమ వెబ్‌సైట్ ద్వారా ఈ వివరాలు అందరికీ తెలియచేయాలని కూడా నిర్దేశించింది. నిజానికి సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యాన్ని తమ చర్యల ద్వారా రక్షించినట్లయింది. పార్లమెంట్ పాస్ చేసే చట్టాలపై జ్యుడిషియల్ రివ్యూఎంత అవసరమో చెప్పకనే చెప్పినట్లయింది. నిరంతరం జాగ్రత్తగా ఉంటేనే ప్రజాస్వామ్యం పదికాలాలపాటు మనగలుగుతుంది. ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీల అవసరం ఎంతైనాఉంది. కానీ ఈ పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేల కోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్ని లెక్కలు తేలి బయటకు వచ్చిన నాడు, ప్రభుత్వాలూ, రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బుదండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోక్వో' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పు వల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది. ●

# రాజకీయ ప్రయోజనమా! బిసిల సంక్షేమమా?

**చిలగాని జనార్ధన్**

బీసి గణనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అన్ని పార్టీలు మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఇక్కడి వరకు బాగానే ఉన్నా సుమారు 60 శాతం జనాభా ఉన్న బిసిలకు జనాభా గణన ఆధారంగా ఏ మేరకు మేలు చేస్తారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గణన పూర్తి కాలపరిమితి లేదు. ఇది పూర్తయి నివేదిక ప్రభుత్వానికి అందే వరకు సంవత్సరాలు పట్టే అవకాశాలున్నాయి. అప్పటి వరకు అణగారిన వర్గాలకు ఏ మేరకు లబ్ధి చేకూర్చుతారనేది ప్రశ్నార్థకం. బిసి సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ద్వారా చేపట్టే సంక్షేమాలపై స్పష్టత లేదు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు బిసిల జపం చేస్తున్నారు. బిసిల సంక్షేమం, గణనపై దేశవ్యాప్త చర్చ జరుగుతోంది. బీహార్ ప్రభుత్వం బిసి గణన కూడా చేపట్టింది. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఈ అంశానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత బిసి కులగణనను ప్రధానాస్త్రంగా ప్రచారం చేస్తున్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సర్వే చేయడం వరకు బాగానే ఉన్నా, తద్వారా చేపట్టబోయే సంక్షేమాలు, ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ఏమేరకు చర్యలు తీసుకుంటారనే దానిపై చర్చ జరగాల్సి ఉంది. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీని పర్యవసానం ప్రజల జీవన స్థితిగతులు, ప్రమాణాలపై పడుతోంది. దేశంలో ఆర్థిక, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని వాటి ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు రూపొందించి అమలు చేయాల్సి ఉంది. కాని దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు, పార్టీలు, ఓట్లు, సీట్ల కోసం ఎత్తులు పై ఎత్తులు వేయడం, ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రాధాన్యతిస్తున్నాయి. ఇవి పార్టీలను అధికారంలోకి తీసుకురావచ్చు. కాని దీర్ఘకాలిక ప్రయోజనాలను ఎప్పుడూ నెరవేర్చలేవనేది సత్యం. భారతదేశంలో ప్రధాన జనాభా పెరుగుదల, ఆకలి సమస్య సవాల్‌గా మారింది. ఎప్పుడో 2011లో చేసిన జనాభా లెక్కలనే ఇప్పటికీ అనేక శాఖలు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. 2023 ఏప్రిల్‌లో భారతదేశం చైనాను అధిగమించి 142 కోట్లతో ప్రపంచంలోనే జనాభా అత్యధికంగా కలిగిన దేశంగా అవతరించినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించినప్పటికీ కచ్చితమైన లెక్కలేవీ లేవు. చైనా కంటే రెండు కోట్లు అధిక జనాభా ఉన్నట్లు అంచనా వేసినప్పటికీ అది కేవలం ఊహాజనితమే తప్ప గణన ద్వారా తేల్చలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత జనాభా గణన చేస్తామని 2023 సెప్టెంబర్‌లో హోంమంత్రి ప్రకటించినప్పటికీ 2024 ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్లో జనాభా లెక్కల కోసం పరిమిత కేటాయింపులే చేసింది. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల సంవత్సరంలో జనగణన అసాధ్యమన్న రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా





అధికారిక ప్రకటన కూడా జనాభా లెక్కలు వాయిదా పడే ప్రమాదాన్ని తెలియచేస్తుంది. సంక్లిష్ట పరిస్థితులలో అమెరికా, రష్యా, యూకే, చైనా, బ్రెజిల్, బంగ్లాదేశ్ వంటి అనేక దేశాలు జనాభా లెక్కలను పూర్తిచేసి తమ ప్రాధాన్యతలను తెలిపినా, భారతదేశంలో ఆవైపుగా ప్రభుత్వం ఆలోచించకపోవడం సామాన్య అట్టడుగు పేద వర్గాల ప్రయోజనాలను తుంగలో తొక్కడమే అవుతుంది. దేశ సమగ్రాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్, పేదరికం, విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి, తదితర ప్రధాన అంశాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదనేది స్పష్టమవుతోంది. 2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం చేస్తుంది. ఆకలి సూచిలో ప్రపంచంలోని 125 దేశాల్లో మన ఇండియా 111వ స్థానంలో నిలువడం ఇందుకు నిదర్శనం. ఐదేళ్లలోపు పిల్లల్లో పౌష్టికాహార లోపం మరణాలు, ఎదుగుదల లోపాలను ఈ సర్వే స్పష్టం చేస్తుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక దేశాల కంటే మనదేశంలో అధ్వాన్నంగా ఉందనేది దీనివల్ల స్పష్టం అవుతుంది. ఈ నివేదిక వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో సీరియస్‌నెస్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో జనాభా వృద్ధి వేగం, జనన మరణాల రేటు, వలసల పరిస్థితి. ఆదాయ స్థితిగతులు మదింపు చేసి ఎదురై సవాళ్లను అధిగమించడానికి తగిన సూచనలు చేయడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమిస్తామని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేసినా, ఆ దిశగా చర్యలు తీసుకునే అవకాశాలు కనబడడం లేదు. పదేళ్లకోసారి చేపట్టాల్సిన జనాభా గణన చేపట్టకపోవడం అందులోనూ ఆర్థిక, సామాజిక అసమానతల తొలగింపునకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల దేశంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. 2011 నాటి లెక్కల ప్రకారమే సుమారు 10 కోట్ల మందికి రేషన్ కార్డులు లేవనేది విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పదమూడేళ్ల కాలంలో 30 కోట్లకు పైగా సబ్సిడీ బియ్యం లాంటివి పొందే కార్డులు లేకపోవడం వల్ల పేదలు ఆకలితో అల్లాడుతున్నట్లు దీని ద్వారా స్పష్టమవుతుంది. దీనిపై ప్రధాన మంత్రి నీతి అయోగ్‌లో పలు అంశాలు ప్రస్తావించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా గత తొమ్మిదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుండి విముక్తి చేసినట్లు చేసిన ప్రకటనను అనేక సంస్థలు అధ్యయనాలు మేధావులు తప్పుపడుతున్నారు. ఈ విషయాన్ని వెల్లడించిన ప్రధాన మంత్రి ప్రస్తుత జనాభా అందులో పేదరికంలో ఉన్నవారు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం. జిఎస్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరిగింది. అప్పులు సైతం ఈ పదేళ్లలో మూడింతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో పేదరికం తగ్గాల్సి ఉండగా భారీగా పెరగడం, ఆకలి చావులు పెరగడంపై అటు ప్రభుత్వాలు, ఇటు మేధావి వర్గం దృష్టిపెట్టి నివారణ కృషి చేయాలి. ఈ అంశాలపై మీడియా కూడా ఎక్కువగా ఫోకస్ పెడితే కొంత వరకైనా ఉపయోగకరంగా ఉంటుంది. ●

# రష్యాలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**

రష్యా, చైనా మొదలైన కమ్యూనిస్టు దేశాలలో ఏమి జరుగుతుందో బయట ప్రపంచానికి అక్కడ సమాచారం తెలియదు. ఆ ఇనుప తెరలను చీల్చుకొని నిజాలు వెలుగు చూడవు. వారు తమంతట తాము ప్రెస్‌మీట్ పెట్టి వారికి సంబంధించిన సమాచారం అందిస్తే తప్ప అక్కడి చిదంబర రహస్యం ఎవరికీ తెలిసే అవకాశం లేదు. స్టాలిన్, మావో కాలం నుండి ఇప్పటివరకు చైనాలో, రష్యాలో ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయో ఇప్పటివరకు నరమానవుడికి స్పష్టంగా తెలియదు. గోప్యత ఆదేశాల నైజం. అయితే ఈ సమాచారం ప్రపంచానికి ఎలా తెలుస్తుంది అంటే ఇప్పటికీ పాశ్చాత్యదేశాల నుండి అని చెప్పకతప్పదు. ముఖ్యంగా అమెరికా వార్తా సంస్థలు తమకు ఉన్న శాటిలైట్ శాస్త్ర సాంకేతిక వ్యవస్థ సహాయంతో సమాచారం సేకరించి ఈ వార్తలను ప్రపంచానికి తనదైన రీతిలో వండి వడ్డిస్తాయి. ఈ వార్తలలో నిజాయితీ ఎంతో ఎవరూ నిర్ణయించలేదు. ఇప్పుడు రష్యాలో అలెక్సీ నవాల్నీ మరణవార్త సంచలనం సృష్టిస్తున్నది. ఇటీవల కాలంలో రష్యాలో రాజకీయ ప్రత్యర్థులు అనుమానాస్పద పరిస్థితిలో మరణిస్తున్నారు. నిజానికి ఇదేమీ కొత్తవార్త కాదు. గతంలో అనేక మంది రష్యా ప్రభుత్వాన్ని వ్యతిరేకించి వారు అంతు తెలియని మరణాల పాలయ్యారు. ఇప్పుడు తాజాగా అలెక్సీ నవాల్నీ ఆకస్మిక మరణం ఆ కోవలోకే చేరింది. అలెక్నీ నవాల్నీ యథాప్రకారం ఉదయం వాకింగ్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని ఆయన తిరిగి లేవలేదని రష్యా జైలు అధికారులు అంటున్నారు. గత మూడేళ్లుగా ఆయన రష్యాలో ఐకే-త్రీ లేదా 'పోలార్ వల్ఫ్'అనే జైలులో రాజకీయ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నారు. అంతేకాకుండా గత మూడు వందల రోజులుగా ఆయన సాలిటరీ సెల్‌లో ఏకాంత నిర్బంధంలో ఉన్నారు. అతనిని బయట వ్యక్తులు ఎవరూ కలుసుకోలేరు. దుర్భర ఒంటరితనం ఆవరించి ఉంటుంది. తన బాధలు, భావాలు పంచుకోవడానికి పరిసరాలలో ఎవరూ ఉండరు. ఒంటరి తనం భయంకరమైన నిశబ్దం అక్కడ తాండవం ఆడుతూ ఉంటుంది. అలాంటి పరిసరాలలో ఎవరో ఒక్కరో ఇద్దరో మానసిక స్థైర్యం కలవారు తప్ప ఇతరులకు ఆనరకం అనుభవించడం సాధ్యం కాదు. తనలో తాను మాట్లాడుకుంటూ పిచ్చివాడు కావల్సిందే. అయితే మరణానికి ఒక రోజు ముందు అలెక్సీ నవాల్నీ ఆయన ఒక కోర్టు వీడియోలో సంపూర్ణ ఆరోగ్యంతో ఉత్సాహంగా కనిపించడాని విషయం బయటకు పొక్కింది. ఈ నేపథ్యంలో అలెక్సీనవాల్నీ హఠాన్మరణం వార్త



సంచలనం సృష్టించింది. దానితోపాటు అనేక అనుమానాలకు ఆస్కారం కలిగింది. ఆయన తలపై, చాతిపై బలమైన గాయాలు ఉన్నట్టు ధృవీకృతం కాని అనాధికార వార్త ఒకటి బయటకొచ్చింది. అది ఎంతవరకు నిజమో తెలియదు. ఆకస్మికంగా ఆరోగ్యం దిగజారిందా? లేక హఠాత్తుగా గుండెపోటు వచ్చిందా? లేక మరి ఏదైనా ఇతర సంఘటనలు కారణమా? ఆయన ప్రాణాలు ఎలాపోయాయో ఇప్పటికిప్పుడు నిజానిజాలు వెలువడకపోవచ్చు. తనను చంపాలని రష్యా ప్రభుత్వం చూస్తున్నట్టు అలెక్సీ నవాల్నీ మొదటి నుంచి చెబుతూనే ఉన్న వార్త ప్రచారంలో ఉంది. రష్యాలో జరుగుతున్న ప్రజా అణచివేతను ప్రతిఘటించినందుకు నవాల్నీ తన ప్రాణాలతో మూల్యం చెల్లించారని పాశ్చాత్య దేశాలు కోడై కూస్తున్నాయి. గత దశాబ్దకాలంగా నవాల్నీ రష్యా ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ఎండగడుతూనే ఉన్నాడు. నవాల్నీ ఆకస్మిక అనుమానాస్పద మరణాలపై 'క్రేమ్లిన్' మౌనం వహించింది. దాని మౌనాన్ని చూస్తుంటే ఇందులో తనకు ఎలాంటి సంబంధాలు లేవని ప్రకటించి, చేతులు దులిపేసుకునే తంతు కనపడుతుంది. అలెక్సీనవాల్నీ రష్యా రాజకీయాల్లోకి కొత్తగా రంగప్రవేశం చేసినప్పుడు ఆయనకు ఎంతో అద్భుతమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అందరూ భావించారు. ఆయన ఏదో ఒకరోజున రష్యాతో ప్రజాస్వామిక పునరుద్ధరణ చేస్తాడని ఆశించారు. అలెక్సీనవాల్నీ దక్షిణాఫ్రికా మాజీఅధ్యక్షుడు నెల్సన్ మండేలా తరహాలో రష్యాలో మహానాయకుడు అవుతాడనిఅంతా అనుకున్నారు. అయితే 2008 నుండి ఆయన రష్యాలో రాజకీయ విషయాలకన్నా పుతిన్ అవినీతి అంతానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. పుతిన్ ప్రభుత్వ కార్పొరేషన్ల నుంచి కోట్లు కొల్లగొట్టే అధికారుల అవినీతిని ఆయన బహిర్గతం చేశాడు. 'పార్టీ ఆఫ్ గ్రూప్ అండ్ థీవ్స్' అంటే మోసగాళ్లతో కూడిన దొంగల పార్టీ అని ఆయన పుతిన్ ప్రభుత్వాన్ని సూటిగా, ఘాటుగా దుయ్యబట్టేవారు. అది ఇప్పుడు హంతకుల పార్టీగా కూడా పరిణామం చెందింది. అని అక్కడి జనం చెప్పుకుంటున్నారు. ఇప్పుడు రష్యాలో అధ్యక్ష ఎన్నికలు మరో నెల రోజుల్లో జరగనున్నాయి. ఈ తరుణంలో నవాల్నీ చనిపోవడం ఈ ఎన్నికల్లో పుతిన్ గెలిచి మరోఆరేళ్లపాటు రష్యాపై తన పట్టును నిలుపుకోవాలని పుతిన్ భావిస్తున్నారు. అధికారం ఒక వ్యక్తి చేతుల్లో కేంద్రీకృతమై ఉండడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, దానిని భగ్నం చేయాలని నవాల్నీ తరచూ ఉంటూ ఉండేవారు. రష్యాలో పుతిన్ నియంతృత్వాన్ని అడ్డుకోవాలి అంటే పార్లమెంటరీ రిపబ్లిక్ ఏర్పాటు ఒక్కటే శరణ్యమని ఆయన చెప్పేవారు. ప్రజల మాటే అంతిమం కావాలని వాదించిన నవాల్నీ అనుమానాస్పద స్థితిలో ఇలా మరణించటం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదు. రష్యాకు ఆయన గొప్ప విషాదాన్ని మిగిల్చిపోయాడు. ఆయనను ఆకస్మిక మరణం రష్యా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమానికి తీవ్ర విఘాతమేనని చెప్పాలి. ●

# నవాజ్, బెనజిర్ పార్టీ ఫిఫ్టీఫిఫ్టీ!



## • పాక్‌లో అధికారం చెరిసగం పంచుకోవాలని ఆ రెండు పార్టీలు నిర్ణయం • రాజకీయ అనిశ్చితికి తెర!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 21:** తీవ్ర రాజకీయ, ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడి రెండు వారాలు గడచినా కొత్త ప్రభుత్వ ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్(పిఎంఎల్-ఎన్), బెనజిర్‌కు చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి)లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయి. పిఎంఎల్-ఎన్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ మళ్లీ ప్రధాని పదవిని చేపట్టనున్నట్లు పిపిపి అధ్యక్షుడు బిలావల్ భుట్టో ప్రకటించారు. మంగళవారం అర్ధరాత్రి షరీఫ్, బిలావల్ భుట్టోలు అత్యవసరంగా సమావేశమై సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఒప్పందం ప్రకారం ప్రధానిగా షెహబాజ్ షరీఫ్, బిలావల్ భుట్టో తండ్రి ఆసిఫ్ జర్దారీ పాక్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించారు. దేశంలో ఉన్న అంతర్గత సమస్యలను కలిసికట్టుగా ఎదుర్కొంటామని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమకు తగిన సంఖ్యాబలం ఉందని బిలావల్ ప్రకటించారు. దీంతో రెండు వారాలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు త్వరలో తెరపడనుంది. ఫిబ్రవరి 29లోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటై పార్లమెంట్ సమావేశం కావాల్సి ఉందని ఆపద్ధర్మ ప్రభుత్వంలోని సమాచార మంత్రి ముర్తాజా సొలంజి తెలిపారు. ఫిబ్రవరి 8న జరిగిన పాకిస్థాన్ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు అత్యధికంగా 101 స్థానాల్లో విజయం సాధించారు. మొత్తం 265 స్థానాలున్న పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు సాధారణ మెజార్టీ 133. దీంతో 75 సీట్లు సాధించిన పిఎంఎల్-ఎన్, 54 స్థానాల్లో నెగ్గిన పిపిపిలు, 17 సీట్లు గెలిచిన ఎంక్యూఎం-పి సహా చిన్న చితకా పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఇరు పార్టీల మధ్య పలుసార్లు చర్చలు ఫలించడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పిఎంఎల్ఎన్, పిపిపి ప్రకటించాయి. కాగా ఈ పరిణామాలపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ-ఇన్సాఫ్ మద్దతుదారులు ఎలా స్పందిస్తారనేది ఉత్కంఠగా మారింది. ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలపై ఇప్పటికే పిటిఐ మద్దతుదారులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. అవినీతి సహా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఆయన్ను ఎన్నికల్లో పోటీ చేయకుండా పాక్ ఎన్నికల కమిషన్ నిషేధించింది. అలాగే ఆయన పార్టీ పిటిఐ గుర్తు అయిన బ్యాట్‌ను కూడా రద్దు చేయడంతో స్వతంత్రులుగా పోటీచేయాల్సి వచ్చింది. పాక్‌లో ఏర్పడే కొత్త ప్రభుత్వానికి కఠినసవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. ఆసియాలో అత్యంత వేగవంతమైన ద్రవ్యోల్బణంతో కొట్టుమిట్టాడుతున్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టాలి. అంతర్జాతీయ ద్రవ్య నిధితో కొత్త రుణం కోసం చర్చలు జరపాలి. షరీఫ్ ప్రధాని అయితే తన మొదటి ప్రాధాన్యతలలో ఇది ఒకటని చెప్పారు. కాగా దేశంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడుతుందని తాను ముందుగానే భావించినట్లు బిలావల్ భుట్టో చెప్పారు. దేశాన్ని ఏ ఒక్క పార్టీ కూడా నడపలేదని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నదే ప్రజల సందేశమని ఆయన వ్యాఖ్యానించారు.



### కాంగ్రెస్ ఖాతా నుంచి రూ.65 కోట్ల బకాయిల రికవరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కాంగ్రెస్ ఖాతా నుంచి ఆదాయ పన్ను శాఖ రూ.65 కోట్ల బకాయిలను రికవరీ చేసింది. ఆదాయపన్ను శాఖకు కాంగ్రెస్ రూ.115 కోట్ల పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఐటి శాఖ రూ.65 కోట్లు రికవరీ చేసింది. కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతా నుంచి ఈ నిధులను ఐటి శాఖ రికవరీ చేసింది. రూ.65 కోట్ల రికవరీని సవాల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇన్‌కంటాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి రికవరీకి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసింది. బెంచ్ ముందుకు విచారణ ఫలితం కోసం వేచిచూడకుండానే బ్యాంకుల వద్ద కాంగ్రెస్ ఖాతాల్లో ఉన్న డబ్బుల్లో కొంత ఐటి శాఖ బకాయిల కింద రికవరీ చేసిందని ఫిర్యాదులో పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన స్టే దరఖాస్తు వ్యవహారం తేలేవరకు ఆదాయ పన్ను శాఖ చర్యలను నిలువరించాలని కోరింది. ఈ వ్యవహారంపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు యధాతథస్థితి కొనసాగుతుందని ట్రిబ్యునల్ ఆదేశించింది.

### భారత్ -చైనా మధ్య కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వాస్తవధీన రేఖ వెంట సహా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కొనసాగించేందుకు భారత్,చైనా అంగీకరించాయి. ఈ వారంలో జరిగిన అత్యుత్తమ స్థాయి సైనిక చర్చల్లో ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది.అయితే, మూడేన్నరేళ్లుగా కొనసాగుతున్న వివాద పరిష్కారంపై స్పష్టమైన ముగింపును కనుగొనలేకపోయారు. భారత్-చైనా మధ్య21వ కార్ప్స్ కమాండర్‌స్థాయి చర్చలు ఈ నెల 13న చుషల్-మోల్డో బోర్డర్‌లో మీటింగ్ పాయింట్‌లో జరిగినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది.సరిహద్దు ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైన్యాలను ఉపసంహరించుకోవడంపై గతపర్యటనల్లో జరిగిచర్చలు భారత్-చైనా మధ్య సరిహద్దు శాంతికి ముఖ్యమైన ప్రాతిపదిక అని మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. చర్చల సందర్భంగా ఇరు దేశాలు తమ అభిప్రాయలను పరస్పరం స్నేహపూర్వకంగా ముందుంచాయని తెలిపింది.మధ్యంతర కాలంలో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కాపాడేందుకు ఇరు పక్షాలు కట్టుబడి ఉన్నాయని మంత్రిత్వశాఖ పేర్కొంది.

### దేశంలో కరోనా తాజాకేసులు-161

#### మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 161 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,28,429కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,075 మంది కోలుకోగా 879 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,475కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,831కి చేరగా, 80,27,006మంది వరకు కోలుకున్నారు.

## యుద్ధం ఆగినా.. 8వేల మరణాలు!



**గాజా,ఫిబ్రవరి 21:** వేల సంఖ్యలో గాజా ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోంది. ఒకవైపు యుద్ధం చేస్తోన్న గాయాలు.. మరోవైపు వ్యాధుల విజృంభణతో మృతుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో గాజాలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సామన్యుల బతుకు ఛిద్రమవుతోంది. ఇప్పటి కిప్పుడు యుద్ధం ఆపినా .. రానున్న ఆరు నెల్లల్లో సుమారు 8 వేల మంది మృతిచెందే అవకాశం ఉంది. ఈ మేరకు అమెరికా, లండన్‌లకు చెందిన నిపుణులు రూపొందించిన నివేదిక పేర్కొంది.లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్, జాన్స్ హాప్కిన్స్ సెంటర్ ఫర్ హ్యూమేనిటేరియన్ హెల్త్‌కు చెందిన నిపుణుల ఈ గణాంకాలు వెల్లడించారు.ఈ యుద్ధం కారణంగా 2.3 మిలియన్ల గాజాజనాభాలో 85శాతం మంది తాముంటున్న ఇళ్లను వదిలేసి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. కిక్కిరిసిన షెల్టర్లలో ప్రజలను పోషకాహార లోపం వెంటాడుతోంది. అతిసారం కేసులు పెరుగుతున్నాయి.

ఈ సమయంలో వైద్యవ్యవస్థ పటిష్ఠంగా ఉండటంతో ఇజ్రాయెల్‌లో ఇలాంటి పరిస్థితులు ఉండవని పేర్కొన్నారు.రెండు వర్గాల మధ్యఘర్షణ ఉధృతమైతే గాయాలు మరిన్ని మరణాలకు దారితీస్తాయని ఆ నివేదిక వెల్లడించింది. ఆగస్టునాటికి 85,570 మంది మృతిచెందచ్చని, వారిలో తీవ్ర గాయాలవల్లే 68,650మంది ప్రాణాలు కోల్పోతారని తెలిపింది. కాల్పుల విరమణ ప్రకటించిన నప్పటికి 11 వేల మంది ప్రాణాలు పోతాయని అంచనావేసింది గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రదాడి జరిపింది.అందు ప్రతిగా గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్నభీకర దాడుల్లో 29వేలమందికి పైగా ఆసువులు బాసారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది.

## పుణేలో రూ. 2,200 కోట్ల మాదకద్రవ్యాలు పట్టివేత

### ఐదుగురు నిందితుల అరెస్టు



**పుణే ఫిబ్రవరి 21:** మహారాష్ట్ర, ఢిల్లీలో భారీ ఎత్తున మ్యావ్ మ్యావ్ (మెఫెడ్రిన్) అనే మాదక ద్రవ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. పుణె నగరం నుంచి 75 కిలోమీటర్ల దూరంలోని షోలాపూర్ వద్ద కుర్‌కుంభ సమీపంలోని ఓ ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లో 700 కేజీల డ్రగ్‌ను సీజ్ చేశారు. మరోవైపు ఢిల్లీలోని హౌజా ఖాస్ ఏరియాలో దాడులు నిర్వహించి 400 కేజీలను పట్టుకొన్నారు. ఈ మొత్తం మార్కెట్ విలువ ఏకంగా రూ.2,200 కోట్లుగా అంచనా వేశారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై అదనపు పోలీస్ కమిషనర్ శైలేష్ బాల్కవాడే మాట్లాడుతూ, 'మేము ఆ ఫార్మా ప్లాంట్ ఓనర్‌ను అరెస్టు చేశాం. భీంబీ అలియస్ అనిల్ పరశురాం, కెమికల్ ఇంజినీర్ యువరాజ్ బబన్ భుజ్‌భాయ్‌నవ దీంతో సంబంధం ఉంది' అని పేర్కొన్నారు. తమ బృందం ఢిల్లీ వెళ్లి స్థానిక పోలీసుల సాయంతో అక్కడ దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ రాకెట్‌లో కొందరు విదేశీయులు, విదేశాల్లోని భారతీయుల హస్తం కూడా ఉన్నట్లు తాము గుర్తించామని పోలీసు కమిషనర్ చెప్పారు. డ్రగ్స్‌ను ప్యాక్ చేయడానికి నిందితులు ఉప్పు గోదాములను వినియోగించినట్లు పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ యజమాని, ఈ డ్రగ్ మాఫియా మాస్టర్‌మైండ్ మధ్య సంబంధాలు ఎలా మొదలయ్యాయో గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మెఫెడ్రిన్ తయారీ, విక్రయంపై పూర్తిస్థాయిలో నిషేధం ఉంది. దీనిని ఉల్లంఘిస్తే ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేయవచ్చు. ప్రస్తుతం స్వాధీనం చేసుకొన్న మాదక ద్రవ్యాన్ని కుర్‌కుంభ నుంచి ఢిల్లీలోని స్టోరేజీ పాయింట్లకు తరలించి భద్రపరుస్తున్నారు. తాజా దాడుల్లో వీటి సరఫరా దారులను కూడా అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.3.58 కోట్లు విలువైన మెఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. గతేడాది ముంబైలో ఒక కర్మాగారంపై దాడి చేసి రూ.1400 కోట్లు విలువైన మాదక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.


## నేడు భూమిపై కూలనున్న ఐరోపా ఉపగ్రహం

**బ్రసెల్స్,ఫిబ్రవరి 21:** ఐరోపాకు చెందిన భారీఉపగ్రహం నేడు భూ వాతావరణంలోకి ప్రవేశించనుంది.యూరోపియన్ స్పెస్ ఏజెన్సీకి చెందిన ఓ ఉపగ్రహం నేడు భూమిపై కూలిపోనుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దాదాపు రెండు టన్నుల బరువున్న ఈ ఆర్ఎస్-2 కక్ష్య నుంచి జారిపోయి భూ వాతావరణానికి సమీపంలో చేరింది. దీనిని 1995లో భూమిని పరిశీలించేందుకు ప్రయోగించారు. 2011లో దీని కాలపరిమితి తీరింది. ఇది నేడు వాతావరణంలోకి ప్రవేశించనుంది. వేగం కారణంగా తలెత్తె ఘర్షణలకు మార్గ మధ్యలోనే చాలా వరకు కాలిపోయిన కొన్ని విడిభాగాలు భూమిపై పడే అవకాశముందని అంచనా వేశారు. నివాస ప్రదేశాలపై ఇవి పడే అవకాశాలు తక్కువ ఉన్నట్లు చెబుతున్నారు. చాలా వరకు శకలాలు సముద్రంలోనే పడతాయి. అంచనా వేస్తున్నారు.'భూ వాతావరణంలోకి చేరే ఈ ఉపగ్రహంలో ఎటువంటి రేడియోధార్మిక, విషపూరిత పదార్థాలు లేవు' అని ఐరోపా స్పేస్ ఏజెన్సీకి చెందిన ఎర్త్ అబ్జర్వేషన్ గ్రౌండ్ సెగ్మెంట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. 1990లో ప్రయోగించిన రెండు అత్యంత కీలకమైన ఉపగ్రహాల్లో ఇది కూడా ఒకటి. వీటిని ఐరోపా భూ పరిశీలనలో గ్రౌండ్ ఫాదర్స్‌గా అభివర్ణిస్తున్నారు.

ఇఆర్ఎస్-2 ఓజోన్‌పొర పని తీరును అంచనా వేసేందుకు కూడా వినియోగించారు. తొలుత దీనిని 780 కిలోమీటర్ల ఎత్తుకు చేర్చగా 2011లో తుది ఇంధనం మండించే నాటికి ఇది 570కిలో మీటర్ల ఎత్తుకు చేరింది. మరో 15 ఏళ్ల తర్వాత భూమిపై పడుతుందని అప్పట్లోనే అంచనా వేశారు. అంతర్గత ఫ్యానల్స్,లోహపు విడిభాగాలు, ఇంధన, ప్రెజర్ టాంకులు వంటివి భూమిపై పడే అవకాశాలున్నాయి.

## సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది

# ఫాలీ నారిమన్ కన్నుమూత



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ప్రముఖ న్యాయ నిపుణుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలీ నారీమన్ (95) కన్నుమూశారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. బాంబే హైకోర్టులో న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన నారీమన్, సుప్రీంకోర్టు న్యాయవాదిగా నియమితులు కావడంతో ఢిల్లీ వెళ్లారు. 1972లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా నియమించింది. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించడాన్ని నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన కుమారుల్లో ఒకరైన జస్టిస్ రోహింటన్ నారీమన్ సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా పని చేశారు. 2011 నుంచి 2013 వరకు ఆయన కూడా సొలిసిటర్ జనరల్‌గా విధులు నిర్వర్తించారు. 1991 నుంచి 2010 వరకు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు ఫాలీ నారీమన్ అధ్యక్షుడిగా పనిచేశారు. 1991లో పద్మభూషణ్, 2007లో పద్మవిభూ షణ్ పురస్కారాలు అందుకున్నారు. 1999నుంచి 2005వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు.

తాను రాసిన బిఫోర్ మెమరీ ఫేడ్స్ ఆటోబయోగ్రఫీలో ' సెక్యులర్ దేశంలో జీవించాను..మంచి పేరు తెచ్చుకున్నాను.. దేవుడు దయ చూపితే సెక్యులర్ భారత్‌లో తుదిశ్వాస విడుస్తా'...అని సగర్వంగా ప్రకటించారు. మైలురాయి అనదగ్గ కేసులను ఆయన వాదించారు. శంకరి ప్రసాద్ దియో వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ఐటి గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ , మినర్వా మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, టిఎంఎ పాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక..అయితే, ఆయన జీవితంలో వాదించిన కేసుల్లో భోపాల్ గ్యాస్ విషాదం కూడా ఒకటి..ఈ విషాదానికి యూని యన్ కార్బైడ్ కార్పోరేషన్‌దే బాధ్యత... ఈ కేసులో యాజమాన్యం తరపున వాదించడం తాను చేసిన పెద్ద తప్పిదంగా ఆయన అంగీకరిం చడం విశేషం. అంతేగాక గొప్ప మానవతావాది కూడా...నర్మదా ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా గుజరాత్ ప్రభుత్వం తరపున వాదించేందుకు నిరాకరించారు. బాధితులకు న్యాయం చేయాలని ఆనాడు గుజరాత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి తనలోని మానవతావాదాన్ని చాటుకున్నారు. ఒక తరం ముగిసిందంటూ నారీమన్ మృతిపై కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వంటి న్యాయ నిపుణులు సంతాపం ప్రకటించారు.



బుధవారం రాష్ట్రపతి భవన్‌వద్ద గ్రీస్ ప్రధానికిరియాకోస్ మిట్సోటకిస్ దంపతులకు స్వాగతం పలుకుతున్న ప్రధాని మోడీ

## ప్రధాని మోడీ ప్రపంచానికి నిజమైన స్నేహితుడు

### గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్

### ఉభయ దేశాలమధ్య పలు ద్వైపాక్షిక ఒప్పందాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ దూరదృష్టి కల్గిన నాయకుడని, ప్రంచానికి నిజమైన స్నేహితుడని గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ కొనియాడారు. భారత ప్రధాని మోడీపై ఆయన బుధవారం ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోడీ నాయకత్వాన్ని కీర్తించారు. భారత గ్రీస్ సంబంధాలు ద్వైపాక్షిక సంబంధాలకు అతీతమైనవని అభిప్రాయపడ్డారు. బుధవారం గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఆయన అధికారుల బృందంతో కలిసి భారత పర్యటనలో పాల్గొంటున్నారు. రాష్ట్రపతి భవన్‌లో గౌరవ వందనం స్వీకరించారు. 15 ఏళ్ల తర్వాత తొలి సారిగా గ్రీస్ ప్రధాని భారత్‌లో పర్యటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కిరియాకోస్ మిట్సోటకిస్‌తోపాటు ఆయన సతీమణి మరియా ఇవా విర్జీనియా ఈ పర్యటనలో ఉన్నారు. వారికి రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రీస్ ప్రధాని మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం భారత ప్రధాని మోడీ గ్రీస్ పర్యటనకు వచ్చారని చెప్పారు. ఇందుకు ప్రతిఫలంగా తాను వచ్చానని, ఇది ఎంతో సంతోషకరమైన విషయమని అభిప్రాయపడ్డారు. ఈ అధికారిక పర్యటనలో గ్రీస్, భారత్‌కు మధ్య పలు వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఉంటాయన్నారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం గ్రీస్‌కు చాలా ముఖ్యమైందన్నారు. ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. ఈ రెండు దేశాలకు ఈ విషయంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆర్థిక సంబంధాలను పెంపొందించుకునే చర్యలు ఉంటాయని చెప్పారు. రాజకీయ సంప్రదింపులు, వ్యూహాత్మక భాగస్వామ్యం, పలు విస్తృత శ్రేణిలో చర్చలకు అవకాశాలున్నాయన్నారు. మంగళవారంఅర్ధరాత్రి ఆయన దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గ్రీస్ ప్రధానికి స్వాగతం పలికారు. ఆయనతోపాటు భారత విదేశాగం సహాయ మంత్రి మీనాకాశి లేఖి కూడా ఉన్నారు. కాగా భారత ప్రధాని మోడీ 2023 ఆగష్టు 25న ఏథెన్స్‌ను సందర్శించారు.

### అన్నదాతలకు ఆసరాగా నిలుస్తాం: మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు కాంగ్రెస్ అన్నిరకాలుగా బాసటగా నిలుస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే బుధవారం స్పష్టం చేశారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధతు కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు చేపట్టిన రైతులకు కాంగ్రెస్‌పార్టీ వెన్నంటి ఉంటుందని, వారి న్యాయమైన డిమాండ్లనుకేంద్రం పరిష్కరించాలని తమ పార్టీ కోరుతుందని వివరించారు.రైతుల సమస్యలను తామ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరుసామని, ఎంఎస్‌పీకోసం చట్టాన్ని తీసుకు వస్తామని ఖర్గే హామీఇచ్చారు.రైతులకు ప్రభుత్వం అందించే ఎంఎస్‌సీ రెట్టింపు చేస్తామని 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటి వరకు హామీల ఊసేత్తలేదని అన్నారు. ఎంఎస్‌పీ అమలు చేయాలని రైతులు ఎప్పటి నుంచో కోరుతున్నా మోడీ సర్కారు పట్టించుకోలేదని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ పట్వారి ఆందోళన వ్యక్తం చేశారు.ఎంఎస్ స్వామినాథన్ నివేదిక సిఫారుసలను మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కాషాయ పాలకులపై విరుకుచుకు పడ్డారు. దేశంలో 14లక్ష లకోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారుని, రూ.1.8లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేశారిన,కానీ కొద్ది మొత్తంలోనైనా రైతు రుణాలను మాత్రం మాఫీ చేయలేదని రాహుల్ ఎద్దేవా చేశారు.

### ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మృతి



**ముంబై, ఫిబ్రవరి 21:** ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. పాపులర్ 'బినాకా గీత్ మాలా' కార్యక్రమం వెనుక ఉండే వాయిస్ ఆయనదే. ఈ కార్యక్రమం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చిపెట్టింది. ఆయనకు ప్రస్తుతం 90 యేళ్ల వయసు. మంగళవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హుటాహుటినా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన కుమారుడు రాజిల్ సయానీ తెలిపారు. రాత్రి ఆయన తుదిశ్వాస విడిచినట్లు చెప్పారు. ఆయన రేడియోలో తనను తాను 'నమస్కార్ భాయి యోం ఔర్ బెహ్నో, మై ఆప్కా దోస్త్ అమీన్ సయానీ బోల్ రహ్ హూన్' అనే డైలాగ్‌తో పరిచయం చేసుకునేవారు. ఇదే ఆయన్ను ప్రేక్షకులకు మరింత దగ్గర చేయడమే కాకుండా మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆయన డిసెంబర్ 21, 1932న ముంబైలో సాహితివేత్తల కుటుంబంలో జన్మించారు. కాగా ఆయన మృతి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రముఖ టెలివిజన్ రాజ్‌దీప్ సర్దేశాయి అమీన్ సయానీని ఉద్దేశించి ఓ లెజెండర్ గాత్రం మన నుంచి దూరమయింది. ఆయన 'బినాకా గీత్ మాలా', బోర్న్ విటా క్విజ్ వంటి కార్యక్రమంల్లో తన గాత్రంతో ప్రేక్షకులను అలరించారు. అంతేకాకుండా 50 వేలకుపైగా రేడియో షోలు చేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించిన గొప్ప వ్యక్తి కనుమరుగవ్వడం బాధకరమైన విషయమంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

### వివాహం తర్వాత సైన్యంలో నర్సు తొలగింపు

#### రూ.60 లక్షలు, ఉద్యోగం ఇవ్వాలని సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వివాహం కారణంగా ఒక మహిళను ఉద్యోగం నుంచి తొలగించడం వివక్షాపూరితమైనదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. లింగ వివక్షను చూపే ఏ చట్టాన్ని రాజ్యాంగం అనుమతించబోదని స్పష్టం చేసింది. సైన్యంలో నర్సుగా పనిచేసిన ఓ మహిళను వివాహం అనంతరం తొలగించిన కేసు విచారణలో భాగంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమెకు రూ.60 లక్షల బకాయిలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివాహం అనంతరం సెలినాజాన్ అనే నర్సును 1988లో విధుల నుంచి తొలగించారు. అప్పుడు ఆమె సైన్యంలో లెఫ్టినెంట్ హోదాలో ఉన్నారు. తనను తొలగించడంపై 2012లో సాయుధ దళాల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా, తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ తీర్పు ఇచ్చింది. ఆ ఆదేశాలను

2019లో అత్యున్నత న్యాయస్థానంలో కేంద్రం సవాలు చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. ట్రిబ్యునల్ తీర్పులో ఎలాంటి జోక్యం అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది. వివాహ కారణాలతో మిలిటరీ నర్సింగ్ సర్వీస్ నుంచి తొలగించేందుకు అనుమతించే నిబంధనలను 1995లో ఉపసంహరరించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించింది. బాధితురాలు ప్రైవేటుగా కొంతకాలం నర్స్‌గా పనిచేసిన విషయాన్ని గుర్తుచేసింది. అయితే తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును సవరించింది. ఆమెకు బకాయిల రూపంలో రూ.60లక్షలు చెల్లించాలని కేంద్రాన్ని ఆదేశించింది. సుప్రీం ఆదేశాలు అందిన ఎనిమిది వారాల్లోగా ప్రభుత్వం ఈ చెల్లింపులు చేయాలని ఆదేశించింది.

## వాడపల్లి వెంకన్న ఆలయంలోవైభవంగా విమాన వెంకటేశ్వర స్వామి ప్రతిష్ట.

### - ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి.

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 21( ప్రభాతవార్త)**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ తూర్పు రాజగోపురం శిఖరంపై విమాన వెంకటేశ్వర స్వామి శిఖర ప్రతిష్ట కార్యక్రమం బుధవారం ఆలయ అర్చకులు, వేద పండితుల బృందం సభ్యులు ఆగమ శాస్త్రానుసారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ప్రముఖులు మేడపాటి శ్రీనివాసరెడ్డి( ఎం ఎస్ ఆర్ ) తనయుడు సిద్దార్థ రెడ్డి శ్రీమతి అన్విత రెడ్డి దంపతులుముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితుల బృందం సభ్యులు ఆగము శాస్త్రానుసారం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రత్న న్యాసము, అక్షిన్మో చన, ప్రధానో హెూమములు, విమాన వెంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, జీవ కళావాహన, గోదర్శనము, వేదా శీర్వాసనము, నీరాజన మంత్రపుష్పములు, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఈవో బీహెచ్. వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్, అయినవిల్లి ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, వేద పండితులు ఖ %శీ% దవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మన్యం సూర్యకుమారి భాను,మెర్ల వెంకటేశ్వరరావు, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కే శారదాంబ శ్రీనివాస్, ఎపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



## పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమ్మేళనం

### పాల్గొన్న మంత్రి వేణుగోపాలకృష్ణ:

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



పేదవానికి సహాయమే జగనన్న లక్ష్యమని మనమందరం ఆ దిశగా పేదవాని అభివృద్ధికి చేయూతను అందిద్దామని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలుసినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏవి ఏ రోడ్ లో గల సిఎస్ఎన్ చర్చి నందు ఏర్పాటు చేసిన రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అసత్యమాడే వ్యక్తి కాదని చెయ్యి కలిగితేనే చెప్తాడు, చెప్పాడంటే చేస్తాడు అనే విధంగా దేశ రాజకీయాల్లోనే తనదైన పాలన శైలిని కనబరిచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందించే దిశగా నేరుగా నగదు బదలీ (డిబిటి) ద్వారా రు.2 లక్షల 53 వేల కోట్లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేసి ఆర్థిక భరోసాను కల్పించారన్నారు. ఇందులో 74 శాతం మేరకు సుమారు రు.2 లక్షల వరకు మైనారిటీ బిసి సంక్షేమానికి అందజేయడం జరిగిందన్నారు.



## వరబాపనమ్మ తల్లి ఆలయానికి లక్ష రూపాయలు విరాళం

**గోకవరం పిబ్రవరి 21:-ప్రభాత వార్త**

దేవాలయాల అభివృద్ధి పనులలో భాగంగా స్థానిక వర బాపనమ్మ తల్లి ఆలయానికి విరాళం అందజేసినట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాసా రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలలో నిత్యం దూప,దీప,నైవేద్యలు తో దేవుళ్ళలను పూజించాలని, అంతేకాకుండా ప్రతి గ్రామంలో ఆధ్యాత్మికమైన వాతావరణం నెలకొనాలని,అన్యమతాలకు దూరంగా ఉండాలని,అంతేకాకుండా ప్రతి గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న పూజ కార్యక్రమలు హిందూవులందరు ఒక తాటి పైకి రావలనన్నారు.నేడు స్థానిక ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా స్థానిక వర బాపనమ్మ తల్లి ఆలయానికి లక్ష రూపాయలు విరాళం విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధ రావు శర్మ లు ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు మహిపాల దుర్గ రావు,జల్లిగాంపల బాలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### అధిష్ఠానం అభివందనమంటే...

## పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు..

### మహిళా వలంటీర్ పై వైసీపీ నాయకుడు చిందులు..

### బోరున విలపించిన వలంటీర్...

### సేవా అవార్డు అందుకునేందుకు నిరాకరణ..

**అంబాజీపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త..**



వైసీపీ మానస పుత్రికగా విరాజిల్లుతున్న వాలంటరీ వ్యవస్థపై ఆ పార్టీకి చెందిన నాయకులే చిందులు తొక్కుతున్నారు. పార్టీ అధిష్టానం అభివందనమంటే పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు. అంబాజీపేటలో బుధవారం జరిగిన వాలంటర్ లకు అభినందనం కార్యక్రమంలో మాచవరం-3 గ్రామ సచివాలయ మహిళా వాలంటరీపై ఆ పార్టీ నాయకుడే చిందులు తొక్కడంతో ఆమె బోరున విలపించింది. సేవామిత్ర పత్రంను అందుకునేందుకు వేదిక వద్దకు వెళితే పార్టీ నాయకుడు కోపంగా దూషించాడని, మీరు పిలిస్తేనే వేదిక వద్దకు వచ్చామని, మీరిచ్చే సేవా పత్రం అక్కర్లేదని నిరాకరించి, తనపై కేకలు వేసిన వ్యక్తి క్షమాపణ చెప్పాలని వెళ్ళిపోతుండగా సచివాలయం-3 ఉద్యోగి సర్దిచెప్పి సేవాపత్రంను ఆమెకు అందజేసారు. మహిళా వాలంటీరీయైన తన కుమార్తెపై సొంతపార్టీ నాయకుడే విందులు వేయడంతో అదే పార్టీకి చెందిన మహిళా వాలంటరీ తండ్రి ర్యాలి శ్రీనివాస వడయార్ పార్టీ నాయకులపై కోపోద్రిక్తుడయ్యారు. వేళాపాలా లేకుండా నిరంతరం ప్రజాసేవ చేస్తున్న వాలంటరీ వ్యవస్థపై వైసీపీ అధిష్ఠానం ప్రశంసలు కురిపిస్తుండగా పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, ఇదే విషయం ప్రతిపక్ష పార్టీలకు విమర్శల అయుధంగా మారుతుందన్నారు. మహిళా వాలంటరీకి అభినందన సభలో జరిగిన అవమానాన్ని పార్టీ నియోజకవర్గ పెద్దల ద్వారా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళతానని శ్రీనివాస వడయార్ చెప్పడంతో పార్టీ మండల నాయకులు సర్దిచెప్పడంతో తండ్రి, కూతుళ్ళు శాంతించారు. అంతకుముందు వాలంటీరీలకు సేవావజ్ర, సేవారత్న అవార్డులు అందజేసిన పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, నియోజవర్గ వైసిపి ఇన్చార్జి విప్పర్తి వేణుగోపాలరావులు వాలంటరీలు అందిస్తున్న సేవలను కొనియాడుతూ అవార్డులను అందజేసి వెళ్ళిపోయారు. అనంతరం ఈ ఘటన వెలుగు చూడడంతో ఎమ్మెల్యే చిట్టిబాబు, ఇన్చార్జి వేణుగోపాలరావుల దృష్టికి వెళ్లలేదని ఆ పార్టీ నాయకులు చెప్పారు.

## జోన్ -2 పరిధిలో ఫిబ్రవరి 28 న మెగా జాబ్ మేళా

### ఐదు జిల్లాల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం:

### డిఆర్డిఎ పీడీ మూర్తి

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

తూర్పు గోదావరీ జిల్లా రాజమహేంద్రవరం లో ఐదు జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా నిర్వహించి ఆరు వేల మందికి ఉద్యోగ కల్పన చేయనున్నట్లు ఆమేరకు సంభందిత అధికారులు నిర్దుష్ట ప్రణాళిక సిద్ధం చేసుకోవాలనీ డి ఆర్ డీ ఏ ప్రాజెక్ట్ అధికారి ఎన్ వి వి ఎస్ మూర్తి తెలియ చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని న్యాక్ కార్యాలయం లో తూర్పు గోదావరీ, కాకినాడ , కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా ల నోడల్ అధికారులతో జాబ్ మేళా పై సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ వి వి ఎస్ మూర్తి మాట్లడుతూ, సుమారు 100 కంపెనీల భాగస్వామ్యం తో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం మేగా జాబ్ మేళా నిర్వహించడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతొందని అన్నారు. ఆ క్రమం లో ఆర్టిసి బస్టాండ్ సమీపంలో వి ఎల్ పురం వద్ద ఉన్న "మార్గానీ ఎస్టేట్ నందు ఫిబ్రవరి 28 వ తేదీ బుధవారం రోజున ఉదయం 10 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం ద్వారా 6 వేలకు పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందనీ అన్నారు. ఉదయం 9 గంటల నుంచి పేర్ల ను రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమాచారము నిరుద్యోగ యువత చేరుకునే ప్రక్రియ లో సచివాలయం, వాలంటీర్ల ద్వారా ప్రతి ఒక్కరికి మెగా జాబ్ మేళా వివరాలు తెలియ చెయ్యడం కోసం మండలాలు వారీగా కనీసం 100 మంది నిరుద్యోగులు ఈ జాబ్ మేళా లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విస్తృత




ప్రచారంలో భాగంగా వాట్స్ అప్, ఎస్ ఎమ్ ఎస్ లు, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రతి ఒక్కరికి సమాచారం అందించే లక్ష్యంతో పని చెయ్యాలని తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సహాయ సీ ఈ వో జీ ఎస్ రామ్ గోపాల్, జిల్లా ఉపాధి కల్పనా అధికారి కె . హరిశ్చంద్ర ప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి బి. వేంకటేశ్వర రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎమ్ . కొండల రావు, డివిజనల్ పిఆర్వో ఎం ఎల్ ఆచార్యులు , తూర్పు గోదావరీ, కాకినాడ , డా బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా ల ప్రతినిథులు హాజరయ్యారు.

## బాలికలకు సత్ప్రవర్తన లపై అవగాహన

**గండేపల్లి ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**

జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్ ఉత్తర్వులు ప్రకారం పెద్దాపురం ఎస్డిపిఓ కే. లతాకుమారి ఆధ్వర్యంలో జగ్గంపేట సిఐ లక్ష్మణరావు పర్యవేక్షణలో గండేపల్లి ఎస్ఐ నౌడు రామకృష్ణ సూచన మేరకు గండేపల్లి మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఉన్న బాలికలకు గ్రామ మహిళ పోలీసులచే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎవరైనా బాలికలు బ్యాడ్ టచ్ ఎదుర్కొన్నట్లయితే తక్షణమే తన తల్లిదండ్రులకు స్కూల్లో ఉపాధ్యాయులకు తెలియజేయాలని బాలికలకు సూచనలు ఇచ్చారు.



## ఘనంగా జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ - 2

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

అమలాపురం పట్టణం శ్రీ రామ్ నగర్ సచివాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ - 2 కార్యక్రమం బుధవారం అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యస్ మనోహర్, వార్డు కౌన్సిలర్ గొవ్వాల రాజేష్, మున్సిపల్ మేనేజర్ ఎం వి యస్ ఎన్ మూర్తి,వైద్య సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గొల్లపల్లిని కలిసిన ఆది ద్రావిడ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇలంగోవన్

**యానం ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి ఆది ద్రావిడ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇలంగోవన్ యానం ఎమ్మెల్యే గొల్లపల్లి కార్యాలయంలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇలంగోవన్ ని ఎమ్మెల్యే గొల్లపల్లి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం యానంలో ఆదిద్రావిడ సంక్షేమ పథకం, మరియు డెవలప్మెంట్ కు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని, అదేవిధంగా విద్యార్థులుకి అందవలసిన స్కాలర్షిప్లు మరియు ఇతర అంశాలు పేద కుటుంబాలకి వ్యాపార నిమిత్తం అందించవలసిన రుణాలు మంజూరు చేయాలని కోరారు.



# బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

: పశువైద్య ఉపసంచాలకులు మహ్మద్ షరీఫ్.

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త.**

బర్డ్ ఫ్లూ వ్యాధి మనుషులకు సోకే అవకాశం ఉన్నదని జాగ్రత్తగా ఉండాలని రైతులకు రంపచోడవరం పశువైద్య ఉపసంచాలకుల మహ్మద్ షరీఫ్ అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం, అమీనాబాద్ సచివాలయం వద్ద బుధవారం పశువిజ్ఞాన బడి కార్యక్రమం పశువైద్యాధికారి డా. చెరుకూరి తరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ గ్రామాల్లోకి వచ్చే కొంగలు వంటి పక్షుల వలన ఈ వ్యాధి సోకుతుందన్నారు. తెగులు సోకిన కోడి నీలిరంగుగా మారి జుట్టు ఊడి చనిపోతుందని అన్నారు. చేతులకు బ్లౌజులను ధరించి చనిపోయిన కోళ్ళను సుదూర ప్రాంతాలకు తీసుకుని వెళ్లి గొయ్యి తీసి దానిలో వేసి పూడ్చాలన్నారు. పశువుల భీమాను ప్రీమియంను ప్రతి ఒక్కరూ చెల్లించాలన్నారు. ఆవులు, గేదేలు చనిపోతే ఒక్కో దానికి రూ.15 వేలు, ముర్రా జాతి అయితే రూ. 30వేలు బీమా సొమ్ములు ఇవ్వడం జరుగుతుందన్నారు. పశువులు చూడి కట్టడానికి ఇంజక్షన్లు పశువైద్యశాల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డా. షరీఫ్, డా.తరుణ్ కుమార్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, సచివాలయ పశువైద్య సహాయకులు చప్పా వీరబాబు, సుబ్బరాజు, రమణ, వెంకటేష్, రవికుమార్, రైతులు పాల్గొన్నారు.



# యాదవులకు అండగా వైసిపి ప్రభుత్వం

: సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా రు 1.35 కోట్లతో కమ్యూనిటీహాల్ ప్రారంభం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**

కాకినాడ పట్టణంలోని యాదవ కులస్తులకు వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుందని సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. జగన్నాథపురం 22 డివిజన్ కోరట్ల వారి వీధిలో రూ.1.35 కోట్ల వ్యయంతో నిర్మించిన యాదవ కమ్యూనిటీ హాలును సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువిశాల ప్రాంగణంలో గ్రౌండ్, ఫస్ట్ఫ్లోర్ లతో అధునాతన సౌకర్యాలు, విశాల ప్రాంగణంలో ఈ కమ్యూనిటీహాలు నిర్మించామన్నారు. ఇప్పటికే గొల్లపేట, సూర్యనారాయణ పురం లలో ఉన్న రెండు కమ్యూనిటీహాల్స్ తోపాటు దీనిని అదనంగా నిర్మించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైసిపి నగర అధ్యక్షురాలు , మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, నగరపాలక సంస్థ ఎస్ ఈ పి. సత్య కుమారి, స్మార్ట్ సిటీ ఎస్ ఈ వెంకటరావు, జే సీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, మాజీ కార్పొరేటర్లు ఎం జీకే కిషోర్, బొర్రా రమణ, మీసాల దుర్గాప్రసాద్, జిల్లా యాదవ సంఘ అధ్యక్షుడు మన్నే నాగేశ్వరరావు, యాదవ సంఘ నాయకులు నొడగల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా ఆలయ పునఃప్రారంభం

**సీతానగరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన సీతానగరంలో శ్రీ చతుష్పాద సీతారామచంద్ర స్వామి ఆలయ పునఃప్రారంభం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయాల పునరుద్ధరణలో బాగంగా స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా సహకారంతో పనులు చేపట్టారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచీ 40లక్షల రూపాయలు, మ్యాచింగ్ గ్రాంట్ నుంచీ 20లక్షల రూపాయలు కేటాయించారు. ఆలయ పునః నిర్మాణం, ద్వజస్తంభం ఏర్పాటు చేశారు. గత మూడు రోజులుగా విశేషంగా పూజలు నిర్వహించగా బుధవారం ఉదయం హనుమధ్ లక్ష్మణ సీతారామచంద్రమూర్తి లను, ద్వజ ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట లను ఏక కాలంలో 10గంటల 32నిమిషాలకు ప్రారంభించారు. వెంకప్ప శ్రేష్ఠి దంపతులచే పూజాకార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఎంపిపి గుర్రాల జ్యోత్స్న,తెదేపా ఇంచార్జీ బొడ్డు వెంకటరమణ చౌదరి, జనసేన యువ నాయకులు తోట పవన్ కుమార్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన అన్నసమారాధన, ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. వేదపండితులు ఆలయ అర్చకులు అరాద్యుల వెంకట రమేష్ బాబు, రాంబాబు, నాగార్జున శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓ శివ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం

**యానం ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం నెహ్రూ యువ కేంద్ర అధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన మరియు నమోదు కార్యక్రమం మదర్ తెరిసా నర్సింగ్ కాలేజీ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఆర్ కే ఆర్ట్స్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చల్లా నరేష్ ఓటు హక్కు యొక్క గొప్పతనాన్ని కొత్తగా ఓటును ఏ విధంగా ఉపయోగించుకోవాలి నమోదు చేసుకోవాలి, ఎన్నికల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఆర్ కె ఆర్ట్స్ కాలేజ్ సూపర్డెంట్ విజయ సాగర్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, నెహ్రు యువ కేంద్ర జిల్లా యువజన అధికారి తిర్రి గోపి , మదర్ తెరిసా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కనకాల శ్రీనివాస్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# పోస్టల్ మెగా మేళా

**అమలాపురం,పిబ్రవరి21,ప్రభాతవార్త**

పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్,రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు విషయాల పై డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ క్రింద మెగా మేళా నిర్వహించారు.లయన్స్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమాకి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ సర్కిల్ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ జి శివ నాగరాజు హాజరయ్యారు.సూపరింటెండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీసెస్ చెరుకూరి శ్రీనివాసు అధ్యక్షత వహించగా సీనియర్ మేనేజర్ ఐపిపిబి కాకినాడ కె రాజకుమార్, అమలాపురం సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ వివిఎస్ఎంవి వంశీ క్రిష్ణ, కొత్తపేట సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ కె అమర్నాద్, సబ్ పోస్ట్ మాస్టర్స్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ మెగా మేళాలో ఈఆర్థిక సంవత్సరంలో ఎక్కువ పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు ఖాతాలు తెరిచిన వారికి, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్,రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, అధిక ప్రీమియం సేకరించిన వారిని అధిక ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ఖాతాలు,జిఏజి పోలీసీస్ చేసిన వారికి అసిస్టెంట్ డైరెక్టర్ సర్కిల్ ఆఫీస్ వారి చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ రోజు రూ34,50,000ల ఇన్సూరెన్స్ ప్రీమియం సేకరించారని సూపరింటిండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీసెస్ శ్రీనివాసు తెలియచేసినారు.




# ప్రజా సేవకు ప్రతిరూపం వాలంటీర్లు

**మామిడికుదురు. ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**



ప్రజా సేవకు ప్రతిరూపం వాలంటీర్లని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు. రాజోలు నియోజకవర్గం మామిడికుదురు మండలం ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం ఎంపిపి కుసుమ వనజకుమారి అధ్యక్షతన జరిగిన మండల పరిధిలోని ఏడు గ్రామాలకు చెందిన వాలంటీర్లకు వందనం సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వాలంటీర్ల పనితీరును, ప్రతిభను గుర్తించి సేవామిత్ర, సేవారత్న,సేవావజ్ర పురస్కారాలకు ఎంపిక చేసిందన్నారు.ఆ పురస్కారాలను ఎమ్మెల్యే రాపాక వాలంటీర్లకు అందించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించు కోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్,పిఏసీఎస్ ఛైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్, జేసిఎస్ కన్వీనర్ రాపాక వెంకట రామ్,ఎంపీటీసీ వర్ధినేని రాము, గ్రామశాఖ అధ్యక్షుడు కంచి శ్రీరామ్,కుసుమ శ్రీధర్ పలు గ్రామాల సర్పంచ్లు,ఎంపీడీఓ, పరిపాలనా ధికారి కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమ్మేళనం

ఒక బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు ఆర్థిక ప్రయోజనాన్ని అందించటం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఈ అవకాశాన్ని కల్పించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు . తాను జడ్పిటిసిగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, రామచంద్రపురం నియోజక వర్గం శాసనసభ్యులుగా, రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ, పాలకునిగా కాకుండా సేవకునిగా ప్రజలకు సేవ చేసుకున్నానని, చేస్తానని మంత్రి తెలిపారు. నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి నన్ను రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమించి బాధ్యతలు అప్పగించారని, పాలకునిగా కాకుండా ఒక సేవకునిగా రూరల్ నియోజకవర్గం ప్రజలందరికీ సేవలను నిరంతరం అందిస్తూ ప్రజలు అందుబాటులో ఉంటానని మంత్రి వేణుగోపాలకృష్ణ చెప్పారు. ఈ రోజు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం, మిమ్మల్ని అందరీని కలవడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస వేణు గోపాలకృష్ణను బిషప్ డా. ప్రతాప్ సీన్హా కొమానపల్లి , ఎ.పి. స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సి.యం. కోర్ కమిటి మెంబర్, క్రిస్టియన్ మైనారిటీ,బ్రదర్. జాన్సన్ మేడిది జనరల్ రల్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిస్ ఛైర్మన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్, రెవ.డా.టాటావిక్టర్ గారు ట్రెజరర్, తూ.గో. జిల్లా ప్లాస్టర్స్ ఫెలోషిప్ రెవ.డా. యం. విజయసారథి అడిషనల్ సెక్రటరీ, తూ.గో. జిల్లా పాస్టర్స్ ఫిలోసిన్ తదితరులు మంత్రికి స్వాగతం పలికి దృశ్యాలువతో సత్కరించారు. పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ కార్యక్రమంలో కార్యక్రమంలో బిషప్, డా. ప్రతాప్ సీన్హా కొమానపల్లి , బ్రదర్. జాన్సన్ మేడిది , రెవ.డా.టాటావిక్టర్ రెవ.డా. యం. విజయసారథి, రెవ.డా. వి.యస్.సి. ప్రసాద్, డాక్టర్ కే మోజెస్ బాబు,రెవ, వై. ఏలియా, రెవ.పి.నరేష్, రెవ.పి. దానియేలు, .రెవ. స్వరూప్, రెవి,డా. సోనివుడ్,రెవ.పి. ఎలీషా, రెవ.కె. జయశీల్,రెవ. దేవ సహాయం బిషప్, జె. సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన సాయి దీప్తి విద్యార్థుల

**మామిడికుదురు.ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**

ఈ నెల 18న తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్ లో జరిగిన కుంగ్ ఫూ, తైక్వాండో పోటీల రుద్రమదేవి మెగా కప్-2024లో నగరం సాయి దీప్తి పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఆ ఛాంపియన్షిప్ లో తమ విద్యార్థులు బిక్కిన రేష్మా, దొండపాటి మెల్విన్ పాల్, ఇల్లూరి ప్రతీక్, శీలం కార్తిక్ వెంకట సాహి ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుబ్బల మౌనిక మంగళవారం తెలిపారు. కరాటే మాస్టారు మట్టా శ్రీను శిక్షణలో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో రాణించిన విద్యార్థులను, వారిని అన్ని విధాలా ప్రోత్సాహిస్తున్న పాఠశాల సిబ్బంది ని దీప్తి విద్యా సంస్థల అధినేత డి.వి.వి.సత్యనారాయణతో పాటుగా ప్రిన్సిపాల్ జక్కంపూడి శివ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు బొమ్మిడి ధర్మ అభినందించారు.



# విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

ప్రిన్సిపాల్ వీరబాబు

**శంఖవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

విద్యార్థులు విద్యతోపాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతారని సీతారామ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వీరబాబు పేర్కొన్నారు. మండలంలోని కత్తిపూడి లో గల సీతారామ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బుధవారం గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అక్కారావు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని విద్యార్థులు తమ గ్రామాల్లోని గృహాల్లోనూ పరిశుభ్రతపై అందరికీ అవగాహన కల్పించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల పిచ్చి మొక్కలు తుప్పలు తొలగించి పాఠశాలను పరిశుభ్రపరిచారు. కార్యక్రమంలో లక్ష్మణ్, పాపారావు, కృష్ణ, బాబులు సిబ్బంది పాల్గొన్నారు



# మత్స్యకారుల పరిహారం ఫైలుకు ఎల్జీ ఆమోదం

.. ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం ఫిబ్రవరి 21,ప్రభాత వార్త:**

యానాం నియోజకవర్గం యానాంలో ఓఎన్జసి సంస్థ అందజేసిన పరిహారం సొమ్ము లబ్దిదారులకు అందించేందుకు ఉద్దేశించిన ఫైలుకు బుధవారం ఎల్జీ తమిళి సై ఆమోదం తెలిపారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొత్తం 5,289 మందికి పరిహారం అందించేందుకు రూపొందించిన జాబితాను ఎల్జీ ఆమోదం తెలిపారన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఆమోదం పొంది వెను వెంటనే జిఒ విడుదలచేయడం జరగుతుందన్నారు. ఆ జాబితాను ఒఎన్ జిసి సంస్థకు పంపడం జరుగుతుందని తరువాత సంస్థ ఖాతానుంచి సొమ్ము ప్రభుత్వఖాతకు జమ చేసిన తరువాత ఏ క్షణమైనా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారన్నారు. మరో 173 మందికి లేబర్ డిపార్ట్మెంట్లో రిజిష్టర్ చేసుకున్న కారణం చేత వారికి రెండవ జాబితాలో వచ్చేవిధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మత్స్యకార పరిహారం అందేలా విశేష కృషి చేసినందుకు పుదుచ్చేరి సిఎం రంగసామికి కృతజ్ఞతలు తెలిపి దుస్సాలువాతో ఆయన ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రాజ్ భవన్ కు వెళ్లి ఎల్జీ తమిళసై ని సత్కరించారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఎయిడ్స్ పై అవగాహనకు వేదిక గా అంతర్వేది తిరునాళ్ళు

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

డా. అంభేడ్కర్ కోనసీమ జిల్లా ఆదేశాల మేరకు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమంను గొర్రెల శ్రీనివాసరావు వీధి నాటక బృందం ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించుటకు అంతర్వేది తిరునాళ్ళ ను వేదిక గా చేసుకుని తీర్థం వీధుల్లో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమం లో వీధి నాటకం ద్వారా ప్రచారం చేసిన వారు గొర్రెల శ్రీనివాసరావు, గొర్రెల కృష్ణ మూర్తి, కొటంశెట్టి చంద్రరావు,పి.రమేశ్, గొర్రెల. సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల విజయ దుందుభి

**గండేపల్లి ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఏ. ఐ ఎం. ల్, సి.ఎస్. సి, ఈ. సి. ఈ మరియు ఐ.టీ.విభాగములలో సుమారు 6 బృందాల విద్యార్థులు భీమవరం ఎస్. ఆర్. కే. ఆర్ ఇంజనీరింగ్ కళాశాల లో ప్రజ్వలన్ -2కె24 పేరుతో నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాకథాన్ పోటీలలో లో సరికొత్త ఆలోచనలతో కూడిన అద్భుతమైన ఇంజనీరింగ్ టెక్నాలజీ కి సంబందించిన అంశాలను ప్రదర్శించారు.మొత్తం 50 వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థి బృందాలు ఈ హ్యాకాతోన్ లో తమ అంశాలని ప్రదర్శించగా మొదటి 15 బృందాలలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ కి చెందిన మొత్తం 6 బృందాలు చోటు దక్కించుకున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. శ్రీనివాస రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీన్ అకాడమిక్స్ డా.ఎస్. రమాశ్రీ, డీన్ ఆర్ %డ% డి. డా.కె.వి.ఎస్.ఆర్ మూర్తి, డీన్ ఇవాల్యుయేషన్ ప్రొఫ్. జె. పవన్, డీన్ కెరీర్ డెవలప్మెంట్ జె. డి. వెంకటేష్, డీన్ అడ్మినిస్ట్రేషన్ వి. సత్యనారాయణ,సంబంధిత విభాగాలకు చెందిన విభాగాధిపతులు డా.ఏ.వానతి, డా . ఎం.వి.రాజేష్, డా.ఎం.వెంకటేష్, డా.ఎన్.రాధ, డా .విష్ణువర్ధన్ రెడ్డి,విద్యార్థులని అభినంధించి భవిష్యత్తులో మరిన్నో పోటీలలో పాల్గొని కళాశాల కీర్తి ప్రతిష్ట లు మరింత పెంచాలని ఆనందం వ్యక్తం చేశారు.



# బెండా వంతెనకు మరమత్తులు

**అల్లవరం, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త) :**

బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో బోడసకుర్రురేవుకు వెళ్లే ప్రధాన మార్గంలోని బెండాకాలువపై ఉన్న వంతెన ఇనుప రైలింగ్ ప్రమాదవశాత్తు కూలిపోవటంతో గ్రామ సర్పంచి రొక్కాల విజయలక్ష్మి వెంటనే స్పందించి వాటికి మరమత్తులు చేపట్టారు. సర్పంచి రైల్వే అధికారులతో మాట్లాడి వారి సహాకారంతో రైలింగ్ కి అవసరమైన ఇనుప సామాన్లు రప్పించి గ్రామపంచాయతీ నిధులుతో యుద్ధప్రతిపదికన మరమత్తులు చేయించారు. దీంతో పాటుగా ధ్వంసమైన వాటర్ పైప్ లైన్ పునరుద్ధించారు. ఈ పనులను గ్రామ సర్పంచి రొక్కల విజయలక్ష్మి, పాలకవర్గ సభ్యులు ఓలేటి పరమేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, జూనియర్ అసిస్టెంట్ దంగేటి ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.



# తంటి కొండలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపిలో చేరికలు

**గోకవరం ఫిబ్రవరి 21ప్రభాత వార్త**

:గోకవరం మండలం తంటికొండ గ్రామం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నారా అమ్మన్న రాజు, నారా కుటుంబం, అల్లు మిల్లి, బదిరెడ్డి, ఇంకా అనేక కుటుంబాలను నుంచి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పంచుకున్నారు. వీరందరికీ నెహ్రూ పార్టీ కండువాళ్ళతో స్వాగతం పలికారు. గోకవరం మండలం మాజీ ఎంపీపీ డి వి సూర్యనారాయణ (డబల్ మీసాలు) ఇంటివద్ద జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి అక్కడ నుండి సభా వేదిక వరకు ర్యాలీగా వచ్చి ప్రసంగిస్తూ జగన్ రెడ్డి ఐదు సంవత్సరాల పరిపాలనలో రైతాంగ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని రైతులకు ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ పథకం దూరం చేసాడని రైతు భరోసా అంటూ రైతులను నిండా మించాడని రోడ్డు రవాణా వ్యవస్థను గుంతల రోడ్లతో దారుణ పరిస్థితిని తీసుకొచ్చారని, ఇరిగేషన్ వ్యవస్థను మర్చిపోయాడు అని అన్నారు. మద్యనిషేధం చేస్తానని మధ్యాన్ని 25 సంవత్సరాల పెట్టిన వ్యక్తి ఈ జగన్ రెడ్డి అని అన్నారు. నన్ను గెలిపిస్తే నియోజకవర్గం లో భారీ పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ హాస్పిటల్ తీసుకొస్తానని, భావితరాల బంగారు భవిష్యత్తుకు యూనివర్సిటీ స్థాయి విశ్వవిద్యాలయం తీసుకొస్తానని, ప్రతి అంగుళానికి సాగునీరు ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తానని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, తంటికొండ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# స్వామి వారి అన్నదాన ట్రస్ట్ కు రూ.50,111 విరాళం.

**మామిడికుదురు.ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**

పశ్చిమ గోదావరి జిల్లా, వేల్పూరు వాస్తవ్యులు రెడ్డి రాఘవేంద్ర రావు అపర్ణ సరోజిని దేవి దంపతులు కుమార్తె చి.రెడ్డి జస్విత గోవిందమ్మ పుట్టిన రోజున ప్రతి సంవత్సరం ఫిబ్రవరి -21వ తేదీన అన్నదానము జరిపించు నిమిత్తం రూ.50,111లు అప్పనపల్లి,శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ నకు విరాళంగా ఇచ్చారు.వారికి ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారిణి గ్రంధి మాధవి, ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ,ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్,కొమ్ముల సూరిబాబు,ఆలయ అర్చకులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదంలు అందజేశారు.



# బూత్ కమిటీ కన్వీనర్ గా తుండూరి శ్రీనివాస్.

**మామిడికుదురు.ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**

పి.గన్నవరం నియోజకవర్గం మామిడికుదురు మండల జనసేన పార్టీ బూత్ కమిటీ కన్వీనర్ గా తుండూరి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణ బుధవారం నియామక పత్రాలను అందించారు.శ్రీనివాస్ నియామకం పట్ల మండల జనసేన పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ బూత్ కమిటీ కన్వీనర్ గా తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.




# మాతృభాషతో ఉపాధి అవకాశాలు

## - పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.ఉషశ్రీ

**పిఠాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం పురస్కరించుకుని పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అతిథి ఉపన్యాస కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఉషశ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన మాతృభాష తెలుగులో అనేక విధాలుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. భాషను చక్కగా అభ్యసించడం ద్వారా వాటిని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కాకినాడ స్వయం ప్రతిపత్తి తెలుగు అధ్యాపకులు డా.కె. శ్యామలాదేవి మాట్లాడుతూ ఒక తరం నుండి మరొక తరానికి భాషయే సంస్కృతి ప్రసార సాధనమన్నారు. మాతృ భాషను మాట్లాడటం మానేస్తే ఒక జాతి సంస్కృతి విధానం పూర్తిగా అంతరించి పోతుందనన్నారు. అదేవిధంగా తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగు వారందరిపైనా ఉందన్నారు. అనంతరం మాతృభాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ సాహిత్య పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే మాధవి, కృష్ణ ప్రసాద్, కామేశ్వరరావు అలీబాబా, వి.అనంతలక్ష్మి, ఆంజనేయులు, పి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# యానాం లో బయోసెక్యూరిటీపై ఎస్సీ కార్మికులకు ఒక రోజు శిక్షణ..

**యానం ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ది మెరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్పోర్టు డెవెలెప్మెంట్ అధారిటీ, భీమవరం వారి ఆధ్వర్యంలో స్థానిక సర్కిల్ ది యానాం సమావేశ హాలులో బయో సెక్యూరిటీ అండ్ పర్సనల్ హైజీన్ ఇన్ ఆక్వాకల్చర్ ఫామ్స్ అనే అంశంపై బుధవారం ఎస్సీ కార్మికులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిపాలన అధికారి మునిస్వామి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆక్వాసాగులో రైతులు, కార్మికులు వ్యక్తిగత శు భ్రతకు, ఆక్వా చెరువులు కలుషితం కాకుండా చూసుకోవడం ద్వారా వైరెస్ బారినుంచి పంట సాగును కాపాడుకోవచ్చునన్నారు. అనంతరం కార్మికులకు సెప్టికిట్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గొంతియ్య, ఆక్వాకల్చర్ సంఘ అధ్యక్షుడు కొండమూరి భాస్కరావు, విష్ణువర్ధనరావు పాల్గొన్నారు.



# పిఠాపురంలో మెగా ఈవెంట్

**పిఠాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

ప్రేక్షకులకు తాము ఎంతగానో ఆదరించే సీరియల్ స్టార్స్ ని ప్రత్యక్షంగా చూసే అద్భుత అవకాశం జీ తెలుగు కల్పిస్తూ పిఠాపురం వేదికగా మెగా ఈవెంట్ జరగనున్నదని మీడియా ప్రతినిధి ప్రకటనలో తెలిపారు. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ప్రేమ ఎంత మధురం, ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నిండు నూరేళ్ల సావాసం సీరియల్స్ నటీనటులు ఈ నెల 24 శనివారం పిఠాపురంలో జీ తెలుగు సకుటుంబ సపరివార సమేతంగా.. కార్యక్రమంలో పాల్గొనేందుకు రాబోతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి యాంకర్ శ్యామల వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా, పలువురు జీ తెలుగు నటీనటులు, బాలనటులు సందడి చేయనున్నారన్నారు. పిఠాపురంలోని ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్ వేదికగా సాయంత్రం నుంచి జీ తెలుగు సకుటుంబ సపరివార సమేతంగా పేరున ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిఠాపురం ప్రేక్షకులకు జీ తెలుగు మరొక సర్ప్రైజ్ ను అందించనుందని, జీ తెలుగు గ్రౌండ్ ఈవెంట్ సెల్ఫీ కాంటెంప్ట్ లో పాల్గొని నేరుగా అభిమాన తారల చేతుల మీదుగా బహుమతులు అందుకోవడమే కాకుండా వారికి ఆతిథ్యం ఇచ్చే అవకాశం కల్పిస్తోందన్నారు. ఇందుకోసం చేయాల్సిందల్లా టీవీలో 'జీ తెలుగు' ఛానల్ చూస్తూ సెల్ఫీతీసి 9966034441 నెం.కి వాట్సాప్ చేయడంతోపాటు ఆ నెంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వడమేనన్నారు. దాంతో అద్భుతమైన బహుమతులతో సహా 'జీ తెలుగు' తారలు నేరుగా ఇంటికే వచ్చే అవకాశాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీగాయకుల ప్రదర్శన, ఆటపాటలు, అభిమానులకు మంచి వినోదాన్ని పంచనుందని పిఠాపురంలో జరగబోయే ఈవెంట్ లో పలుపంచుకోవాలని తెలిపారు.

# అయోధ్యలో బాల రాముడుని దర్శించిన నల్లా పవన్ టీమ్

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**

అయోధ్యలోని నూతన శ్రీరామ మందిరమును బుధవారం బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, శ్రీ సత్యనారాయణ గార్డెన్స్ గ్రూప్స్ అధినేత రాకుర్తి ప్రసాద్, గొలకోటి కామేశ్వరరావు, కూచిమంచి శశిధర్ శ్రీరామ్, గండికోట పార్థసారధి ,కర్రి సంతోష్ శాస్త్రి లు ఆలయం ప్రవేశం చేసి వీక్షించారు. ఈ సందర్భంగా శ్రీ బాల రాముని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నల్లా పవన్ మాట్లాడుతూ 500 సంవత్సరాల నాటి హిందువుల కల నెరవేర్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ దే అని అన్నారు. 2020 ఆగస్టు 5 న అయోధ్య లో రామ మందిర నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోడీ భూమి పూజ చేశారని అన్నారు. మళ్ళీ 2024 జనవరి 22 న బాల రాముడు ప్రాణ ప్రతిష్ట జరిగింది అని అన్నారు. అప్పటి నుండి రోజూ లక్షలాది మంది వచ్చి బాల రాముడు ని దర్శనం చేసుకుంటున్నారు అని అన్నారు. అయోధ్య బాల రాముడు ని దర్శనం చేసుకోవడం తమ అదృష్టం గా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు.



# దివ్యాంగులకు సహాయం పంపిణీ

**అమలాపురం,పిబ్రవరి21,ప్రభాతవార్త**

వడ్డిగూడెంలో శ్రేయ స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్లో దివ్యాంగ విద్యార్థులకు ఫిజియో థెరపీ బాల్స్,బిస్కెట్స్ లను పంచి పెట్టారు.వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల స్కూలు విద్యార్థులు కు వాకర్స్ కొల్లూరి మధు సూదనరావు మనుమరాలు సన్మితా పుట్టినరోజు సందర్భంగా వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్ ఆధ్వర్యం లో ఈసహాయంను దివ్యాంగులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ వలవల వెంకటరెడ్డి నాయుడు, ట్రెజరర్ పచ్చిగోళ్ళ రాజా,జోన్ చైర్మన్ యర్రమిల్లి సత్యనారాయణ మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.




# 25 న పెద్దాపురంలో జయహో బీసీ సదస్సు విజయవంతం చెయ్యాలి

## -జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ, విస్తృతస్థాయి సమావేశం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఫిబ్రవరి 25వ తేదీన పెద్దాపురం నియోజకవర్గంలో కాకినాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జయహో బిసి కార్యక్రమం జరుగుతుంది. కాకినాడ పార్లమెంట్ లో ఏడు నియోజకవర్గాలు ఇన్చార్జిలు బిసి నాయకులు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో బీసీలు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇర్రిపాక లో ఈనెల 26 నుంచి మార్చి 7వ వరకు కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం జరుగుతుంది. ఈ కార్యక్రమం సంబంధించి కాకినాడ జిల్లాలోని ముఖ్య నాయకులందరినీ ఆహ్వానించేందుకు ఆహ్వాన కమిటీ, వాలంటరీ కమిటీ కమిటీ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రతి ఒక్కరికి ఆహ్వానం పత్రం అందించి ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, కోర్పు సాయి తేజ, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, మంగ రౌతు రామకృష్ణ,అడబాల వెంకటేశ్వరరావు, కన్నబాబు, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, కుంచే రాజా, జాస్తి వసంత్ తదితరులు పాల్గొన్నారు.



# పాలూరి సేవలు ఎనలేనివి

**పిఠాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి పాలూరి శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని నాయకులు కార్యకర్తలు ఆచరించదగ్గరని పిఠాపురం నియోజకవర్గం బిజెపి నాయకులు బుర్ర కృష్ణంరాజు పేర్కొన్నారు. బుధవారం బిజెపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి పాలూరి శ్రీనివాస్ అకాల మరణం పట్ల పిఠాపురం బిజెపి నియోజవర్గం నాయకులు, పిఠాపురం నియోజవర్గం కన్వనర్ లు స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలియజేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు, వక్తలు బిజెపికి పాలూరి చేసిన సేవలను గుర్తు చేసుకుని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు దాట్ల వెంకటసూర్యనారాయణ రాజు, గండి కొండలరావు, పట్టణ అధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, పిఠాపురం రూరల్ అధ్యక్షులు పిల్ల ముత్యాలరావు, పార్టీ సీనియర్ నాయకులు బుర్రి మురళీధర రావు, అడబాల శ్రీనివాస్,ఒలేటి వెంకటేశ్వరరావు, దువ్వ గంగాధర్, అడబాల మోహన్రావు , అద్దంకి పార్థసారథి, సురేంద్ర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి:

## - ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఐ. పృధ్వీతేజ ఐఏఎస్

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21ప్రభాతవార్త**

విధి నిర్వహణలో వత్తిడిని తగ్గించేందుకు క్రీడలు దోహదపడుతుందని ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ అన్నారు. రాజమహేంద్రవరం సర్కిల్ 9%ష్ట్ర% ఇంటర్ డివిజన్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2024 రాజమహేంద్రవరం , ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ సర్కిల్ ఆఫీస్, గోదావరి గట్టు, శ్రీ త్యాగరాజ గాన సేవ సమితి హాల్ జరిపిన వాలండటరీ ఫంక్షన్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ఒత్తిడి లో ఉన్న ఉద్యోగాలు క్రీడలలో పాల్గోనడం వలన మానసిక ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులలో క్రీడా నైపుణ్యం కి చక్కటి వేదిక అని పేర్కోన్నారు. వయసుతో సంబంధం లేకుండా క్రీడలలో పాల్గొనడం వలన చక్కటి ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. విద్యుత్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ తనకు స్ఫూర్తిని ఇచ్చిందని, దీనిని సీరియస్ గా తీసుకొని భవిష్యత్తులో కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులను అభినందించారు. ఎస్ ఈ .. టి వి ఎస్ ఎన్. మూర్తి మాట్లాడుతూ ఒలింపిలో ఉన్నటువంటి క్రీడలు ఈ గేమ్స్ లో ఉన్నాయని అన్నారు. విద్యుత్ ఉద్యోగుల క్రీడల్లో రాణించారని వివరించారు. కొత్త క్రీడాకారుల ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంటాక్ట్ ఉద్యోగులకు సైతం ఈ క్రీడలలో స్థానం కల్పించామని అన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ సర్కిల్ రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ పోటీలలో 8సార్లు విజేతగా నిలిచిందని తెలిపారు. గతంలో ఈ డివిజన్ సర్కిల్ పరిధిలో క్రికెట్ ఆడేందుకు ఏడుగురు మాత్రమే ఉండే వారిని వారితోనే రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లి ఏ విధమైన మెడల్స్ సాధించకుండానే వెలుగు తిరిగి వచ్చేవాళ్ళమని, అయితే ప్రస్తుతం రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో మూడు క్రికెట్ టీములు ఉన్నాయని ఈ పరిణామం అభినందనీయమని అన్నారు. ఉద్యోగులలో క్రీడలను ప్రోత్సహించడం వలన మంచి పనిలో నాణ్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఎన్. సామ్యుల్,రత్నాల రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వాలంటీర్లు ప్రజలకు వ్యక్తిగత కార్యదర్శులు

## గ్రామాల వారీగా వాలంటీర్ల హాజరు తనిఖీ

## ఎంపీ వంగా గీత విశ్వనాథ్

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడానికి నియమించిన వాలంటీర్లు ప్రజల వ్యక్తిగత కార్యదర్శులుగా పనిచేస్తున్నారని కాకినాడ ఎంపీ, వైఎస్ఆర్సిపి పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి వంగా గీతా విశ్వనాథ్ కొనియాడారు. మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఎంపీడీవో వెంకట నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మండలంలోని అన్ని గ్రామాలలోనూ విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ల హాజరును తనిఖీ చేశారు. భవిష్యత్తులో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు గైర్హాజరు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సేవా వజ్ర, సేవారత్న అవార్డులకు ఎంపికైన వాలంటీర్లను శాలువాలతో సత్కరించి మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాల సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు నేరుగా అందించేందుకే గ్రామ సచివాలయ, వాలంటీర్ నూతన వ్యవస్థలను ఏర్పాటు చేశారన్నారు. ఈ వ్యవస్థల ద్వారా అర్హులకు ప్రభుత్వం అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అందజేస్తుండడంతో దేశంలోనే మంచి పేరు సంపాదించిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థలను దేశంలోని మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. అలాగే గత టిడిపి పాలనపై ఆమె విరుచుకుపడ్డారు. సంక్షేమ పథకం అందాలంటే జన్మభూమి కమిటీలను ఆశ్రయించి ప్రజలు అనేక అవస్థలు పడేవారని గుర్తు చేశారు. ప్రభుత్వము నుండి సంక్షేమాన్ని వేరు చేసిన జగన్మోహన్ రెడ్డి పథకాలను, వ్యవస్థలను దేశంలోని మిగిలిన రాష్ట్రాలు నిశితంగా పరిశీలిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు చెట్టు బత్తిన సురేష్ కుమార్, తహసిల్దార్ రాజకుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు కార్య శ్రీనివాసరావు, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు, వైయస్సార్ సిపి నాయకులు జ్యోతుల చక్రబ్బాయి, వడిశెట్టి నారాయణరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకార వృత్తిని కించపరిచే వ్యాఖ్యలు హేయమైన చర్య

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మత్స్యకార వృత్తిని కించపరిచే వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యని జనసేన మత్స్యకార నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రం కొత్తపల్లిలో ఉన్న జనసేన కార్యాలయంలో బుధవారం జనసేన పార్టీ మత్స్యకార నాయకులు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు మాట్లాడుతూ రాజకీయాలు ఉంటే విమర్శించుకోవాలే గానీ , వృత్తిని అవమానకర విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే సహింబోమని హెచ్చరించారు. మత్స్యకారులు, మత్స్య వృత్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రశేఖర్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మత్స్యకార కులాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన తనని రానున్న ఎన్నికల్లో కులాలకు అతీతంగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకా కొండబాబు, జనసేనపార్టీ ఉమ్మడి తూ.గో జిల్లాల మత్స్యకార వికాస విభాగ అధ్యక్షులు మల్లాడి రాజు, జనసేనపార్టీ ఉమ్మడి తూ.గో జిల్లాల మత్స్యకార వికాస విభాగ ఉపాధ్యక్షులు మైలపల్లి రాజు, మండల మత్స్యకార వికాస విభాగ అధ్యక్షులు సోదే రవి కిరణ్, మండల మత్స్యకార వికాస విభాగ ఉపాధ్యక్షులు ధోనీ సోలోమను తదితరులు పాల్గొన్నారు.




# ఆదిత్య విద్యార్థికి పరుగు పందెంలో కాంస్య పతకం

**గండేపల్లి ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**

గుంటూరులో జరిగిన కోనేరు లక్ష్మయ్య మెమోరియల్ ట్రోఫీలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి కాంస్య పతకం సాధించాడు. కే . ఎల్. యూనివర్సిటీ ఫెస్ట్ లో పరుగు పందెంలో జరిగిన కోనేరు లక్ష్మయ్య మెమోరియల్ ట్రోఫీలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి తఫడ్జ్వం పెట్రోలియం 3వ సంవత్సరం చదువుతున్నాడు. కే . ఎల్. యూనివర్సిటీ ఫెస్ట్ లో రన్నింగ్ రేస్లో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ కు చెందిన విద్యార్థి కాంస్య పతకం సాధించాడు. విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ జి. ప్రతాప్‌రెడ్డి అభినందించారు



# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మందపాటి..

**అంబాజీపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త..**


మండలంలోని పుల్లేటికుర్రు-వ్యాఘ్రేశ్వరం గొల్లగుంట గ్రామానికి చెందిన గుబ్బల వెంకటరమణ, గుబ్బల రామక్రిష్ణలకు చెందిన రెండుపోర్షన్ల తాటాకిల్లు దగ్ధం కావడంతో బాధిత కుటుంబాలను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మందపాటి కిరణ్ కుమార్, జిల్లా తెలుగు మహిళ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మందపాటి అనిత దంపతులు బుధవారం పరామర్శించారు.అనితా కిరణ్ దంపతుల ఆర్థిక సహాయంతో 26 కేజీల బియ్యం బస్తాలు (రెండు) నిత్యాస సరుకుల కిరణా కిట్లు (రెండు), దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు టిడిపి గ్రామశాఖ అధ్యక్ష,కార్యదర్శులు పబ్బినీడి రాంబాబు,దొమ్మేటి సురేష్, గోడా సత్యనారాయణ, గుత్తుల స్వామి,కోట్ల సూరిబాబు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలకు అర్హతే ప్రామాణికం

## - ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

**రావులపాలెం, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)**



తర తమ బేధాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం గ్రామంలో బుధవారం నాలుగో విడత వై.ఎస్.ఆర్ ఆసరా (డ్వాక్రా రుణ మాఫీ) వేడుకలను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోతంశెట్టి రామిరెడ్డి పార్కు వద్ద మండలంలోని ఊబలంక, కొమరాజులంక, రావులపాడు, వెదిరేశ్వరం, లక్ష్మిపోలవరం గ్రామాల మహిళలతో ఆత్మీయ సభ జరిగింది. మహిళలకు లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలతో దౌర్జన్యం చేస్తే నేడు జగన్ వాలంటీర్ల రూపంలో ప్రతీ గడపకు సేవకులను అందచేసాడన్నారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం చూసి ఇంతకు మించి మనం ఏం చెయ్యగలం అని తెలుగు దేశం పార్టీ వాళ్ళు భయపడుతున్నారన్నారు. ప్రతీ గడపకు తిరిగి తాము అందించిన సంక్షేమం గురించి వివరించి, కరపత్రాలు అందజేసామని, అయితే తెలుగు దేశం పార్టీ గతంలో ఏం చేసిందో వాళ్ళ నాయకులకి కూడా తెలీదని ఎద్దేవా చేసారు. ఇచ్చిన హామీల మేనిఫెస్టో ని ఇంటర్నెట్ నుండి తొలగించుకున్న నీచ చరిత్ర వాళ్ళదని, మరలా ప్రజలను మోసం చెయ్యడానికి బూటకపు హామీలతో బయలుదేరారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి లక్ష్మి వెంకట నాగదేవి, డిసిఎంఎస్ ఛైర్మన్ సాకా మణికుమారి, మాజీ జెడ్పీటీసీలు సాకా ప్రసన్న కుమార్, బొక్కా వెంకటలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట....

## కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**



రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు వైసీపీ ప్రభుత్వంలో పెద్దపీట వేశారని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కన్నబాబు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వాకలపూడి గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గౌడ సామాజిక భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. వాకలపూడి గ్రామం వైసిపి నాయకులు కురసాల కన్నబాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటు పడుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు ఏ పార్టీ ఇవ్వలేనంత ప్రాధాన్యత సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని, బీసీలను గుండెల్లో పెట్టుకున్న గొప్ప నేత జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థాపించిన సచివాలయ వ్యవస్థ దేశానికే గర్వకారణంగా ఉందన్నారు.కాకినాడ రూరల్ నియోజకవర్గం లో శెట్టిబలిజ, గౌడ సామాజిక వర్గాలకు నూతనంగా తొమ్మిది కమ్యూనిటీ భవనాలను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, రూరల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గీసాల శ్రీను, వైస్ ఎంపీపీ బందిలి విరీష,పంచాయతీ కార్యదర్శి పిడుగు పాండురంగారావు,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కోమలి సత్యనారాయణ, వక్స్ బోర్డ్ జిల్లా సెక్రెటరీ కరీం భాష, గ్రామ కమిటీ అధ్యక్షులు గొల్లపల్లి జగన్, స్టేట్ వేర్ హౌస్ డైరెక్టర్ గంపల రాణి సత్యనారాయణ, వైసీపీ కన్వీనర్స్ బొడ్డు శ్రీను,వి.అప్పారావు, పి వీర్రాజు,కర్రీ చక్రధర్ రావు,నల్ల శ్రీను, రాణి సుబ్బారావు,కొల్లుబోయిన భవాని,కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# యువత తొలి ఓటు చంద్రబాబుకు వేయాలి....

## ఓటు భవిష్యత్తు నిర్ణయిస్తుంది...

## టిడిపి పార్లమెంట్ ఇంఛార్జి హరీశ్

**అమలాపురం,పిబ్రవరి21,ప్రభాతవార్త.**

టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్లమెంట్ ఇంఛార్జి హరీశ్ బాలయోగి అమలాపురం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఫస్ట్ టైం ఓటర్స్ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ బాలయోగి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడే నేతను గుర్తించి, ఆలోచించి ఓటు హక్కు పొందిన యువత సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు వేయాలని హరీష్ పిలుపు నిచ్చారు.బుధవారం మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యువత తొలిసారిగా వేసే ఓటు దేశ,రాష్ట్ర గతిని మార్చేదిగా ఉండాలన్నారు. ఆ సత్తా గల నేత చంద్రబాబు మాత్రమేనని అన్నారు.ఎన్నో ఐటీ కంపెనీలు ప్రారంభించి యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు కృషి చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కంపెనీలను తరిమేశారన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. రాష్ట్రంలో ఒక సైకోతో పోరాడు తున్నామని రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతాయుతం గా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,విద్యార్థులు, పాల్గొన్నారు. అనంతరం టీడీపీ సోషల్ మీడియాలో చొరవ చూపుతున్న కార్యకర్తలను అభినందించారు.చంద్రబాబుకే ఎందుకు ఓటు వేయాలి అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మై ఫస్ట్ వోట్ ఫర్ సిబిఎన్ వారియర్స్ నిమ్మకాయల శేషు నాయుడు,కట్టా ప్రభాకర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వాలంటీర్లు

## : వాలంటీర్లకు ప్రతిభా పురస్కారాలు

## : ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాల వ్యవస్థ ద్వారా నియమించిన వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సేవలు అందిస్తున్నారని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ స్పందన ఫంక్షన్ హాల్ లో డి ఎల్ డి వో పాఠం శెట్టి నారాయణమూర్తి ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ అధికారి రమేష్ నాయుడు అధ్యక్షతన వాలంటీర్లకు ఘన సత్కారాలు, ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ సేవ వజ్రా, సేవ రత్న, సేవ మిత్రపురస్కారాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల 81 లక్షల రూపాయల లబ్ధిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అర్హత ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేసిన వాలంటీర్లను, ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి పురస్కారాలు అందిస్తుందన్నారు. సమావేశం అనంతరం పురస్కారాలకు ఎంపికైన వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గీసాల శ్రీను, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, సర్పంచులు బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, నేమాం చిన్న, వైసిపి నాయకులు కొప్పిశెట్టి గణేష్, గీసాల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి దవులూరు వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ బొంతు శ్రీనివాసరావు, కొండలరావు సచివాల సిబ్బంది, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 24న కలెక్టర్లతో ధరణి కమిటీ భేటీ

## రేపు విడియో కాన్ఫరెన్స్‌లో పలు వివరాలపై సమగ్ర అధ్యయనం

### అజెండా పంపిన కమిటీ, కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఆర్వోఆర్ చట్ట సవరణ, పాత రెవెన్యూ పాలనే లక్ష్యంగా ఈ నెల 24న ధరణి కమిటీ కలెక్టర్లతో భేటీ కానుంది. అన్ని స్థాయిల్లో తహశీల్దార్లు, ఆర్డీవోలు, జేసీలకు మళ్లీ బాధ్యతల విభజన, క్షేత్రస్థాయిలో వీఆర్‌ఏ, వీఆర్వోల పునరుద్ధరణ, మెరుగైన భూపరిపాలనకు కలెక్టర్లతో సమావేశమై ప్రభుత్వానికి అందించే నివేదికలో పొందుపర్చేందుకు కమిటీ రెడీ అయింది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ విధానంలో ధరణి సమస్యలు, లోపాలు, పరిష్కార మార్గాలతో ఉదయం 10.30 గంటలకు చర్చించనుంది.

ఈ సమా వేశంలో ధరణిలో పెండింగ్ దరఖాస్తులు, ఎందుకు పెండింగ్‌లో పెట్టారో వాటి కారణాలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు వంటి వాటితోపాటు పలు వివరాలను రెడీగా పెట్టుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిషే ధిత జాబితా(సెక్షన్ 22ఏ)లోని ఆస్తుల వివరాలు ఈ జాబితా సవరణకు, తప్పొప్పుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అడ్‌హాక్ ల్యాండ్ ట్రిబ్యునల్స్ డిస్పోజ్ చేసిన కేసులు, ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సాదాబైనా మాల స్టేటస్ వివరాలు, ఆర్ఎస్ఆర్, సేత్వా ర్‌లలో నమోదుకాని, తప్పుడు నమోదు భూ ముల వివరాలు, ఆర్వోఆర్ చట్టంలో మార్పులు, వివిధ స్థాయిల్లో రెవెన్యూ వ్యవస్థల పనితీరు, తహశీదార్లందరు, ఆర్డీవోలు, జాయింట్ కలెక్టర్లకు బాధ్యతల వికేంద్రీకరణ, భూముల రిజిస్ట్రేషన్లలో వివాదాలు, సమస్యలు, భూ సమస్యలు, వివా దాలు, కేసులు, ఇతర చట్టాలు, ఇనాం, జాగీర్, ఎవెక్యూ ప్రాపర్టీ, వాటి పెండింగ్‌ల పరిష్కారం, షెడ్యూల్ ఏరియాలలోని భూముల సమస్యలు, రెవెన్యూ అటవీ శాఖల మధ్య సమస్యలు, ఎండోమెంట్ వక్ఫ్ రెండింటి మధ్య భూ వివా దాలు, రికార్డుల లోపాలు, రెవెన్యూ పాలనలో మార్పులు, సమర్థవంతంమైన భూ పరిపాలనా దిశగా మార్పులు, చేర్పులు, సలహాలు, సూచ నలు కోరేందుకు కమిటీ సమావేశమవుతోంది.

# జగజ్యోతికి రెండు వారాల రిమాండు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్ నుంచి 84 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయిన గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ జగజ్యోతికి నాంపల్లి ఎసిబి కోర్టు రెండు వారాల రిమాండు విధించింది. ఈ మేరకు ఎసిబి కోర్టు న్యాయమూర్తి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జగజ్యోగి నగరంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటూ పట్టుబడడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె కార్యాలయాన్ని, ఇంటిని సోదా చేయగా 65 లక్షల 50 వేల రూపాయల నగదు, కోటీ 51 లక్షల 8175 రూపాయల విలువచేసే 3.639 కిలోల బంగారు నగలతో పాటు ప్లాట్లు, వ్యవసాయ భూముల పత్రాలు లభ్యమవడం విదితమే. అయితే ఎసిబికి పట్టుబడిన తరువాత బోరున విలపిం చి అనారోగ్యం పాలైన జగజ్యోతిని ఎసిబి అధికారులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా బుధవారం కోలుకుంది. దీని తరువాత ఆమెను ఎసిబి అధికారులు నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరు పరిచారు.

ఈ కేసును విచారించిన ఎసిబి కోర్టు న్యాయమూర్తి నిందితురాలికి రెండు వారాల రిమాండు విధించారు. అనంతరం జగజ్యోతిని చంచల్‌గూడ మహిళా జైలుకు తరలించారు.

# నేటి నుంచి జైల్ వార్డర్లకు శిక్షణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర జైళ్ల శాఖలో వార్డర్లుగా ఎంపికైన వారికి గురువారం నుంచి శిక్షణ మొదలు కానుంది. చంచల్‌గూడ జైలులోని సికా ప్రా ంగణంలో మొదలుకానున్న ఈ శిక్షణను జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్యా మిశ్రా ప్రారంభించనున్నారు. ఇటీవల పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన భర్తీలలో జైళ్ల శాఖ నుంచి 136 మంది వార్డర్లు (పోలీసు శాఖలో కానిస్టేబుళ్లతో సమానం) ఎంపికయ్యారు. అయితే ఇందులో 85 మంది మాత్రమే శిక్షణలో చేరడం గమనార్హం. వీరిలో ఏడుగురు మహిళలు వున్నారు. మిగతా వారు ఇటీవల విడుదలైన గ్రూప్ 4 సహా పోలీసుశాఖలోని ఇతర కొలువులకు ఎంపిక వడంతో వారు ఈ ఉద్యోగాన్ని త్యజించారు. కాగా జైలు వార్డర్లకు తొమ్మిది నెలల పాటు శిక్షణ వుంటుందని జైళ్లశాఖ అధికారులు తెలిపారు. దేహదారుఢ్య అంశాలతోపాటు ఆయుధాల వినియోగం, కరాటే, స్వీయ రక్షణ, యోగా, న్యాయ పరమైన అంశాలు, ఐపిసి, సిఆర్‌పిసి చట్టాల గురించి శిక్షణలో వివరిస్తారు.

**దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల జైళ్ల సిబ్బందికి శిక్షణ ఇచ్చిన ఘనత రాష్ట్ర జైళ్ల శాఖది:** ఇదిలావుండగా రాష్ట్ర జైళ్ల శాఖ సర్కారీ విభాగల్లో చిన్నదే అయినా ఇతర రాష్ట్రాల జైళ్ల శాఖల సిబ్బందికి కూడా శిక్షణ ఇచ్చిన ఘనతను సొంతం చేసుకుంది. ఇంతకు ముందు దేశంలోనే ప్రసిద్ధిగాంచిన తీహార్ జైలుకు చెందిన రెండు వందల పైచిలుకు సిబ్బంది సుమారు ఏడాది పాటు ఇక్కడ శిక్షణ తీసుకున్నారు. ఇతర రాష్ట్రా జైళ్లకు చెందిన వందలాది మంది సిబ్బంది ఇక్కడ శిక్షణ పొంది తమ తమ రాష్ట్రాల్లో విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. ఇందుకోసం చంచల్‌గూడ జైలుకు ఎదురుగా గల ప్రింటింగ్ స్టేషనరీ విభాగం వెనుక భాగంలో విశాలంగా వున్న ప్రాంతంలో రాష్ట్ర జైళ్ల శాఖ అధునాతన శిక్షణా కేంద్రాన్ని నిర్మించింది. శిక్షణార్థుల కోసం మహిళలు, పు రుషులకు విడివిడిగా బ్యారక్‌లు వుండగా అభ్యర్థులు శిక్షణ పొందేందుకు వీలుగా పోలీసు శిక్షణా కళాశాలలో వునటువంటి మౌలిక వసతులు ఇక్కడ వుండడం విశేషం. ఈ క్రమం లోనే తెలంగాణ జైళ్లశాఖ దేశంలోని ఇతర రాష్ట్రల జైళ్ల శాఖల సిబ్బందికి శిక్షణ ఇచ్చేస్థాయికి ఎదిగింది.

# మేం ఆడుకునే పార్కును కాపాడండి

### హైకోర్టు సిజేకు ఆదిలాబాద్ పిల్లల లేఖ

### పిల్‌గా స్వీకరించిన సిజే

### ప్రభుత్వానికి నోటీసులు

### విచారణ మార్చి 7కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** తాము ఆడుకుంటున్న పిల్లల పార్కు కబ్జాలకు గురవుతోందని, కాపాడాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి చిన్నారులు రాసిన లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్ )గా స్వీకరించింది. వివరాలు ఇలా ఉన్నాయి. అదిలాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న పార్కు స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, కబ్జాబారి నుంచి పార్కును కాపాడాలని డిసెంబర్‌లో అదే పట్టణానికి చెందిన 23 మంది పిల్లలు సంతకాలతో సిజేకు లేఖరాశారు. అంతేగాక అప్పటి మున్సిపల్ కమిషనర్ తమ ఫిర్యాదును పట్టించుకోలేదని కూడా తమ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖను పిల్‌గా స్వీకరించి ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ధర్మాసనం విచారించింది. కబ్జాకు సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించాలని అదిలాబాద్ పురపాలక సంఘం కమిషనర్, జిల్లా కలెక్టర్, రాష్ట్ర పుంపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మార్చి 7కి వాయిదా వేసింది.

# కానిస్టేబుళ్ల శిక్షణను ప్రారంభించిన కొత్వాల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణ మొదలయ్యింది. ఏడాదిన్నర క్రితం పోలీసు నియామక మండలి చేబట్టిన భర్తీలలో 16 వేలకు పైగా పోస్టులు భర్తీ కావడం తెలిసిందే. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కానిస్టేబుళ్ల శిక్షణ బుధవారం మొదలుకాగా నగరంలోని పేట్లా బూర్జులో గల సిటీ సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్ లో సాయుధ బలగం (మహిళలు) 260 మంది, పోలీసు రవాణా విభాగంలో చేరిన 17 మందికి సంబంధించిన శి క్షణను సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.



బుధవారం పేట్లాబూర్జులో కానిస్టేబుళ్ల శిక్షణను ప్రారంభించేందుకు వచ్చిన కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డికి మొక్క ఇచ్చి స్వాగతం పలుకుతున్న కాలేజి ప్రిన్సిపాల్ మద్దిపాటి శ్రీనివాస రావు. చిత్రంలో సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణ కూడా ఉన్నారు.

ఈ సందర్భంగా పేట్లాబూర్జులోని పోలీసు శిక్షణా కాలేజి ప్రిన్సి పాల్ మద్దిపాటి శ్రీనివాసరావు కొత్వాల్ శ్రీ నివాస్ రెడ్డికి మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అంతకు ముందు కొత్వాల్‌కు సాయుధ పోలీసులు గౌర వ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాల కోసం లక్షలాది మందితో పోటీపడి ఉద్యోగాలు సాధించిన యువతీ, యువకులు శిక్షణను పట్టుదలతో, నైపుణ్యంతో పూర్తి చేయాల ని కోరారు. రాబోయే 35 ఏళ్ల పాటు మీరంతా పోలీసు ఉద్యోగంలో వుండాల్సి వుండడంతో శిక్షణలో నేర్పే అన్ని విషయాలను కులంకుశంగా నేర్చుకోవాలని ఆయన కోరారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ధైర్యంగా ఎదుర్కో నాలో? ఇక్కడ నేర్పుతారని ఆయన తెలిపారు. అంతర్గతంగా ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎ దుర్కోనాలని, పోలీసు శాఖలో కీలకంగా వుండే క్రమశిక్షణను విడనాడరాదని ఆయన కోరారు. పోలీసు శాఖ ప్రధాన ఉద్దేశం శాంతి భద్రతల పరి రక్షణయేనని, ఇందుకోసం పోలీసులంతా నిరంతరం పాటుపడాలని ఆయన కోరారు. ఇతర సర్కారీ విభాగాల ఉద్యోగులు సాయంత్రం అయితే ఇళ్లకు వెళ్లిపోయే వీలున్నా పోలీసులు మాత్రం 24 గంటల పాటు విధుల్లో వుండాల్సి వుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

## మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష

### డీపీఆర్ తయారు చేయాలని అధికారులను ఆదేశించిన తుమ్మల





బుధవారం ఖమ్మంలో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :** కాకతీయ రాజులు నిర్మించిన వందల ఏళ్ళ చరిత్ర కలిగిన ఖమ్మం ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. ఖిల్లా ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్ది పర్యాటకులను ఆహ్లాదపరిచే విధంగా తయారు చేసేందుకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ డీపీఆర్‌ను వెంటనే తయారు చేసి అందజేయాలని ఆయన ఆర్కియాలనీ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయాల్లో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖమ్మం ఖిల్లాను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలకు సంబంధించి ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా నిపుణులైన కన్సల్టెంట్లతో మౌలిక సదుపా యాలు, ఖమ్మం ఖిల్లాలో రోప్‌వే, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, ఫుడ్ కోర్టు, మెట్ల రైలింగ్, లైటింగ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. గజిబోస్, సిట్టింగ్ బెంచీలు, విద్యుత్ సరఫరాకోట ప్రాంత పరిరక్షణతో కూడిన ఇతర పర్యాటక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పిం చాలని మంత్రి అన్నారు. ఆర్కేయాలజీ అండ్ మ్యూజియంశాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ, తెలంగాణ రాష్ట్రపర్యాటక శాఖ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్‌ఇంజనీర్‌లు రామకృష్ణ, శ్రీధర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, స్థానికప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకురండి

### కేంద్రానికి ఎంపి అసదుద్దీన్ ఓవైసీ విజ్ఞప్తి

**హైదరాబాద్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన 12మంది భారతీయులను తిరిగి వెనక్కు తీసుకురావాలని ఎంఐఎం అధినేత ,హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్‌ఓవైసి కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని నాంపల్లి బజార్ ఘాట్ ప్రాంతానికి చెందిన మహమూద్ అస్ఫాన్‌తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన 12మంది లేబర్ పనికోసం గత ఏడాది గల్ఫ్ దేశానికి వెళ్లారు. అక్కడి వెళ్ళిన తర్వాత సెక్యూరిటీలేబర్‌గా పనిచేస్తే ఎక్కువ జీతం వస్తుందని స్థానిక ఏజెంట్లు ఆశచూపి రష్యాకు పంపించారు. అక్కడ రష్యన్ ఆర్మీలో సెక్యూరిటీ లేబర్‌గా పనిచేయించుకుంటున్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో గతేడాది డిసెంబర్ 31న రష్యన్ ఆర్మీతో కలిసి వారు ఉక్రెయిన్‌కు వెళ్ళారు. ఆతర్వాత వారి దగ్గర నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో బాధితుల కుటుంబాలు ఎంపి అసదుద్దీన్ ఆశ్రయించగా ఆయన కేంద్రప్రభుత్వాన్ని సంప్రదించారు. మొత్తం 12మంది భారతీయుల్లో తెలంగాణతోపాటు కర్ణాటక, గుజరాత్, యూపి, జమ్మూకాశ్మీర్‌కు చెందిన వారు ఉన్నట్లు తెలిపారు.

# అణగారిన ఆడబిడ్డలకు కాంగ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తోంది

### ఆ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి: కవిత ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** అణగారిన వర్గాల ఆడబిడ్డలకు కాం గ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తోందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. ఇటీవల జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌లో రోస్టర్ పాయింట్లు ఇవ్వకుండా, హారిజంటల్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారని విమర్శించారు. తద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని వాపోయారు. రోస్టర్ పాయింట్లు లేకుండా మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్లు కల్పించగలరా అని ప్రభుత్వాన్ని కవిత ప్రశ్నించారు. 546 గ్రూప్-1 పోస్టుల్లో మహిళలకు ఎన్ని పోస్టులు కేటాయించారని కవిత ప్రశ్నించారు. రోస్టర్ పాయింట్లను రద్దు చేస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు అమలు చేయాలని, మహిళల ప్రయోజనాలను, హక్కులను తెలంగాణ సర్కార్ కాపాడాలని కవిత ట్వీట్ చేశారు.



# పోలీసు డ్యూటీ మీట్ విజేతలను సన్మానించిన డిజిపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లో జరిగిన అఖిల భారత పోలీసు డ్యూటీ మీట్‌లో ఛాంపియన్ షిప్ సాధించిన తెలంగాణ పోలీసు జట్టును డిజిపి రవి గుప్తా బుధవారం నాడు సన్మానించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన డ్యూటీమీట్‌లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులను సన్మానించి రివార్డులను అందించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ 12 సంవత్సరాల తరువాత తెలంగాణ పోలీసు జట్టు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించడం ఆనందంగా వుందని అన్నారు. జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసు క్రీడాకారులు ఐదు బంగారు, ఏడు వెండి పతకాలతో పాటు ప్రొఫెషనల్ ఫోటోగ్రఫిలో ఓవరాల్ విన్నర్స్‌తో పాటు, ప్రొఫెషనల్ వీడియోగ్రఫిలో ఓవరాల్ రన్నర్స్ ట్రోఫిని గెలుపొందిన క్రీడాకారులను ఆయన అభినందించారు. జాతీయ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచి న క్రీడాకారులు భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి మన పోలీసులు అనేక అంశాలలో శిక్షణ ఇచ్చేస్థాయికి ఎదగడం శుభ పరిణామని ఆయన అన్నారు. భవిష్యత్ డ్యూటీ మీట్‌లు రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా స్థాయిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

కాగా డ్యూటీమీట్ చీఫ్ కోచ్, ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి రామకృష్ణ యుపిలోని లక్నోలో జరిగిన డ్యూటీమీట్ తీరుతెన్నులను డిజిపి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు క్రీడలు, హోంగార్డుల ఐజి స్టీఫెన్ రవీంద్ర, ఏఐజి రమణ తదితరులు పాల్గొన్నారు.

# కిలో మల్లెలు రూ.1,300


### పెళ్లిళ్ల సీజన్‌తో భారీగా పెరిగిన డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణలో మల్లెపూల ధరలకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం వివాహాల సమయం కావడంతో మల్లెలకు పెద్ద ఎత్తున డిమాండ్ పెరిగింది. దీంతో వాటి ధరలు భారీగా పెరిగాయి. రాష్ట్రంలో పెళ్లిళ్ల సీజన్ కావడంతో మార్కెట్‌లో డిమాండ్‌కు తగినట్లుగా మల్లెపూలు అందుబాటులో లేకపోవడంతో ధరలు విపరీతంగా పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో కిలో మల్లెపూలు డిమాండ్‌ను బట్టి 1,100 రూపాయల నుండి 1,300 రూపాయల వరకూ రేటు పలుకుతోంది. అయితే సీజన్ జోరుగా సాగుతుండటంతో మల్లెపూలకు మంచి ధర పలుకుతున్నప్పటికీ మంచింగ్ తుపాను ప్రభావంతో ఈ సారి ఆశించిన స్థాయిలో పూలు పూయ లేదు. దీంతో మల్లెపూలకు కొరత ఏర్పడింది. దీన్ని అవకాశంగా చేసుకుని వాటి ధరలను ఇష్టారాజ్యంగా నిర్ణయిస్తున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి.

# బిఆర్ఎస్ మునిగిపోతున్న నావ: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## తెలంగాణలో 17 స్థానాలు గెలుస్తాం : డికె అరుణ

## మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో విజయసంకల్ప యాత్ర



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పాలమూరు జిల్లాకు బిజేపితోనే న్యాయం జరుగుతుందని బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. బిజేపి తలపెట్టిన బిజేపి పాలమూరు విజయసంకల్ప బస్సు యాత్ర బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా స్థానిక కొత్త బస్టాండు కూడలి వద్ద పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రసంగించారు. బీజేపి పార్టీ ప్రతి పేద ప్రజానీకానికి రేషన్ బియ్యం, రైతులకు పెట్టుబడి నిధులు,మహిళలకు గ్యాస్ కనెక్షన్ ఇస్తుందన్నారు. 500 ఏళ్ళ నాటి హిందువుల అకాంక్ష నెరవేర్చి అయోధ్యలో రామమందిరం కట్టిన మహానాయకుడు మోడి అని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్,కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే మీ ఓటు వృథా అయినట్లేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్నారు. వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ తెచ్చింది మోడి అన్నారు. పాలమూరు యూనివర్సిటికి రూ.100 కోట్లు ఇచ్చింది, జాతీయ రహదారులు వేయించింది మోడినే అని అన్నారు. ప్రజలు బాగా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని కిషన్‌రెడ్డి కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 17 స్థానాలు గెలుస్తామని బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధీమా వ్యక్తపరిచారు. అందులో మహబూబ్‌నగర్ కూడ ఉంటుందన్నారు. అబ్‌కి బార్ మోడి సర్కార్ అని ఆమె నినదించారు. మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జి డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి, పార్టీ జిలా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ సూపర్ గేమ్ ఛేంజర్

### కాంగ్రెస్‌ను టచ్ చేస్తే రాష్ట్రంలో బిజెపి ఉండదు: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే రాష్ట్రంలో బిజేపి నామరూపాలు లేకుండా పోతుందని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రిపై విధంగా స్పందించారు. రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ ఆర్ ) తెలంగాణ రాష్ట్రానికి సూపర్ గేమ్ ఛేంజర్‌గా మంత్రి అభివర్ణించారు. బుధవారం ఇక్కడ కోమటిరెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. నల్లొండ బైపాస్ నిర్మాణానికి రూ. 700 కోట్లు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. బైపాస్ రోడ్డు నిర్మాణంవల్ల నల్గొండ పట్టణం శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించి హైదరాబాద్ గేం ఛేంజర్‌గా మార్చారని తెలిపారు. రాష్ట్రంలోని 16 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు గడ్కరీ సానుకూలత వ్యక్తం చేశారని చెప్పారు. అంతేగాక సిఆర్ఐఎఫ్ కింద మరో రూ.855 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు వెంకటరెడ్డి వెల్లడించారు. కేసిఆర్ కాళేశ్వరం కట్టి రూ.లక్షలు వృధా చేస్తే , సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర దశ,దిశ మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

# యేళ్లకు యేళ్లు జైలు జీవితం..

### ఎట్టకేలకు సొంత గ్రామాలకు బాధితులు


### దుబాయ్ దేశంలో 18 సంవత్సరాల జైలు నుంచి విముక్తి

### కుటుంబ సభ్యుల ఆనందబాష్పాలు...

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఉన్న ఊర్లో ఉపాధి లేక దుబాయ్ వెళ్ళిన వారు అనుకోకుండా కేసుల్లో ఇరుక్కోవడంతో వారితో పాటు కుటుంబ సభ్యులు అనుభవించిన కష్టాలు వర్ణణా తీతంగా ఉంటాయి. ఏండ్లకు ఏండ్లు జైలు జీవితం అనుభవించి ఎట్టకేలకు సొంత గ్రామాలకు బాధితులు రావడంతో వారి కుటుంబ సభ్యులు ఆనందబాష్పాలు రాల్చారు. జైలు నుంచి విడుదల కోసం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు ప్రత్యేక చొరవతో సొంత గ్రామాలకు చేరుకున్నారు. హత్య కేసులో ఇరుక్కని జైలు జీవితం గడుపుతున్న ఐదుగురు జిల్లా వాసులలో కోనరావుపేట మండలంకు చెందిన దండుగుల లక్ష్మన్ రెండు నెలల క్రితం దుబాయ్ జైలు నుంచి విడుదల అయ్యాడు. మరోకరు రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన శివరాత్రి హన్మంతు రెండురోజుల క్రితం విడుదల అయి ఇంటి చేరుకున్నాడు. ప్రస్తుతం దుబాయ్ కోర్టు క్షమా బిక్షతో ఒక్కొక్కరు సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేశం, రవి అనే ఇద్దరన్నదమ్ములు బుధవారం ఇంటికి చేరుకున్నారు. చందుర్తి మండలంకు చెందిన మరో వ్యక్తి వెంకటేశ్ వచ్చే నెలలో విడుదల కానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెదూరుకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు 18 ఏండ్లపాటు జైలులో ఉండడంతో ఆ కుటుంబం నరకయాతన అనుభవించింది. ఎమ్మెల్యే కెటిఆర్ ఇద్దరు అన్నదమ్ములకు విమాన టికెట్లు సమకూర్చారు. బతుకుదెరువు కోసం వెళ్ళి జైలు జీవితం గడిపి సొంత గ్రామానికి అన్నదమ్ములు రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లారు. వారిని చూడగానే కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టారు. వీరు దుబాయ్ వెళ్ళిన ఆరు నెలల తరువాత నేపాల్‌కు చెందిన బహదూర్ సింగ్ అనే వాచ్‌మెన్ అక్కడ హత్యకు గురయ్యాడు. అక్కడ పని చేస్తున్న జిల్లాకు చెందిన ఐదుగురు ఈ కేసులో ఇరుక్కున్నారు. నేరం రుజువు కావడంతో దుబాయ్ కోర్టులో జైలు శిక్ష విధించారు. దుబాయ్ చట్టాల ప్రకారం హత్యకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు క్షమాబిక్ష పెడితే విడుదల చేసేందుకు అవకాశం ఉండడంతో 2011లో ఎమ్మెల్యే కెటిఆర్ చొరవ తీసుకుని నేపాల్‌కు చెందిన బహదూర్ కుటుంబ సభ్యులతో లాయర్ అనురాద, ఇతర ప్రతినిధుల సహకారంతో క్షమాబిక్షపై సంతకాలు చేయించారు. వారందరికి కెటిఆర్ ఆర్థికంగా పదిహేను లక్షల రూపాయలను అందించారు. అప్పుడే దుబాయ్‌లో చట్టాలు మారడంతో విడుదల కష్టతరంగా మారి క్షమాబిక్ష పిటిషన్‌ను కొట్టివేసింది.

సెప్టెంబర్ నెలలో మంత్రి కెటిఆర్ దుబాయ్ కోర్టులో బాధిత కుటుంబ సభ్యులతో తిరిగి కేసు వేయించి కేంద్ర విదేశాంగ సహకారంతో దుబాయ్ రాజు అపాయింట్‌మెంట్ సాధించి ఈ కేసులో క్షమాబిక్ష కోరడం అక్కడి అధికారులతో సమీక్షించారు. ఎట్టకేలకు ఇద్దరన్నదమ్ములు సొంత గ్రామాలకు రావడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ జీవింతాంతం రుణపడి ఉంటామని తెలిపారు.





ఎయిర్ పోర్టులో కుటుంబ సభ్యులతో బాధితులు



పాఠాలను అక్కడ పనిచేసే కార్మికుల పిల్లలకు బోధించేవారామె. ఆ సమయంలోనే భవిష్యత్తులో తానొక స్కూలు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. న్యూయార్క్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిత చేశారు ప్రేరణ. 2012లో పెళ్లి చేసుకున్నాక సింగపూర్‌లో స్థిరపడ్డారా దంపతులు. ఎలాంటి వ్యాపార నేపథ్యం లేదు. బిజినెస్ డిగ్రీలు అంతకన్నా లేవు. అయినా సరే, చిన్ననాటి లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి భర్త సాయంతో ముందడుగు వేశారామె. అలా 2015లో సింగపూర్ కేంద్రంగా 'లిటిల్ పాడింగ్టన్' పేరుతో ఓ ప్రీస్కూల్‌ని ప్రారంభించారు ప్రేరణ. అది మొదలు ఐదేళ్లలో వాటిని ఏడుకి చేర్చారు. ఆపై 2022లో ఆ దేశానికే చెందిన ప్రైవేట్

లో గేమింగ్ స్టార్టప్‌ని ప్రారంభించారు. ఇది 3-8 సంవత్సరాల పిల్లలకు విద్యను అందించడానికి ఉద్దేశించిన స్టార్టప్. కంపెనీనఉత్పత్తులలో ఎడ్యుకేషన్ వీడియోలు, ఆడియోబుక్‌లు, ఇంటరాక్టివ్ గేమ్‌లు, ఫోనిక్స్ ప్రోగ్రామ్‌లు వంటివెన్నో ఉన్నాయి. దీనికింద లిటిల్ సింగమ్ యాప్‌నీ తీసుకొచ్చారు. ఈ అప్లికేషన్‌ను భారత ఉపఖండంలో కోటిమందికిపైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. నేను ఈ రంగంలోకి అడుగుపెట్టే నాటికే దేశంలో ఈ తరహా స్టార్టప్‌లెన్నో ఉన్నాయి. అయితే, వాటిల్లో కొన్ని మాత్రమే ప్రీ స్కూల్ పిల్లలను ఆకర్షించేవి. ప్రారంభంలో బైజూస్, డిస్నీలతో

# సులభంగా పాఠాలు అర్థమయ్యేలా..

గంటల తరబడి టివి తెరలకి అతుక్కుపోయే చిన్నారులు.. కాసేపు పుస్తకాలు తెరిచి చదవమంటే మాత్రం చిన్నబుచ్చుకుంటారు. ఇలాంటివారి దృష్టిని ఆకర్షించి, మనసుని పాఠ్యాంశాలపైకి మళ్లించేలా చేయాలనుకున్నారు ప్రేరణ ఝున్‌ఝున్‌వాలా. యంగ్ బాహుబలి, బిగ్‌బీస్ జూనియర్, తెనాలి రామ, ఘటోత్కచ్, చక్ర.. వంటి ఎన్నో కార్టూన్ పాత్రలను సృష్టించి వారితో పాఠాలను వల్లె వేయిస్తున్నారు. ఫలతమే 'క్రియేటివ్ గెలీలియో' దీన్ని ప్రారంభించిన ఏడాదిలోనే వందల కోట్ల రూపాయల విలువైన సంస్థగా తీరినచదిద్దారు. 'విజయం సాధించాలంటే.. చేసే పనిని ప్రేమించాలి. మారుతోన్న కాలానికి అనుగుణంగా అడుగులు వేయాలి అంటారు ప్రేరణ. ఎడ్యుకేషన్ రంగంలోకి అడుగు పెట్టాలనననది తన చిన్నప్పటి కల అని చెబుతారామె. స్వస్థలం కోల్‌కతా. తండ్రి అక్కడ ఓ జనపనార పరిశ్రమను నిర్వహించేవారు. బాల్యంలో తాను చదువుకున్న

ఈక్విటీ సంస్థ ఆఫిర్మా క్యాపిటల్‌కు 180 కోట్ల రూపాయలకు విక్రయించారు. అంతకు రెండేళ్ల ముందే అంటే కొవిడ్ సమయంలో పాఠశాల విద్య తీరుతెన్నులు మారడం గమనించిన ప్రేరణ గేమిఫైడ్ ఎడ్యుకేషన్‌పై దృష్టి సారించారు.

**ఏడాదిలో రూ.330 కోట్లు...** క్రియేటివ్ గెలీలియో పేరుతో 2022



కలిసి పనిచేశా. పెద్దగా మార్కెటింగ్ చేయకపోయినా మొదటి ఆరునెలల్లోనే లిటిల్ సింగమ్ యాప్ లక్షల్లో డౌన్‌లోడ్ అవ్వడం చూసి మొదట ఆశ్చర్యపోయా, రోజురోజుకీ ఆ సంఖ్య పెరుగుతూ వస్తోంది. నెలవారీ యాక్టివ్ యూజర్లు ఏడులక్షల మందికిపైగా ఉన్నారు. పిల్లలకిష్టమైన చక్ర యంగ్ బాహుబలి, శక్తిమాన్, బిగ్‌బీస్ జూనియర్, తెనాలి రామ, కాలియ ది నరకో, బాల్ గణేష్, ఘటోత్కచ్ ప్రాతలతో పాఠాలు చెప్పిస్తాం. దీని ద్వారా పిల్లలు సులువుగానూ, ఆసక్తిగానూ పాఠ్యాంశాలను నేర్చు కోగలుగుతారు. నాణ్యమైన విద్యను బంటపట్టించుకోగలరు అంటారామె. తర్వాతి కాలంలో టూన్‌డెమీ పేరుతో మరో అప్లికేషన్‌నూ మార్కెట్లోకి తెచ్చారు. ఫండింగ్ రౌండ్‌లో సుమారు రూ.60 కోట్లు సమీకరించుకోవడంతోపాటు గతేడాది ఈ స్టార్టప్ విలువను 40 మిలియన్ డాలర్ల

# కురుల పోషణకు కొబ్బరి పాలు !



కురుల పోషణ అనగానే మనకు గుర్తొచ్చేది కొబ్బరి నూనే కదా? ఈసారి కొబ్బరి పాలని ప్రయత్నిం చండి. మృదువైన, మెరిసే కురులు సొంతమవడమే కాదు, మరెన్నో ప్రయోజనాలున్నాయి.

✦ కొబ్బరి ముక్కలకు కొన్ని నీళ్లు చేర్చి, మిక్సీ పట్టండి. ఓ కాటన్ వస్త్రంలో మిశ్రమాన్నంతా వేసి, పాలను వడకట్టాలి. వాటిని నేరుగా తలకు పట్టించి, అరగంటపాటు ఉంచితే సరి. ఆపై గాఢత తక్కువున్న షాంపూతో కడిగేస్తే చాలు.

✦ కొబ్బరిలోని లారిక్ యాసిడ్ కురులకు కావాల్సిన తేమను అందిస్తుంది. విటమిన్ ఇ ఎండ కారణంగా ఏర్పడే డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. వీటిల్లోని ప్రొటీన్ కేశాలను బలంగానూ చేస్తుంది.

✦. వారానికి రెండుసార్లు పట్టిస్తేచాలు. కొబ్బరి పాలలోని యాంటీ ఆక్సిడెంట్లు చుండ్రుని తగ్గించడంతోపాటు నిర్జీవంగా మారిన కురులను మెరిపిస్తాయి. మాడుపై వచ్చే యాక్నే, దురదలకూ ఇది మంచి మందు.

✦ సమయం లేదనిపిస్తే షాంపూ చేశాక, చిక్కని కొబ్బరి పాలల్లో కొన్ని నీళ్లు కలిపి తలమీద పోసుకోవాలి. పది నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడగాలి. సహజ కండిషనర్‌లా పనిచేస్తుంది. నేరుగానే కాదు, ఇతర ప్యాక్‌లతోనూ దీన్ని జోడించుకోవచ్చు. ప్రయత్నించండి మరి!







# ఆకట్టుకునే వెంకన్న నగలు



బంగారు నగలనగానే పసిడి కాంతుల్లో మెరిసేవే గుర్తొస్తాయి. కానీ కొంతకాలంగా యాంటిక్ ఫినిషింగ్ అంటూ కాస్త రంగుని తగ్గించి చేసినవీ ఇష్టంగానే వేసుకుంటున్నాం. వీటితోపాటు పోల్కీ, కుందన్స్, అన్‌కట్ డైమండ్స్ పొదిగి ఇంకాస్త నల్లగా చేసిన విక్టోరియన్ జ్యువెలరీ కూడా ఈ మధ్య బాగానే ట్రెండయింది. కొత్తగా ఇప్పుడు ఆ నగల్లోకి మన దేవుళ్లనీ చేర్చి దేశీ టచ్ ఇచ్చేస్తున్నారు. అలా వాటిల్లో అందంగా ఒదిగిపోయిన తిరుమలేశుడి నగలు మనవాళ్లకు బాగా నచ్చేస్తున్నాయట. దాంతో ఆ విక్టోరియన్ పెండెంట్‌లను ఎమరాల్డ్స్, జేడ్, ఒపల్, అంబర్, అగేట్.. వంటి బీడ్స్‌తో జత చేసి దాచరికపు హంగునీ తీసుకొస్తున్నారు డిజైనర్లు.









# స్వీట్ కార్న్ పరోటా టిప్స్



❖ పరోటాలు గోధుమ, మైదా.. దేంతోనైనా చేయొచ్చు. మైదా వాడితే వేడి మీద మరింత రుచిగా ఉంటాయి. ఆరోగ్యంగా ఉండాలనుకుంటే మాత్రం గోధుమ మంచిది. పైగా ఇవి చల్లారాక మెత్తగా ఉంటాయి. మైదా పరోటాల్లా సాగవు.

❖ పరోటా విరగకుండా, పగుళ్లు లేకుండా చక్కగా రావాలంటే పిండి కలిపేటప్పుడు.. నీళ్లు ఎక్కువ, తక్కువ కాకుండా తగినన్ని పోసి మెత్తగా అయ్యేదాకా బాగా కలపాలి. తడి బట్టతో చుట్టి ముప్పావుగంట సేపు పిండిని నాననివ్వాలి. పిండి గట్టిగా ఉంటే పరోటా వత్తుతున్నప్పుడు లోపలి స్టఫ్ఫింగ్ బయటకు వచ్చేస్తుంది.

❖ కడాయిలో నూనె వేడయ్యాక.. జీలకర్ర, ఇంగువ ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. అందులో స్వీట్ కార్న్, పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి, వాము, కొత్తిమీరలను మెత్తగా నూరిన ముద్ద వేసి.. కలియ తిప్పుతుండాలి. చెమ్మ ఇంకిపోయింది అనుకున్నాక దించేయాలి.

❖ గోధుమపిండిని ముద్దలుగా తీసుకుని పూరీ సైజు రొట్టెలుగా చేయాలి. స్వీట్‌కార్న్ మిశ్రమాన్ని నిమ్మకాయంత చొప్పున రొట్టె మధ్యలో ఉంచి.. రొట్టెను మడిచి.. విరగకుండా, స్టఫ్ఫింగ్ బయటకి రాకుండా రోల్ చేయాలి. ఇవి చాపాతీల కంటే మందంగా ఉంటాయి. ❖ పెనం వేడెక్కిన తర్వాత నూనె వేసి.. పరోటాలను రెండు వైపులా ఎర్రగా కాల్చుకోవాలి.

తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్దన చేయడం వలనల శరీరానికి చక్కని వ్యాయామం లభించి దేహపుష్టి కలుగుతుంది.

చెలిచిట్కా

# డాక్టర్ తపనతో రోగిగా మార్చకండి



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** నిద్రలేమి తోరుగ్మతలు తప్పవు ! మా అమ్మాయిని ఎలాగైనా డాక్టర్ చేయాలన్న లక్ష్యంతో ఉన్నాము. ఆమె కూడా అదే పట్టుదలతో ఉంది. అయితే రాత్రుల్లో ఎక్కువ సమయం మేల్కొని చదవలేకపోతున్నది. రాత్రి పది గంటలకల్లా నిద్ర ముంచుకుని వస్తోంది. అన్నం తక్కువగా తిని, పదిగంటలకు ఒకసారి టీ ఇస్తే ఇంకొక గంట చదవగలుగుతున్నది. టీ కంటే కాఫీ ఇస్తే ఇంకొంత ఎక్కువ సమయం మేల్కోగలదని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. దీనితో 10 గంటలకు టీ, 11 గంటలకు కాఫీ ఇస్తున్నాను. ఇంత చేసినా 12 గంటలు దాటి చదవలేకపోతున్నది. గత నెల రోజుల నుంచి తరచు తలనొప్పి అంటోంది. ప్యారాసిటమాల్ మాత్రలు వాడవలసి వస్తోంది. ఈ మధ్య బరువు తగ్గింది. నెలవారీ చాల ఆలస్యం అవుతున్నది. వారం, వారం జరిగే పరీక్షల్లో క్రమంగా మార్కులు తగ్గుతున్నాయి. ఇంకా ఎక్కువ సమయం చదివిస్తే తప్ప లాభం లేదని ఒక లెక్చరర్ చెప్పారు. నిద్ర మేల్కోవడానికి యాంటీ స్లీపింగ్ మాత్రలు వేసుకోమని చెప్పారు. ఇటీవల ఒక డాక్టరును సంప్రదిస్తే ఆమె ఎక్కువ ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. నిద్రలేమి వల్ల తలనొప్పి వస్తున్నదని అన్నారు. నిద్రమేల్కోవడానికి మాత్రలు వేసుకోవడం మంచిదికాదన్నారు. కొంత మంది రోజుకు 18 గంటలు చదివి ర్యాంకులు సాధించారని పుస్తకాలలో చదివాను. మరి మా అమ్మాయిని అలా చదివించాలి అంటే ఏమి చేయాలో అర్థం కావడం లేదు మా అమ్మాయి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నది. నీట్‌కు సంసిద్ధం అవుతున్నది. వయస్సు 17 సంవత్సరాలు ఎత్తు ఐదు అడుగుల మూడు అంగుళాలు. బరువు 43 కిలోలు ఉంది.ఆమె శారీరక మానసిక పరిస్థితులను బట్టి ఎలా చదివిస్తే నీట్‌లో ర్యాంకు సాధించిమెడిసిన్‌లో సీటు తెచ్చుకోవచ్చు అన్నది అర్థం అయ్యేలా వివరించండి. **- ఒక సోదరి, జయవాడ**




**జవాబు :** అమ్మా, మీరు ఏమి చదివారో ఎలా చదివారో తెలియడం లేదు. ఇప్పటి తల్లిదండ్రులు అందరూ ఒకప్పటి విద్యార్థులే కదా! ముందు మిమ్మల్ని మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి. చదువులో రాణించాలంటే యే యే అంశాలు దోహదపడుతాయో కొంత అవగాహన కలుగుతుంది. రాత్రంతా మేల్కొని చదివితేనే ర్యాంకులు సాధించవచ్చున్న భావన పూర్తిగా తప్పు. అతి కొద్ది మందికి అలాంటి అలవాటు ఉంటే నిద్రపోతారు. అసలు రాత్రి పగలు నిద్రపోకుండా ఉండటం ఎవరికీ వీలుకాదు. మీరు అవగాహన లోపం లేదా అత్యాశ వల్ల మీ అమ్మాయిని రుగ్మతల పాలు చేస్తున్నారు అనిపిస్తుంది. నిద్రలేమి వల్ల మానసిక ఒత్తిడి కలుగుతుంది. ఇది దీర్ఘకాలం కొనసాగితే మానసిక శారీరక రుగ్మతలకు దారితీస్తుంది. రాత్రుల్లో టీ కాఫీలు తాగి మేల్కోవడం మంచిదికాదు. ఎప్పుడో ఒకప్పుడు తప్పనిసరి పరిస్థితులలో అలా చేయవచ్చు. నిద్రలేమి వల్ల ఏకాగ్రత, జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. ఆ రెండూ లేకుండా ఎంతసేపు చదివినా ప్రయోజనం ఉండదు. ఆరోగ్యం, విశ్రాంతి ఉన్నప్పుడు మెదడు చురుగ్గా పని చేస్తుంది.

ర్యాంకులు సాధించాలంటే ముందు చదివే అంశాలలో మౌళిక సూత్రాలపై పట్టు ఉండాలి. అప్పుడే చదివింది అర్థమై మెదడులో నిక్షిప్తమవుతుంది. కాబట్టి మీ అమ్మాయి సామర్థ్యాలను గుర్తించండి. లోపాలను సరిదిద్దండి. చదువులో మెళుకువలు నేర్పండి. మంచి పోషక విలువలు ఉన్న ఆహారం ఇవ్వండి. తగినంత నిద్ర పోనివ్వండి. ఇక యాంటీ స్లీపింగ్ మాత్రలు ఇచ్చి చదివించే ఆలోచన పూర్తిగా మానుకోండి. ఇటీవల లక్నోకి చెందిన పదోతరగతి విద్యార్థిని ఈ మాత్రలు అధిక మోతాదులో వేసుకోవడంతో మెదడులో రక్తం గడగట్టింది. దీంతో శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. కాబట్టి టీ, కాఫీ, మాత్రలు వేసుకుని నిద్రమేలుకుని చదవడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు. మీ అమ్మాయి తక్కువ బరువు ఉండటం వల్ల హార్మోన్ల సమస్య ఉత్పన్నం అయినట్టు భావించాలి. డాక్టరును చేయించాలన్న తపనతో రోగిష్టిని చేయకండి మంచి డాక్టరు, సైకాలజిస్టును సంప్రదించండి.

వ్యధ

# పాపాయి బొజ్జలో ఇబ్బందా ?

చంటిపిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం. పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారు పడి డాక్టర్ దగ్గరికి పరుగుపెడతాం. అలా చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది.



○వర్కోట్లు చేయించాలి. ఇదేంటి అంత చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంఉన్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది.

○. వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది.

○. బుజ్జిపొట్టపై కొబ్బరినూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీనివల్ల పేగు కదలికలు మెరుగవుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయానుగుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.

# సాయి వారసత్వం !

ఆధ్యాత్మికం



భక్తులైతే చాలు. మిగిలిన వారుకూడా సాయి భక్తులవటానికి ఎక్కువ అవకాశాలున్నాయి.సాయిరాం తన స్వవిషయాలను ఇలా వివరించాడు.మా నాన్నగారు సాయి భక్తులు. ప్రతి గురువారం మా ఇంట్లో పూజలు, వేడుకలు చేయిస్తారు. నేను పుట్టగానే సంవత్సరంన్నరకు పెద్ద జబ్బు చేసింది. నేను చనిపోతానని అనుకున్నారు. మా నాన్న సాయికి మొక్కుకున్నారు. సాయిబాబా ఇంతవరకు మా కుటుంబాన్ని కాపాడుతున్నారు. ఈ కష్టాన్ని కూడా గట్టెక్కించు. పిల్లవానికి నీ పేరు పెట్టుకుంటాము అన్నారు. వారం రోజులలోపే నేను ఆరోగ్యవంతుడనయ్యాను. మా నాన్నగారు నాకు సాయి మహిమను గురించి తెలిపారు. 1955 వేసవి సెలవుల్లో ఒక మరుపురాని సంఘటన జరిగింది. అతను వేసవి సెలవుల్లో వాళ్ళ బాబాయిగారి ఇంటికి నూజివీడు వెళ్ళాడు. వారింట్లో సాయి బాబా పటం లేదు. సాయిరాం పటం కొని వాళ్ళ బాబాయి ఇంట్లో ప్రతి గురువారం పూజ చేయసాగాడు. అతను అక్కడున్నప్పుడే సెకండు ఫారం పాసై థర్డ్ ఫారంలోకి వచ్చాడు. అది సాయి



మహిమే అని అతను చెప్పాడు. ఒక రోజున టెలిగ్రాం వస్తే తండ్రి దగ్గరకు వెళ్ళాడు. తండ్రికి సుస్తీగా ఉన్నది. ఆయన సాయి పూజ కూడా సరిగ్గా చేయలేకపోతున్నారు. అందుకని కుమారుని పిలిపించి పూజలు చేయిస్తున్నాడు. ఒకరోజు తండ్రి గారు సాయిరాంకు ఇలా చెప్పారు. ఒక రాత్రి నలుగురు యమకింకరులు వచ్చారు నన్ను తీసుకుపోవటానికి వారం సమయం కోరాను. ఎందుకంటే మా సాయిరాం ఇక్కడ లేదు. అతన్ని పిలిపిస్తాను. వాడు సాయి పూజ చేస్తుంటే అది చూసి నేను తృప్తిగా కన్నుమూస్తాను అని. యమకింకరులు అంగీకరించారు. సాయిరాం తండ్రి నా జీవితాన్ని చాలిస్తాను. నేను తీసుకున్న గడువు అయిపోయింది అని ఆ తెల్లవారే సాయిలో ఐక్యమయ్యారు. అప్పటి నుండి సాయిరాంకి బాబాపై భక్తి అపరిమితమైంది. సాయి తన భక్తులకు ఎన్నటికి అన్యాయం చేయడు. తండ్రి సాయి భక్తికి కుమారుడు సాయిరాం వారసుడయ్యాడు! అదే సాయి వారసత్వం!! కొత్త వారసత్వం !!!

**- యం.పి.సాయినాథ్**

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్‌లో జైస్వాల్




**డబుల్ సెంచరీతో రికార్డు పాయింట్లు కైవసం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తన ఆట తీరుతో అందరినీ ఆకట్టుకుని ఇటీవలే ద్విశతకం సాధించిన స్టార్ క్రికెటర్ యశస్వీ జైస్వాల్ తాజాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ ర్యాంకింగ్స్‌తో తన పాయింట్లను మెరుగుపరుచుకుని టాప్ పొజిషన్ చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో 14వ స్థానాలు పైకి ఎగబాకి 15వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. రాజ్‌కోట్ టెస్ట్‌కు ముందు 29వ ర్యాంకులో ఉన్న జైస్వాల్, తాజాగా జరిగిన మ్యాచ్‌లో ద్విశతకాన్ని సాధించి 15వ స్థానానికి ఎగబాకాడు. తాజాగా జైస్వాల్ వద్ద 699 పాయింట్లు ఉన్నాయి. అయితే టెస్టు బ్యాటర్ల ర్యాకింగ్స్‌లో భారత్ నుండి కేవలం రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లి మాత్రమే ఉన్నాడు. ప్రస్తుతం 752 పాయింట్లతో విరాట్ 7వ స్థానంలోఉన్నాడు.

మరోవైపు టీమిండియా సారథి, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఒక స్థానం ఎగబాకి 12వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. రాజ్‌కోట్ వేదికగా టెస్టుల్లో 88 బంతుల్లోనే సెంచరీ చేసిన ఇంగ్లాండ్ ప్లేయర్ బెన్ డకెట్ 12 స్థానాలు మెరుగుపరుచుకుని 13వ ర్యాంక్‌ను సాధించాడు. ఇక ఇదే వేదికగా సెంచరీ సాధించిన టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 7 స్థానాలు ఎగబాకి 34వ ర్యాంక్‌ను అందుకున్నాడు.

అయితే ఈ జాబితాలో న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ మాత్రం టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఇక టెస్టు బౌలర్ల జాబితాలో టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా టాప్ పొజిషన్‌లో ఉండగా, రవిచంద్రన్ అశ్విన్ రెండో స్థానాన్ని సాధించాడు. జడ్డూ 3 స్థానాలు ఎగబాకి 6వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఇలా టాప్ 10లో ముగ్గురు భారత్ బౌలర్లు ఉండటం గమనార్హం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించిన ర్యాంకులు ఈ విధంగా ఉన్నాయి.

జస్ప్రీత్ బుమ్రా (టీమిండియా) 876 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ (టీమిండియా) 839 పాయింట్లు, కగిసో రబాడ (దక్షిణాఫ్రికా) 834 పాయింట్లు, పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా) 828 పాయింట్లు, జోష్ హేజిల్ వుడ్ (ఆస్ట్రేలియా) 818 పాయింట్లలో ఉన్నారు.

# రేపే ఉమెన్ ప్రీమియర్ లీగ్




**ఐదు జట్లు 22 మ్యాచ్‌లు**

**23 నుండి మార్చి 17 వరకూ మ్యాచ్‌లు**

**ఉమెన్ క్రికెట్ 2024కు కౌంట్ డౌన్ ప్రారంభం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుపీఎల్) 2వ ఎడిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. మరో కొత్త సీజన్తో క్రికెట్ లవర్స్‌ను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 23వ తేదీ నుండి రెండో సీజన్ ప్రారంభం కానున్న వేళ ఆయా ప్లేయర్లు తమ జట్లతో చేరుకుంటున్నారు. మహిళల ప్రీమియర్ లీగ్–2024 23వ తేదీ నుండి మార్చి 17వ తేదీ వరకూ జరుగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ చివరి రోజు మార్చి 17న జరగనుంది. ఈ మ్యాచ్‌ల్లో మొత్తంగా ఐదు జట్లు 22 మ్యాచ్‌లను ఆడనున్నాయి. ఈ సీజనులో మొదటి దశ మ్యాచ్‌లు బెంగుళూరులోను, ఆ తర్వాత మ్యాచ్‌లు ఢిల్లీలో జరగనున్నాయి. టోర్నీ తొలి మ్యాచ్ బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్లు ముంబై ఇండియన్స్, రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రారంభ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ వేడుకలకు బాలీవుడ్ హీరోలు ముఖ్య అతిథిలుగా పాల్గొనున్నారు. బాలీవుడ్ స్టార్ కార్తీక్ ఆర్యన్ ఈ సారి డబ్ల్యూపీఎల్ ప్రారంభోత్సవ వేదికపై అలరించనున్నారు. కాగా ఉమెన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, యూపీ వారియర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ ఏడాది జరిగనే మొత్తం 22 మ్యాచ్‌ల్లో 20 లీగ్ మ్యాచ్‌లు, ఓ ఎలిమినేటర్, ఫైనల్ ఉంటాయి. పాయింట్ల పట్టికలో ఫస్ట్ ఉండే జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడు స్థానాల్లో ఉండే జట్లు ఎలిమినేటర్ ఆడతాయి. ఎలిమినేటర్ గెలిచే జట్టు ఫైనల్ చేరుతుంది. ఈ ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇంఇయన్స్ జట్టుకు భారత సారధి హన్మన్ ప్రీతికౌర్, ఢిల్లీకి ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్, గుజరాత్ జెయింట్స్ జట్టుకు ఆసీస్ స్టార్ బెత్ మూనీ, రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు టీమిండియా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, యూపీ వారియర్స్ టీమ్‌కు ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హేలీ కెప్టెన్సీ చేయనున్నారు. ఈ డబ్ల్యూపీఎల్ టోర్నీ మ్యాచ్‌లు బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలలో జరగనున్నాయి. ఈ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు రాత్రి 7 గంటల 30 నిముషాలకు మొదలవుతాయి.

# రచిన్, డెవాన్‌ల దంచుడు




**హ్యాపీగా తమిళ తంబిలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్–2024 సీజన్ ఆరంభానికి సమాయుత్తమవుతున్న వేళ డిపెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్యాన్స్‌కు గుడ్ న్యూస్. ఈ సీజన్‌లో సీఎస్కే తరపున ఆడనున్న న్యూజిలాండ్ స్పిన్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర స్వదేశంలో ఆస్ట్రేలియాతో బుధవారం నుండి మొదలైన టీ20 సీరిస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో దంచి కొట్టాడు. 35 బంతుల్లోనే 2 బౌండరీలు, 6 సిక్సర్ల సాయంతో 68 పరుగులు చేశాడు. అతడికి తోడు సీఎస్కే ఓపెనర్ అయిన డెవాన్ కాన్వే 46 బంతుల్లో 5 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో 63 పరుగులు చేశాడు. ఈ ఇద్దరి బాదుడుతో తొలి మ్యాచ్‌లో కివీస్ నిర్ణీత ఓవర్లలో 215 పరుగుల భారీ స్కోరు చేసింది. గత ఏడాది భారత్ వేదికగా ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో 10 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 578 పరుగులు చేసిన రచిన్ రవీంద్ర మూడు సెంచరీలు బాదాడు. వరల్డ్ కప్ సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆరంగేట్ర ఆటగాడిగా నిలిచాడు. దీంతో ఐపీఎల్‌లో అతడిని తమ సొంతం చేసుకునేందుకు ప్రాంచైజీలు ఆసక్తిగా ఎదురు చూశాయి. చివరకు చెన్నై సూపర్ కింగ్స్ అతడిని 1.8 కోట్ల రూపాయలతో దక్కించుకుంది. కివీస్‌తో తొలి మ్యాచ్‌లో కాన్వే, రచిన్‌లు రెండో వికెట్‌కు 113 పరుగులు జోడించారు. మిచెల్ స్టార్క్, జోష్ హెజిల్‌వుడ్, పాట్ కమిన్స్ పేస్ త్రయంతో పాటు స్పిన్నర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్, ఆడమ్ జంపా బౌలింగ్‌లో ఈ ద్వయం భారీగా పరుగులు రాబట్టింది. కాన్వే కాస్త నెమ్మదిగానే ఆడినా రచిన్ కూడా అతడు ఎదుర్కొన్న తొలి 16 బంతుల్లో 14 రన్స్ మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత 19 బంతుల్లో ఏకంగా 54 పరుగులు సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి ముందు ఈ ఇద్దరూ చెన్నై ప్లేయర్లు దంచికొట్టడంతో తమిళ తంబీలు ఫుల్ జోష్‌లో ఉన్నారు.

# భారీ లక్ష్యాన్ని ఛేదించిన ఆసీస్

## టి20లో మార్ష్, డేవిడ్ వీరవిహారం



**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య మొదటి టి20లో ఆసీస్ భారీ విజయంతో ఆరంభించింది. వెల్లింగ్టన్ వేదికగా ముగిసిన తొలి టీ20లో మిచెల్ మార్ష్ సారథ్యంలోని కంగారూలు కివీస్ నిర్దేశించిన 216 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఖరి బంతికి ఛేదించారు. ఆ జట్టు సారధి మిచెల్ మార్ష్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌లో 44 బంతుల్లో 72 నాటౌట్, 2 ఫోర్లు, 7 సిక్సర్లు ఆడగా, మిడిలార్డర్ బ్యాటర్ టీమ్ డేవిడ్ 10 బంతుల్లోనే 2 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సాయంతో 31 పరుగులతో రాణించడంతో ఆసీస్ జట్టు 6 వికెట్ల తేడాతో తొలి టీ20లో ఘన విజయాన్ని అందుకుంది. వెల్లింగ్టన్‌లోని స్కై సేడియంలో బుధవారం జరిగిన తొలి టీ20లో మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 20 ఓవర్లలో 36 వికెట్లు మాత్రమే కోల్పోయి 215 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర 35 బంతుల్లో 68 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్లు, డెవాన్ కాన్వే 46 బంతుల్లో 63 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు, ఫిన్ అలెన్ 17 బంతుల్లో 32 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి రాణించడంతో కివీస్ జట్టు ఆస్ట్రేలియా ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. కాగా లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా కూడా దూకుడుగానే ఆడింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 20 బంతుల్లో 32 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్సర్లు, ట్రావిస్ హెడ్ 15 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, జోష్ ఇంగ్లిస్ 20 పరుగుల అండతో ఆస్ట్రేలియాను విజయం దిశగా తీసుకెళ్లాడు. ఛేదనలో 16 ఓవర్లు ముగిసేటప్పటికీ ఆసీస్ 3 వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసింది. 26 బంతుల్లో 45 పరుగులు చేయాల్సి ఉన్న క్రమంలో శాంట్నర్ వేసిన 17వ ఓవర్లో 3 పరుగులే ఇచ్చి ఇంగ్లిస్‌ను ఔట్ చేశాడు. ఫెర్గూసన్ వేసిన 18వ ఓవర్లో కూడా 8 పరుగులే వచ్చాయి. కానీ ఆడమ్ మిల్నే వేసిన 19వ ఓవర్లో డేవిడ్ వీరవిహారం చేశాడు. ఈ ఓవర్లో తొలి మూడు బంతుల్లో మూడు పరుగులే రాగా ఆఖరి మూడు బంతుల్లో 4, 6, 6తో 19 రన్స్ రాబట్టాడు. ఆఖరి ఓవర్లో 16 పరుగులు అవసరం కాగా, రెండు బంతుల్లో టీమ్ సౌథీ మూడు పరుగులే ఇచ్చాడు. చివరి నాలుగు బంతుల్లో డేవిడ్ 4, 6, 2. నాలుగు పరుగులు బాది కంగారూలను విజయం వైపు నిలిపాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన మార్ష్‌కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

**వాణిజ్యం**

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఫిబ్రవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఐటి, ఫైనాన్షియల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో ఆరు రోజుల వరుస లాభాల అనంతరం తొలిసారి సూచీలు నష్టాలను చవిచూశాయి. ఉదయం 73,267.48 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సూచీలు, మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కొనసాగాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకిజారుకుంది. ఇంట్రాడేలో 72,450.56పాయింట్ల వద్ద కనిష్టానికి చేరగా, చివరికి 434.31 పాయింట్లు క్షీణించి 72,632.09 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 141.90 పాయింట్లు నష్టపోయి 22,100 పాయింట్ల దిగువకు చేరింది. టాటా స్టీల్, ఎస్‌బిఐఎన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫిన్ సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫో సిస్, విప్రో, పవర్ గ్రిడ్, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో బిపిసి ఎల్, కోల్ ఇండియా, హీరోమోటో కార్ప్, పవర్‌గ్రిడ్ కార్ప్, ఎన్‌టిపిసి అత్యధికంగా నష్టపోగా, టాటాస్టీల్, ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక శాతం చొప్పున పడిపోయాయి. జీ ఎంటర్ టైన్‌మెంట్ స్టాక్ బుధవారం 14శాతం పడిపోయింది. రూ.165 వద్ద ముగిసింది. జీ ఎంటర్ టైన్‌మెంట్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్‌కి ఎదురుదెబ్బ తగిలింది.

## బాబ్స్ రెడ్ మిల్ వ్యవస్థాపకుడు కన్నుమూత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఒక సంస్థ లాభాల బాట పట్టిందంటే సాధారణంగా ఉద్యోగులకు జీతాలు పెంచ డం, బోనస్ ప్రకటించడం చేస్తుం ది. కానీ ఒక మిలియనీర్ మాత్రం 700 మంది ఉద్యోగులకు ఏకంగా తన కంపెనీ యాజమాన్య బాధ్యతలే అప్పగిం చాడు. వారికీ సంస్థపై హక్కులు కల్పించిన 'బాబ్స్ రెడ్ మిల్' వ్యవస్థాపకుడు బాబ్ మూర్ (94) కన్నుమూశారు. అమెరికాకు చెందిన మూర్ ఈ సంస్థను 1978లో నెలకొల్పారు. ఇది చిరుధాన్యాల నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది. మూర్ తన కృషితో కంపెనీ ని ఉన్నత స్థాయిలో నిలిపారు. దానిలో తన ఉద్యోగుల పాత్ర గురించి ఉన్నతంగా ఆలోచిం చారు. తన కంపెనీలో వారికి యాజమాన్యం ఇవ్వాలనుకున్నారు. 2010లో తన 81పుట్టిన రోజు సందర్భంగా నాటి 209మంది ఉద్యోగు లకు యాజమాన్య వాటాలను కేటాయించారు. అప్పటికే మూర్ యాజమాన్యం నుంచి వైదొల గడం విశేషం. ప్రస్తుతం 700 మంది ఉద్యోగు లున్నారు. దీంతో ఇది పూర్తిగా ఉద్యోగుల కంపెనీగా మారిపోయింది. 'ఒక కంపెనీ



ఉద్యోగుల కంటే లాభాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే సంప్రదాయాన్ని నివారించడమే నా ఉద్దే శం. సంస్థను విక్రయించమని చాలా మంది నన్ను కలిశారు. నా నిర్ణయాన్ని చెబితే అవహే ళన చేశారు. విజయం సాధించేందుకు కృషితో పాటు మన కోసం పనిచేసే వారి పట్ల దయ తో మెలగడం కూడా ముఖ్యం. అందుకే సంస్థ లాభాల బాటపట్టిన వెంటనే ఉద్యోగుల కోసం నిర్ణయం తీసుకున్నా. నా దగ్గర ఎంతో డబ్బు ఉంది. వాటిని వృథాగా ఖర్చుచేయకుండా, మంచి లక్ష్యానికి చేరేందుకు వినియోగిస్తున్నాం' అని మూర్ ఓ సందర్భంగా తెలిపారు. ఫోర్బ్స్ ప్రకారం, బాబ్స్ రెడ్ మిల్ ఆదాయం 2018 నాటికి 100 మిలియన్ డాలర్లుగా అంచనా.

## కొత్త బిజినెస్‌లోకి టాటా గ్రూప్..

**ముంబై, ఫిబ్రవరి 21:** ఇటీవల ఆపిల్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుని టాటా గ్రూప్ చరిత్ర సృష్టించింది. కాగా ఇప్పుడు మరో కొత్త రంగం లోకి అడుగులు పెట్టేందుకు సిద్ధమవు తోంది. సెమీకండక్టర్స్ తయారీని ప్రోత్స హించేందుకు భారత ప్రభుత్వం పలు విధాల ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆ రంగానికి 76వేల కోట్ల ప్రోత్సాహకాలను కూడా ప్రకటించింది. దీంతో సెమీకండక్టర్ పరిశ్రమలో అవకాశాలను చేజిక్కించు కునేందుకు వివిధ కంపెనీలు పోటీపడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లోనూ వాటికి మంచి డిమాండ్ ఉండడంతో అందరి కళ్లూ దీనిమీదే ఉన్నాయి. ఇప్పటి వరకు అమెరికాకు చెందిన మైక్రాన్ మాత్రమే భారత్‌లో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాట్లుకు చర్యలు చేపట్టింది. దేశీయ కంపెనీ లు ఏవీ ఈ తరహా కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదు. ఈ లోపాన్ని అధిగమించేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. అస్సాంలో 25వేల కోట్లతో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తే సెమీకండక్టర్ పరిశ్రమలో అడుగుపెట్టిన మొట్టమొదటి దేశీయ కంపెనీగా టాటా గ్రూప్ చరిత్ర సృష్టించడం ఖాయం. అనుమతుల ప్రక్రియ చివరి దశలో ఉందని ఎలక్ట్రానిక్స్, ఐటిశాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ మొత్తం వ్యయంలో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీని కూడా ఇవ్వను న్నట్లు తెలుస్తోంది. కాగా ఇప్పుడు టాటా గ్రూప్‌తో పాటు సిజి పవర్, గెయిన్స్ టెక్నాలజీ, ఫాక్స్‌కాన్– హెచ్‌సిఎల్, హిరానందని గ్రూప్ కూడా సెమీకండక్టర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి దరఖాస్తు సమర్పించాయి.

## నోకియా నుంచి 250 మంది ఔట్!


**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఉద్యోగులకు ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీసంస్థ నోకియా భారీ షాకిచ్చింది. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా భారత్‌లో పనిచేస్తున్న 250 మంది ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిసింది. దేశీయంగా పలు టెలికం సంస్థలు 5జి కార్యకలాపాల్ని ముమ్మరం చేస్తున్నాయి. అయితే వాటికి ఉన్నంత డిమాండ్ నోకియా 5జి పట్ల లేదు. దీంతో 5జి మార్కెట్‌లో నోకియా సత్తా చాటుతుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్న తరుణంలో నోకియా ఉద్యోగులకు ఉద్వాసన నిర్ణయం తీసుకుంది. ఫలితంగా మనీ, టెక్నాలజీ, లీగల్ స్టఫ్ ఇన్‌ఛార్జ్‌ల వంటి పలు కీలక విభాగాల్లో ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేందుకు ప్రయత్నిస్తుంది. అదేసమయంలో మొబైల్ నెట్‌వర్క్స్, క్లౌడ్, నెట్‌వర్క్ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మూడు విభాగాలుగా విభజించనుంది. ప్రతి విభాగం భారత్‌లో నోకియా వ్యాపారాల్లో వివిధ విభాగాలపై దృష్టిసారించింది.

## జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్ల పతనం

**ముంబై, ఫిబ్రవరి 21:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ షేర్లు బుధవారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. సోనీ పిక్చర్స్ లో విలీనం కోసం మళ్లీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వెలువడడంతో మంగళవారం జీ షేర్లు 8.03 శాతం పెరిగిన విషయం విదితమే. అయితే కంపెనీ ఖాతాల్లో దాదాపు రూ.2వేల కోట్ల విలువ చేసే అవకతవకలను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఇటీవల గుర్తించినట్లు బుధవారం వెల్లడైంది. ఈ నేపథ్యంలో షేరు విలువ బుధవారం 11శాతానికిపైగా నష్టపోయి రూ.171 వద్ద ట్రేడయింది. ఓ కేసులో భాగంగా జీ వ్యవస్థాపకులపై విచారణ జరుపుతున్న క్రమంలో కంపెనీ నుంచి రూ.2వేల కోట్లు అక్రమంగా తరలించినట్లు సెబి గుర్తించిందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. అయితే కంపెనీ అధికారుల నుంచి సమాచారం అందిన తర్వాత ఈ మొత్తంలో మార్పు ఉండే అవకాశం ఉందని సమాచారం. అందుకోసం జీ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర, ఆయన కుమారుడు పునీత్ గోయెంకా, బోర్డు సభ్యులను సెబి వివరణ కోరినట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటి వరకు జీ, సెబి అధికారికంగా స్పందించ లేదు. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌తో కుదిరిన విలీన ఒప్పం దాన్ని కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ రద్దు చేసుకున్న విషయం విదితమే. అయితే దీన్ని తిరిగి పునరుద్ధరించేందుకు ఇరు సంస్థలు చర్చలు జరుపుతున్నాయని వచ్చిన వార్తలను జీ తోసిపుచ్చింది. సుభాష్ చంద్ర గోయెంకా తమ సొంత ప్రయోజనాల కోసం కంపెనీ నిధులను దారి మళ్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై సెబి గతకొంత కాలంగా దర్యాప్తు జరుపుతోంది.

## జునిపర్ హోటల్స్ ఐపిఒ షురూ..

**ముంబై, ఫిబ్రవరి 21:** జునిపర్ హోటల్స్ ఐపిఒ బుధవారం ఓపెన్ అయింది. ఈ పబ్లిక్ ఇష్యూ ఫిబ్రవరి 23తో ముగస్తుంది. సరాఫ్ హోటల్స్, దాని అనుబంధ సంస్థ జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, టూ సీస్ హోల్డింగ్స్ యాజమాన్యంలో ఇది కొనసాగుతోంది. ఇది హయత్ హోటల్స్ కార్పొరేషన్ పరోక్ష అనుబంధ సంస్థ కూడా జునిపర్ హోటల్స్ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.810 కోట్లు రాబట్టింది. ఒక్కో షేరుకు రూ.360 చొప్పున 2,25,00,000 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ పేర్కొంది. ఫిడిలిటీ ఫండ్స్, గవర్నమెర్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, క్రామిగ్నాక్ పోర్ట్‌ఫోలియో, ది ప్రుడెన్షియల్ అస్యూరెన్స్ కంపెనీ, హెచ్‌ఎస్‌బిసి గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్స్, నెడ్‌గ్రూప్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, మార్షల్ వేస్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీస్, నాటిక్సిస్ ఇంటర్నేషనల్ ఫండ్స్, ప్రోడర్ ఇంటర్నేషనల్, జిఎఎం మల్టిస్టాక్ జనరల్, గోల్డ్‌మ్యాన్ ఐపిఒలో యాంకర్ ఇన్వెస్టర్లుగా పాల్గొన్నాయి. కోటాక్ మహీంద్రా ట్రస్టీ, టాటా మ్యూచువల్ ఫండ్, క్వాంట్ మ్యూచువల్ ఫండ్, బరోడా బిఎన్‌పి పారిబాస్ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్‌లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్వెస్కో ఇండియా ఈక్విటీ ఫండ్, జుపిటర్ ఇండియా ఫండ్, ఆదిత్య బిర్లా కంపెనీ, సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్, అవెండస్, టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కూడా పెట్టుబడి పెట్టాయి. 15 పథకాల ద్వారా ఏడు మ్యూచువల్ ఫండ్‌లకు 75 లక్షల షేర్లు కేటాయించారు. లగ్జరీ హోటల్ డెవలపర్ ఐపిఒ ద్వారా రూ.1,800 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇది ఆఫర్–ఫర్–సేల్ కంపోనెంట్ లేకుండా పూర్తిగా తాజా ఇష్యూ. యాంకర్ రౌండ్‌కు నిర్వాహకులు ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్ఎస్ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహరించింది. ఇష్యూకి సంబంధించిన ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.342–360గా నిర్ణయించారు.




## ఇపిఎఫ్ఒలో కొత్తగా 8.41 లక్షల మంది చేరిక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ఇపిఎఫ్ఒలో డిసెంబర్ 2023లో 8.41లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఇందుకు సంబంధించి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నివేదిక విడుదల చేసింది. ఇది గత మూడు నెలల్లో అత్యధికం. నవంబర్ 2023తో పోలిస్తే కొత్త సభ్యుల చేరిక 14.21శాతం పెరిగింది. గత నెల నవంబర్ 2023తో పోలిస్తే ప్రస్తుత నెలలో నికర సభ్యుల చేరికలో 11.97 శాతం పెరుగుదల నమోదు అయింది. ఈ మెంబర్‌షిప్ పెరుగుదలకు ఉపాధి అవకాశాలు పెరగడం, ఉద్యోగి ప్రయోజనాలపై పెరుగుతున్న అవగాహన కారణమని చెబుతున్నారు. డిసెంబర్‌లో చేరిన మొత్తం కొత్త సభ్యులలో 57.18 శాతం మంది 18–25యేళ్ల మధ్య ఉన్న వారు ఉన్నారు. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన వ్యక్తులలో ఎక్కువ మంది యువత, ప్రధానంగా మొదటి సారి ఉద్యోగార్థులుగా ఉన్నారు. కాగా అదే నెలలో దాదాపు 12.02 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. అ సంఖ్య నవంబరు 2023 మునుపటి నెలతో పోలిస్తే గణనీయమైన 12.61 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గత ఐదు నెలల్లో ఇది అత్యధికంగా ఉంది. ఇక కొత్తగా చేరిన 8.41లక్షల మంది దాదాపు 2.09 లక్షల మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఈ సంఖ్య గత మూడు నెలల్లో అత్యధికంగా మహిళా శ్రామికశక్తిని నమోదు చేసింది. అంతకుముందు నవంబర్ 2023 నెలతో పోలిస్తే 7.57శాతం పెరుగుదల కనిపించింది. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, హర్యానా నుంచి ఎక్కువ మంది పిఎఫ్‌లో సభ్యులుగా చేరారు. ఈ రాష్ట్రాలు నికర సభ్యుల చేరికలో దాదాపు 58.33శాతంగా ఉన్నాయి. ఈ నెలలో మొత్తం 9.11 లక్షల మంది నికర సభ్యులను జోడించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.